ఆం... చిత్ర వారపత్రిక

పరిత్యక్తల పరితాపం



22-2-61


త్వరలో వస్తున్నది !
ఉదయా స్టూడియోస్ వారి
శ్రీ సీత
(లవ-కుశ)
డైరెక్షన్
యం. కుంచాకో
వాహినీ వారి
విడుదల



ఆంధ్రసచిత్ర వారపత్రిక

తెలుగు వెలుగులు

"ప్రేక్షకుల మనఃఫలకాలమీద శాశ్వతంగా ముద్రింపబడేసే నటనాచాతురి, కాకలు తీరిన విషాదం కరుడుకట్టిన కంఠం, అనుక్షణం అనుభవించుకొనే సౌందర్యం"! ఇవ్వని కళ్లవ. విజయంగా సి. యస్. ఆర్. సమర్థుడు. ఆయన ఏనాడూ ప్రేక్షకుల మనఃఫలకాలమీదనుంచి చెరిగిపోడు. తెలుగు వెలుగులలో ఆయనను ఇంకొంచెం ముందుగా పరిచయం చేయవలసింది.

పి. వి. రమణారావు (విశాఖపట్నం)

* * *

ముక్కోటి ఆంధ్రుల అభిరుచులకు ప్రాతినిధ్యము వహిస్తున్న మా (మీ) వార పత్రికలో తెలుగు నటులలో అగ్రశ్రేణికి చెందిన శ్రీ సి. ఎస్. ఆర్. ను గురించి వ్రాయటం ఎంతో ప్రమోదకరమైన విషయం. వ్యాస రచయిత ఉగ్గడించినట్లు అన్ని రకాల సమానమైన ప్రతిభతో నిర్వహించగల శ్రీ సి. ఎస్. ఆర్. కు కలదనుట అక్షరాల నిజం. తొలిసారిగా "ద్రౌపది వస్త్రాపహరణం"లో కృష్ణుడుగా నటించి వినిపించిన పద్యము "ప్రాగ్జ్యోతిషంబున" అనేది ఇప్పటికీ ఆంధ్రప్రేక్షకులు సంతోషంగా ఉంటుంది. శ్రీ సి. ఎస్. ఆర్. నటులోకానికి ఒక ధ్రువతార అని చెప్పి తీరుతూ చెప్పినా అతిశయోక్తి కాబోదు.

ఆర్. సత్యనారాయణమూర్తి (హైదరాబాదు)

* * *

"తెలుగు వెలుగులు" శీర్షికలో నిడుదవోలు వెంకటరావుగారినిగూర్చి ప్రచురించడం మీ పత్రికకొక వరిమే. ఆయనగారే ఆయన స్వచ్ఛమైన ఉచ్చారణతో, సంస్కృతాంధ్రాలలో శ్లోకాలు పద్యాలు చదివినప్పుడు నేను విన్నపోలు జ్ఞాపకం వస్తాయి. ఏదిచెప్పినా, ప్రాచీనా కొత్త విషయం అన్ని మరొకటి వారు వ్రాయరు. శైవ వాఙ్మయంలోని పాల్కురికి సోమనాథుని, పండితారాధ్య చరిత్రపురాణాల ప్రత్యేకముగుంచి మంగళమహాశ్రీ వరకు వారు అప్పచెప్పగలరని మొన్నటి మా వూర జరిగిన శైవ సభలలో తెలిసింది. అట్టి మహనీయులను, ప్రచురించిన మీకూ మా ధన్యవాదాలు.

శా. కుమారస్వామి (వరంగల్లు)

* * *

విశేష శేముషి ధురంధరులు, ఏకసంథాగ్రాహ్యులు, అఖండ మేధావంతులైన శ్రీయుత నిడుదవోలు వెంకటరావుగారిని, తెలుగువెలుగులు శీర్షికలో మాకొసం



కేశ సమస్యలను తీర్చు...

అతి త్వరలో

మీ జుట్టును [illegible] గాక, మనోహరమైన నిగనిగలాడే [illegible]. [illegible] రీటా కాపాడగలదు.

రీటాను [illegible] నిత్యం వాడండి. [illegible] కేశములు వల్లించవచ్చును, [illegible] మీ స్నేహితులకు కూడ సిఫార్సు చేయండి.



రీటా

అందమైన కేశ సంపదకు

రీటా కంపెనీ, మద్రాసు-1

కీర్తిశేషులైన చెళ్లపిళ్ల వేంకటశాస్త్రిగారి తర్వాత దేశంలో అన్ని పద్యాలు ధారణలో ఉన్న వ్యక్తి మరొకరులేరని నా నమ్మకం. ఏనాడో మాడభూషి అభినవ పండితరాయలు అట్టివారని వేలూరి శివరామశాస్త్రిగారు ఎప్పటనో వ్రాయగా చదివాము. ఇప్పుడు వేంకట్రావుగారు అట్టి వారని విన్నాం.

మల్లెల నారాయణ (ప్రొద్దుటూరు)

* * *

ముఖచిత్రం

8—2—61 తేది ఆంధ్ర సచిత్ర వారపత్రిక ముఖచిత్రం పాఠకుల్ని ఎంతగానో ఆకర్షించింది. అట్టపై సినిమా నటుని చిత్రమువేసి, లోపల పేజీలలో పరిచయము, ఆ నటుడు నటించిన చిత్రాల స్టిల్సువేసి పాఠకుల నానందసాగరములో ముంచారు. కాని సినీ కళాకారులకంటే, తెలుగు వెలుగులలో తారకలవలె ప్రకాశించిన, ప్రకాశిస్తున్న దేశ నాయకుల లేక సుప్రసిద్ధ రచయితల గూర్చి పరిచయముచేస్తే చాల బాగుంటుంది. ఇంకా పాఠకుల మన్ననలందుకొనగలదు సాహిత్య పత్రికలో చిత్రలోకమున కెక్కువ ప్రాముఖ్య మివ్వటము తగదు.

కె. పార్వతీశ్వరరావు (ఉర్లాం)

* * *

8—2—61 తేదీ సంచిక—ఒక్క ముక్కలో చెప్పాలంటే—రానురాను దిగజారుతున్న మా అభిమాన పత్రికను మేల్కొలిపి, అభివృద్ధి మార్గంలో, కొత్త పద్ధతిలో ప్రవేశపెట్టింది. ఇదివరలో నాగేశ్వరరావుగారు వ్రాసిన "రంగుటద్దాలు" శీర్షికకంటె, ఈ సంచికలో ఆయనపై వ్రాసిన వ్యాసం చాలా బాగుంది. శ్రీ నాగేశ్వరరావుగారు ఇంత వృద్ధిలోకి రావడానికి అదృష్టంకాక, ఆయన పట్టుదల, మొండిపట్టు, కారణం అని వ్రాసినది అక్షరాలా నిజం.

మోచెర్ల హనుమంతరావు (రాజోలు)

* * *

8—2—61 తేది సంచికనుండి ముఖ చిత్రానికి సరికొత్త శీర్షిక ప్రారంభిస్తారంటే ఎంతో ఆశ పడ్డాము. కాని "పాత సారాయి క్రొత్త సీసాలో" అన్నట్లు మళ్ళీ సినిమా తారల ముఖమే (అందులో మగ తార) చూడవలసి వచ్చింది. దయచేసి ఇక మీదట ఏవైనా ప్రకృతిదృశ్యాలు ప్రచురిస్తే ఆకర్షణీయంగా ఉంటుంది.

కుమారి సి. రాధ (అనంతపురం)

* * *

8—2—61 తేదీ ఆంధ్ర సచిత్ర వార పత్రిక ముఖ చిత్రం శ్రీ అక్కినేని నాగేశ్వరరావుగారి బొమ్మ వేసిందిబాపుగారేనా కదా ?

జి. వి. సాగర్ (చేబ్రోలు)

* మీ ఊహ సరియైనదే.

* * *

కార్టూనులు

మీ ఆంధ్ర పత్రికలో కార్టూనులు చాలా బాగున్నాయి. 8—2—61 తేదీ పత్రికలో "యస్. యస్. ప్రకాష్" (విశాఖపట్టణం) గారి కార్టూను మమ్మల్ని తెగ నవ్వించేసింది. ప్రకాష్‌గారికి, ప్రచురించినందులకు మీకు నా ధన్యవాదాలు.

జి. పి. వీరారెడ్డి (కోయిలకుంట్ల)

* * *

15—2—61 తేది వార పత్రికలో ఉమెన్ గారి కార్టూన్ నన్ను ఆకర్షించింది. ఆంధ్రప్రదేశ్ విషయంలో చాలా సమర్థనీయంగా చిత్రించారు. దానినిచూచి రాష్ట్ర నాయకు లెంతవరకు సంతసించి, హృదయ పరివర్తన చెందగలరో చూడవలసి ఉన్నది.

ఎస్. రామారావు (ఏలూరు)

(60-వ పేజీ చూడండి)



పూవు మీ అదృష్టం చెప్పగలదు




మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్ని, మీ సరియైన చర్యలనుగురించిన్ని మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్ను, మీరు వ్రాయు తేది, వేళ వివరములున్ను, మీ సరియైన చిరునామాయున్ను వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీలగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధి నిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రమే వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్న యెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన ఫోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మా అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt DevDutt Shastri, Raj Jyotishi (WP-18) Jullundur City.



రెమి హాస్యనాటకం—ప్రతి శుక్రవారం రేడియో సిలోన్—41.75 మీటర్ల మీద సా॥ 6-30నుండి 6-45 గంటల వరకు వినండి.



మీ ఆరోగ్యమును, జీర్ణశక్తిని, బలమును పెంచు రుచికరమైన పానీయము.

తయారు చేయువారు:

ఇండియా క్యానింగ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, విజయవాడ.

—NVKR

ఆంధ్రసచిత్ర వారపత్రిక

★

వ్యవస్థాపకులు:
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితము
1908

★

సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

★

సంపుటము	55
సంచిక	24

22-2-61
బుధవారం

శార్వరిమాఘబహుళఅమావాస్య

★

విడిప్రతి వెల 25 న. పై.
సంవత్సర చందా 13-0-0

★

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టివీధి,
మదరాసు-1.

విషయానుక్రమణిక

ముఖచిత్రం:
చేతనావారి 'గుళ్ళోపెళ్ళి'లో
పార్వతి

న్యూఢిల్లి లేఖ

మా ప్రత్యేక విలేఖరి సెలవులో ఉన్నకారణంచేత ఈ సంచికలో న్యూఢిల్లి లేఖ ప్రచురించలేదు:

—సంపాదకుడు

వచ్చే వారం......

కొత్త పద్ధతి ముఖచిత్రం, వ్యాసం
మాటల్లో మంచితనం—వనితాలోకం
ప్రజ్ఞాశాలి—బాలసాహితి

కథ కాని కథ

కథకాని కథల పోటీకి రచనలు పంపేవారు కొంతమంది తమ రచనలు కేవలం చిన్న చీటీముక్కలమీద వ్రాసి పంక్తిలో పంక్తిని ఇరికిస్తున్నారు. ఇలాంటివి పరిశీలించటం కష్టం కాబట్టి, రచనలు పంపేవారు రచనకుతగ్గసైజు కాగితంమీద పంక్తికీ పంక్తికీ మధ్య బాగా ఖాళీవదలుతూ వ్రాయాలని కోరుతున్నాము. కాగితాలకు ఒకవైపునే వ్రాయడం కూడా అవసరం.

—సంపాదకుడు


అంధ్రలో ముఠాతత్వాలు
రైట్ో- పాము చచ్చింది
పీడ వదిలింది
నెహ్రూ రానూ వచ్చారు
వెళ్లనూ వెళ్లారు
భళా- ఒక్క దెబ్బలో
చిత్తు చెయ్యి
చూదాం
నిమ్నజాతులు
అభివృద్ధిలో వున్న
వర్గాలు



తెలుగు వెలుగులు 72

పొడుగాటి అంగరఖా ధరించి, తలపై ఆలోచనలతో ఆకాశం చూస్తూ, విమానాలగా అంగలు వేస్తూ, ఎదురుపడ్డవారిని 'డీడీ'లు కొడుతూ తప్పుకొని నడచివెళ్లుతున్న శ్రీ దేవులపల్లి రామానుజరావు గారిని చూచినవారికి "ఈ పరధ్యానపు పొట్టి మనిషిలో ఇంతటి వ్యవస్థాపన పాటవం ఎక్కడ ఇమిడిఉందో!" అని ఆశ్చర్యం కలుగడం సహజం. వామనుడే త్రివిక్రమ కాకారన్న పరమార్థాన్ని తెలంగాణాలో 'వామన మూర్తులు' బలచక్రవర్తులను నిమిష మాత్రంగా పరిణమింప చేసినదని తెలుగు సోదరం కష్టమేమీ కాదు.

రావుగారి 'హాట్'హూడ ఘనం. న్యాయ శాస్త్రంలో పట్టా పుచ్చుకున్న తర్వాత, విచ్చుకత్తుల హైదరాబాద్ అదాలత్తులలో కొంతకాలం వకాల్తాగా తిరిగారు. కాని, ఆయనను ఆ తిరుగుళ్లు సిమాత్రం తనందు కోలేదు. సహజంగా ఉన్న జాతీయభావన చిగిర్చి, జాతీయసేవ—ముఖ్యంగా జాతీయ వికాసానికి తోడ్పడే సారస్వత సేవ చేయడం శ్రేయస్కరమని, అక్కడ తమ 'హాబీ'లను, శక్తులను వినియోగించదగినదని నిశ్చయించారు. జాతీయోద్యమ సంస్థలలో ఒక్కటైన ఆంధ్ర సారస్వతపరిషత్తు కార్యక్రమం ఆయనను వరించింది. దాని విస్తరణకు పూనుకున్నారు. హైదరాబాద్ రాష్ట్రంలో తెలుగు తెలిసిన ప్రతి బేచిరాగ్ పల్లెకూ కాళ్ళకు బలపాలు కట్టుకు వెళ్ళడం, సభలు ఏర్పాటుచేసి, ఎవరు విన్నా వినకపోయినా, ఒక్కరే వచ్చినా, ఎక్కువ వచ్చినా లెక్కచేయక సారస్వత పరిమళ్యాలను, తెలుగు తీయదనాన్ని తీతువు పిట్టలాగ, గిజిగానిలాగ కూయిపెట్టడం, ఊళ్లో ఉన్న ఆతురాన్యులయినవారిలో ఒకరిని అధ్యక్షులుగాను, మరొకరిని కార్యదర్శిగాను నియమించడం, గ్రంథాలు ప్రచురింపడం, పత్రికలు నడపడం — ఇలా మూడు నాలుగేళ్ళలో పరిషత్తు తామరతంపరగా పెరిగింది; త్రివిక్రమాకారంలాగ మూడు తెలుగు దిక్కులా ఆక్రమించింది; దానితోనే ఆయన కార్యకౌశలం, వ్యవస్థాపన విక్రమం వెల్లడియాయి. ప్రతి తెలంగాణావానికి అసంఖ్య విశ్వ విద్యాలయమంతటి దయింది.

తెలుగుతల్లికి ఘంటాశాస్త్రుల "పచ్చతోరణము" కట్టి, "నవ్యకవితా నీరాజనము" ఇచ్చి, "నవనీతము" నైవేద్యం సమర్పించారు; 'శోభ'తో కొంతకాలం శోభ కలిగించారు; కొన్ని దినపత్రికల సంపాదకీయాలలో ఆయన ప్రజ్ఞాపాటవం ప్రకాశింప చేశారు.

హైదరాబాద్ స్వాతంత్ర్య గాథలో గణ్య పాత్ర వహించిన వారిలో ఆయన ఒకరు. హైదరాబాద్‌ను మూడు ముక్కలుచేసి, తెలుగు ముక్కను తెలుగుగడ్డను చేర్చాలని ఘోషించిన ప్రథములలో ఆయన ఒకరు. "తెలంగాణము లేని ఆంధ్ర రాష్ట్రము అసమగ్రము. ఆంధ్రజాతి సర్వతో ముఖాభివృద్ధి దృష్ట్యా నుంచుకొని ఆంధ్ర నాయకులు — విశాలాంధ్ర భావనను ఖండఖండాలై కృషిచేసి, ఆంధ్ర రాష్ట్రమును సమగ్రముగా నిలిపి విశాలాంధ్ర సాధనకు కృషి సలుపవలసి యున్నది" అని ఆయన ఆంధ్రరాష్ట్రనిర్మాణ సమయంలో తెగవేసి చెప్పారు. దాని కోసం కృషిచేశారు కూడా.

ఇంతటి వ్యవస్థాపనదక్షుణ్ని ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ కార్యదర్శిగా వరించడం, ఆ పదవి మరొకమారు ఆయనకే అర్పించడం ఆశ్చర్యమేమీ కాదు; సారస్వతప్రతినిధిగా రాజ్యసభకు ఎన్నిక కావడమూ సహజమే.

రాజకీయాలలో ఒకటి రెండుసార్లు అంగరఖామార్చి పొట్టిచొక్కాలు, పొడుగుచొక్కాలు వేసుకున్నా, సారస్వతసేవలో మాత్రం రామానుగతుడైన రామానుజునిలాగ నిశ్చల మనస్సుతో జీవితమే పణంగా ఒడ్డిన రామానుజరావుగారు మరి ఐదుదశాబ్దాలపాటు శారదా మందిరనిర్మాణంలో నే కృతార్థులు కాగలరనడం నిస్సంశయం. ★



జూల్స్ వెర్న్ నవల

౮౦ రోజులలో భూప్రదక్షిణం

(గత సంచిక తరువాయి)

ఊరేగింపు ముందుకు సాగింది కోలాహలంగా. చూస్తూవుండగా, తమ కళ్లఎదుట ఒక అబలను వందలాది జనం సజీవంగా దహనం చెయ్యబోతున్నారు. తాము అడ్డుపడి ఆమెను తప్పించడానికి మార్గం తోచటంలేదు. ఫిలియాస్‌ఫాగ్, అతని తోటివారూ కర్తవ్యం తోచక యాంత్రికంగా ముందుకు వెళ్లి వూరేగింపు చివరి వారితో కలిసి మెల్లిగా నడుస్తున్నారు.

రెండు నిమిషా లయేసరికి వారు నదిఒడ్డు చేరుకున్నారు. 'సతి సహగమనానికి' ఏర్పరచిన చితి ౮౦ అడుగుల దూరంలో ఉంది. బుందేల్‌ఖండ్ రాజా మృతకాయాన్ని [illegible]ద పరుండబెట్టి ఉంచారు. ఆ మసక వెలుతురుల[illegible] శవం ప్రక్కగానే నిశ్చేష్టంగా, నిశ్చలంగా పడిఉన్న ఆయన భార్య కూడా లీలగా కనబడుతోంది.

ఎవరో ఒక కాగడా తెచ్చారు. పరిమళ ద్రవ్యాలతో, తైలాలతో ముంచెత్తిన మంచి గంధపు చెక్కల చితికి అంటించారు. మంట మెల్లిగా నిలదొక్కుకొని వ్యాపిస్తోంది.

ఈ దృశ్యం చూడగానే, ఎప్పుడూ తొణుకూ బెణుకూ ఎరగని ఫిలియాస్‌ఫాగ్ ఒక్కసారిగా రెచ్చిపోయి, పిచ్చివాడిలా, ఆవేశంతో ముందుకు ఉరకాడు కాని సర్ ఫ్రాన్సిస్, పార్సీ అతనూ ఫాగ్ రెక్క పట్టుకుని బలవంతాన ఆపారు. ఫాగ్ ఒక్క వూపుతో వాళ్లను విదిలించుకుని ముందుకు పరుగెత్తబోయాడు.

అంతలో అక్కడి దృశ్యం హఠాత్తుగా మారిపోయింది. ఒక్కమారుగా జనంలో హాహాకారాలు చెలరేగాయి. అందరూ అలా భయంతో కేకలు వేస్తూ నిలువునా కుప్ప కూలిపోయారు. మట్టి కరచారు. కారణం ?

ముసలిరాజాగారు నిజంగా మరణించలేదు కాబోలు ! ఉన్నట్టుండి ఆయన ప్రేతం భూతంలా లేచి నిలబడి నెమ్మదిగా భయంకరంగా అడుగులు వేస్తూ చితిమీద నుంచి కిందికి దిగి రాసాగింది. ఆయన చేతులలో స్పృహలేకుండా పడిఉన్న రాణి దేహం ఉంది. చిక్కగా అలుముకొని సుడులు తిరుగుతున్న పొగలమధ్యనుండి చనిపోయిన రాజాగారు అలా లేచివచ్చి రావడం చూసి, అక్కడి పురోహితులూ, సాధువులూ, తదితర భక్తులూ యావన్మంది భయంతో వణికిపోతూ సాష్టాంగ

అనువాదం :

పడిపోయారు. వేలకి వంచిన తల ఎత్తనేలేదు. అది భక్తి కావచ్చు. ఆ బీభత్సాన్ని చూడడానికి భయమే కావచ్చు.

'సజీవ ప్రేతం' మూర్ఛిత యువతిని అక్రమంగా, బరువు నెరగనట్టుగా తీసుకు వస్తోంది.

ఫిలియాస్‌ఫాగ్, సర్ ఫ్రాన్సిస్ కూడా ఈ బీభత్స దృశ్యాన్ని చూసి నిశ్చేష్టులై మంత్రముగ్ధులైనట్టు నిలబడిపోయారు. పార్సీ యువకుడు భయభక్తులతో తల వంచాడు. పాస్పార్టూ కూడా అంతగానూ 'ముగ్ధుడై' పోయిఉంటా డనడానికి సందేహంలేదు.

సజీవప్రేతం, వీరి వైపే వస్తోంది. కొద్ది నిమిషాలలో వీరి దగ్గరకే వచ్చి నిలబడింది.


"పదండి పోదాం !" అంది.

అది మరెవరో కాదు. సాక్షాత్తూ పాస్పార్టూనే ! మసక చీకటికి, పొగలకు ముసుగుగా ఉపయోగించుకొని వాటి చాటున చితిమీదకు వెళ్లి ఆమెను అవలీలగా ఎత్తుకొని వచ్చినవాడు సాక్షాత్తూ పాస్పార్టూనే ! తన బుర్రకి తట్టిన చిన్న ఉపాయంతో, కలిసొచ్చిన అదృష్టంతో, జనాన్ని బెదరగొట్టి ఈవిధంగా మాయజేసి ఈ అసాధ్యాన్ని అతడు సాధించగలిగాడు.

ఫాగ్ ఆలస్యం చెయ్యలేదు. నలుగురూ చెట్ల చాటుగా పరుగెత్తి ఏనుగను చేరుకొని బయలుదేరారు. అవసరం ఎరిగున్న దానిలా అదీ మహా వేగంగా పరుగెత్తింది. అంతలోనే కేకలు పెడబొబ్బలు వారిని వెంట నంటాయి. ఎక్కడి నుంచో ఒక గుండు వచ్చి ఫిలియాస్‌ఫాగ్ టోపీని దీల్చుకుపోవటంతో, అవతల జరిగిన మోసం గ్రహించి మేలుకొన్నారనీ తమని పట్టుకుందుకు తరుముతున్నారనీ విశదం అయిపోయింది.

ఏనుగు చిక్కటి అడవిలో ప్రవేశించి మరింత చురుకుగా అడుగు వేసింది. వెనకాల రాజభటులు తరుముతూ వచ్చారు. తుపాకులు పేల్చారు. కాని పలాయితులు వారికి అందలేదు. కొద్ది నిమిషాల తరువాత తుపాకి గుళ్లకు, బాణాలకు కూడా అందకుండా దూరం అయిపోయి అరణ్యంలో మాయమైపోయారు.

మరణకాండనుండి అనాథ యువతిని సంరక్షించే ఉద్యమం జయప్రదంగా ముగిసింది. ముగిసి ఒక గంటసేపు గడచినా, పాస్పార్టూ విరగబడి నవ్వుతూనే ఉన్నాడు. సర్ ఫ్రాన్సిస్ క్రొమార్టీ, అతని సాహసాన్ని ఎలా అభినందించాలో తెలియక అతని చేతిని ఆప్యాయంగా, గాఢంగా పట్టుకు అదిమాడు. యజమాని ఫిలియాస్‌ఫాగ్ "గుడ్" అనే శాడు. పలుకే బంగారం అయిన ఫాగ్ నోట అంత మాట రావడం అంటే, అది ఆకాశానికి ఎత్తేసి అనర్గళంగా పొగిడేయడంతో సమానమన్న మాట.



సంయుక్త అరబ్ రిపబ్లిక్ విమాన బలాధ్యక్షుడు ఎయిర్ మార్షల్ సిద్కీ మహ్మూద్ ఇటీవల ప్రధానమంత్రి శ్రీ జవాహర్‌లాల్ నెహ్రూను కలుసుకొన్నారు ప్రధాని కుడివైపు ఉన్నవారు ఢిల్లీలోని సంయుక్త అరబ్ రిపబ్లిక్ రాయబారి

''అంతా మీ చలవే ఈ ఘనత అంతా తమరిదే నాదేముంది ఏదో తమాషాగా ఒక తూటా పోయింది అంతే'' అన్నాడు వినమ్రతతో తలవంచుకున్న కొద్దీ అతనికి నవ్వు ఆగుటంలేదు ఎక్కడో ప్రేమ్నతో ఉండాల్సినవాడు తను ఇక్కడ తిప్పుతున్నాడు సాము, గరిడీలు చేసినవాడు, అగ్నిమాపకదళనాయకు డయ్యాడు. అక్కడినించి ఒక్కదెబ్బన ఈ తూటా ఒక చక్కని చుక్క తాలూకు చచ్చిన మొగుడయి కూరుకున్నాడు, అదీ రాజ హోదాలో

ఏనుగుమీద హావుదాలో స్పృహలేకుండా పడి ఉన్న ఆ వితంతు స్త్రీకి జరుగుతున్న కథ ఏమిటో బొత్తిగా తెలీదు కుదుపు కూడా తెలియకుండా మత్తుగా పడుకుని ఉంది

గజవాహనం క్రమంగా అరణ్యాలు దాటి ఒక మైదానంలో ప్రవేశించింది అక్కడనించి మరీ వేగంగా పోయింది ఉదయం 7 గంటల వేళ విశ్రాంతి కోసం ఆ పాడు మావటీడు హౌదాలో యువతి యింకా తెప్పరిల లేదు కొంచెం నీరు, కొంచెం బ్రాందీ పట్టించి చూశాడు, పార్సీ మత్తు వదలలేదు గంజాయి భంగులాంటి మత్తు పదార్థాల ప్రభావం ఎంతటిదో బాగా తెలిసిన సర్ ఫ్రాన్సిస్ క్రొమార్టీ, మరేమీ ప్రమాదం లేదని ధైర్యం చెప్పాడు ఆయన భయపడేది వేరే విషయం ఈ అమ్మాయి కోలుకోవడం కాదు ఆ తరవాతి కథ ఏమిటే అన్నది ఆమె ఈ దేశంలోనే ఉన్నట్లయితే, ఏ మూల దాగినా, తిరిగి పట్టుబడి పోవడం ఖాయం ఆ దురాచారాన్ని అమలు జరి పించ దలచుకున్న మూఢ భక్తులు దేశం అంతటా చెల్లాచెదరుగా ఉన్నారు ఇంగ్లీషు పోలీసువాళ్ళు ఎంత అప్రమత్తతా అనుకున్నా వీళ్ళు ఆమెను ఎలాగో అలా పట్టుకుని ఎత్తుకుపోయి మారణహోమం సాగిస్తారు అది మద్రాసైనా ఒకటే, కలకత్తా అయినా అంతే, బొంబాయి అయినా అంతే అలా తరిమి తరిమి పట్టుకొన్న సందర్భం ఒకటి ఆయనకు యిటీవలే తటస్థపడింది అందువల్ల యీ అమ్మాయి బతికి బాగుండాలంటే దేశం వదలి పోవాల్సిందే ఈ దేశంలో ఉన్నంతకాలం ప్రమాదం తప్పదని హెచ్చరించాడు సర్ ఫ్రాన్సిస్

అయితే యీ సంగతి ఆలోచిస్తాను అన్నాడు ఫిలియాస్‌ఫాగ్

పది గంటలకల్లా అలహాబాద్ చేరుకుంది గజ వాహనం కోల్బీ దగ్గర ఆగిపోయిన రైలుదారి తిరిగి యిక్కడ మొదలై కొనసాగుతుంది ఇక్కడనుంచి కలకత్తాకు ఒక పగలూ, ఒక రాత్రి ప్రయాణం

అందువల్ల ఫిలియాస్‌ఫాగ్ వేళకు చేరుకొంటా డన్నమాటే కలకత్తా నించి హాంగ్‌కాంగ్ పోయే ఓడ మర్నాడు మధ్యాహ్నం (అక్టోబరు 25) పన్నెండు గంటలకి బయల్దేరుతుంది

ఆ యువతిని స్టేషనులోని విశ్రాంతి మంది రంలో పడుకోబెట్టారు పూర్‌లోకి వెళ్ళి, ఆమెకు అవసరంకాగల చీరెలూ, తదితర సామగ్రులూ తీసుకురావలసిందని చెప్పి పాస్పొర్టును పంపిం చాడు ఫాగ్ ఖర్చుకు వెనకాడొద్దని హెచ్చరించాడు పురవీధులలోకి శరవేగంతో పరుగెత్తాడు పాస్పొర్టు

దేశంలోని పుణ్యక్షేత్రాలలో అలహాబాద్ ఒకటి అలహాబాద్ అంటే భగవన్నగరం అని తాత్పర్యం పుణ్య నదులు గంగా, యమునల సంగమ స్థలంలో నిలిచినందువల్ల యిది పుణ్యక్షేత్ర మయింది దేశం నలుమూలలనుండి తీర్థికులు యిక్కడికి వస్తూవుంటారు బ్రహ్మదేవుడి అనుగ్రహం వల్ల గంగానది దివినుండి భువికి దిగి వచ్చిం దనీ, రామాయణేతిహాసం వల్ల తెలుస్తోంది

చీరెలు, ఇతర సామగ్రులు కొనే పనిలో పనిగా పాస్పొర్టు నగరం నాలుగు వీధులూ కలియ దిరిగి నాలుగూ చూశాడు పూర్వం ఈ నగర రక్షణకై నిర్మించిన బ్రహ్మాండమైన కోట యిపుడు రాష్ట్ర కారాగారంగా మారిపోయింది. ఇప్పుడు పెద్ద పెద్ద పరిశ్రమలు, వాణిజ్య సంస్థలు కూడా బహుళంగా లేవు లండన్ రీజెంట్ వీధిలో ఉండే పెద్ద దుకాణాల లాటివి—అన్ని రకాల వస్తువులూ అమ్మేవి—ఎక్కడేనా ఉన్నాయేమోనని వెతగ్గా వెతగ్గా పాస్పొర్టుకు చివరకు తనకు కావల సిన వస్తువులు ఒక మారుబేరాల దుకాణంలో ఒక సారి చేతులు మారిన బాపతువి అమ్మేచోట—దొరికాయి ఒక తిక్కరకం యూదుడు దుకాణం మీద కూర్చున్నాడు ప్యాక్ దుస్తులు, పెద్ద అంగరఖా ఒకటి, ఆటర్ చర్మంతో చేసిన గౌను, పాదాలమీద జీరాడే అంత పొడుగున్నది—కొన్నాడు. యూదుడు వీటికి 75 పౌండ్లు అడిగాడు నిక్కం

కోచంగా యిచ్చేసి, విజయగర్వంతో పరుగు పరుగున తిరిగి వచ్చాడు పాస్పార్టు.

అయూదా (వితంతు స్త్రీ పేరు) మెల్లిగా కోలు కుంటోంది. మత్తు పదార్థాల పట్టు నెమ్మదిగా సడలుతోంది. ఆమె చక్కని నేత్రాలు మెల్లిగా వికసిస్తున్నాయి. సహజమైన మార్దవాన్ని, అర్థ్రత సమకూర్చుకొంటున్నాయి.

కవి, రాజా అయిన ఉకవ్ ఉద్దౌలా అహమద్ నగరం రాణి లావణ్యాన్ని అభివర్ణిస్తూ, నిగనిగలాడే శిరోజాలు, ఆమె ముఖ సరోజాన్ని పరివేష్టించి దాని రూపు రేఖల విలాసాలను కీర్తిస్తున్నాయనీ, ఆమె కనుబొమలు పుష్పబాణుడి శరాసనాలలా వంపు దిరి ఉన్నాయనీ, పట్టుకు ఆటపట్టుల్లా ఉన్న నల్లటి రెప్పల నీడలలో నిర్మల తటాకాలలా ఉన్న నేత్రాలు మనోహరంగా ఉన్నాయనీ, హిమాలయాల లోని మానససరోవరంలో రాజహంసలాగ మదన మహిమాలయాలయిన ఆ జవరాలి నేత్ర సరోజ వరాలలో నిత్యకాంతులు తేలియాడుతున్నాయనీ వ్రాశాడు. ఇలా ఆమె ప్రత్యంగాన్ని, ఒకటి మించి మరొకటి ఉపమించి, ఆమె దేవశిల్పి విశ్వకర్మ స్వహస్తాలతో రూపొందించి మలచిన రజత విగ్రహమే నన్నాడు.

ఈ 'కవితా, సమయా' లన్నీ వదలివేసి ఒక్క ముక్కలో ముక్తసరిగా చెప్పుకున్నా అయూదా మనోహరంగా ఉంటుందంటే చాలు. ఈ మాటకు యూరప్ దేశీయులు ఎంత గొప్ప స్థాయిలో అర్థ నిర్వచనం చెప్పుకొన్నా సరే, అది అయూదాకు నప్పుతుంది.

అయూదా స్వచ్ఛమైన ఆంగ్లభాషను ధారాళంగా మాట్లాడుతుంది. ఆమె మాటలు వింటు న్నప్పుడు, ఆంగ్ల విద్యాభ్యాసంవల్ల ఆమె ఆంగ్లేయ యువతిగా మారిపోయిందనిపిస్తుందని పార్సీ అతడు అన్నమాట అతిశయోక్తి కాదని తెలుస్తోంది.

రైలు కదిలే వేళ అయింది.

ఫిలియాస్ ఫాగ్, పార్సీ యువకుడు మావటీడుగా వచ్చినందుకు ఇస్తానన్న సొమ్ము పూర్తిగా చెల్లించివేశాడు. పైన ఒక్క ఫార్తింగు కూడా ముట్టచెప్పలేదు. పాస్పార్టుకు కొంచెం వింతగా కనబడింది. కొంత వంతా కలిగింది. పార్సీ అతడు చేసిన సహాయానికి తాము నిజంగా ఎంతో ఋణపడి ఉన్నారు. నిజంగా ఉదయం కోవెల దగ్గర అతడు తమకు అండగా నిలచినప్పుడు ప్రాణాన్నే ఒడ్డాడన్నమాట. రేపు తిరిగి ఇత డిలా చేసినట్లు అక్కడి పూజారులకు, జనానికి తెలిస్తే వారు పగ సాధించి తీరతారు. ఇతడు ఐతికి బయట పడడం కష్టం. ఇదంతా తెలిసీ యజమాని ఇలా ఎందుకు చేశాడో.

అన్నట్లు తమని ఇంత దూరం మోసుకువచ్చిన ఏనుగు కియూని ఒకటి ఉంది. దాన్ని ఏం చేసేటట్లు ?

ఆ విషయంలో ఫాగ్ అప్పుడే ఒక నిర్ణయం చేసుకోవడం జరిగిపోయింది.

"పార్సీ ! నువ్వు చాలా సహాయం చేశావు. నమ్మకంగా పనిచేశావు. నేను నీవు చేసిపెట్టిన పనికి మాత్రమే డబ్బు ఇచ్చాను తప్ప, నీ విశ్వాసానికి, అభిమానానికి కాదు. నీకు ఆ ఏనుగ కావాలా ? తీసుకో. అది నీదే యింక" అన్నాడు.

పార్సీ యువకుడి కళ్ళు ఆనందోత్సాహాలతో మిల మిల మెరిశాయి.

"ప్రభువులు ఏకంగా కొండంత ఆస్తిలాటి దాన్ని ఇచ్చేస్తున్నారు !" అన్నాడు ఆనందోద్వేగంతో.

"తీసుకో" అది ఇచ్చినా నేను నీకు ఇంకా ఋణపడే ఉంటాను. అన్నాడు ఫాగ్.

"శేష్. తీసుకోవయ్యా తీసుకో. కియూని చాలా ఘాటే అయిన ధైర్యమైన ఏనుగు" అన్నాడు పాస్పార్టు.

దాని దగ్గరకు వెళ్లి "ఇంద కియూనీ ఇంద. తిను" అంటూ దానికి కలకండ ముక్కలు అందించాడు ఆప్యాయంగా.

కియూని తృప్తి ప్రకటించింది. తొండంతో పాస్పార్టు నడుమును పెనవేసుకుని అతన్ని అమాంతం పైకెత్తి తలదగ్గర నిలిపింది.

ఫిలియాస్ ఫాగ్ 80 రోజులలో భూప్రదక్షిణం సాధ్యమే నని 20 వేల పౌండ్లు పందెంకొని, తన సేవకుడు పాస్పార్టుతో బయలు దేరతాడు. సూయజ్ నుంచి డిటెక్టివ్ ఫిక్స బ్యాంకు దొంగ ఫాగ్ దొరికాడనీ, అతనిని అరెస్టు చేయడానికి వెంటనే బొంబాయికి ఒక వారంటు పంపమనీ లండన్‌కు టెలిగ్రాం ఇస్తాడు. ఫాగ్ వెంట బొంబాయి వచ్చిన ఫిక్స వారెంటురాలేదని తెలుసుకుంటాడు. ఆరాత్రే ఫాగ్ బొంబాయి నుంచి కలకత్తాకు రైలులో ప్రయాణమవుతాడు.

రైలు రోథాల్ వద్ద ఆగిపోగా గత్యంతరం లేక ఫాగ్ ఒక ఏనుగుకొని అలహాబాదుకు బయలుదేరతాడు. దారిలో ఒక ఊరేగింపు ఎదుర అవుతుంది. భర్తతో సహగమనానికి పోతూ ఉన్న స్త్రీ కనుపిస్తుంది. ఆమెను రక్షించడానికి పూనుకొంటారు ఫాగ్ ప్రభృతులు.

పాస్పార్టు బెదరకుండా, నవ్వుతూ కుంభస్థలం మీద మృదువుగా తట్టి, నిమిరాడు. కియూని అతన్ని నెమ్మదిగా కిందకు దింపింది. పాస్పార్టు చేయి అందించాడు. కియూనీ తన కరం అందించింది. ఇద్దరూ ఉత్సాహంగా 'కర' చాలనం చేశారు.

కొద్ది నిమిషాల తరువాత రైలు బయల్దేరింది. పెట్టెలో మెతిగా మెత్తగా ఉన్న పరుపును అయూదాకు అమర్చి, మిగతా ముగ్గురూ మరో వేపు కూర్చున్నారు.

రైలు బెనారస్ వేపు సాగింది. ఇక్కడినించి అక్కడికి 80 మైళ్ల దూరం. రెండు గంటల సేపులో అడంగు చేరింది బండి.

ఈ ప్రయాణం ముగిసేసరికి అయూదా పూర్తిగా కోలుకొంది. భంగు మత్తు వదలి పోయింది.

అడవిలో చితిమీద ఉంటూ నసుకున్నతను ఈ క్షణాన పరుగెత్తుతున్న రైలు పెట్టెలో, ఆంగ్లేయుల దుస్తులు ధరించి, అపరిచితులయిన ప్రయాణికుల మధ్య ఉన్నదన్న సైనం ఆమె మనసుకు పట్టేసరికి, ఆమె పొందిన ఆశ్చర్యం, వర్ణనాతీతం.

ఫాగ్, సర్ ఫ్రాన్సిస్‌లు ఆమెకు చాలా శ్రద్ధతో జాగ్రత్తగా సపర్యలు చేశారు. కొద్ది కొద్దిగా మద్యం పట్టించారు. ఆమె పూర్తిగా స్థిమిత పడిన తరువాత, సర్ ఫ్రాన్సిస్ క్రోమార్టీ, జరిగిన కథను ఆమెకు తెలియజెప్పాడు. కథ పొడుగునా ఫిలియాస్‌ఫాగ్ త్యాగం, సాహసం పదేపదే స్తుతించాడు. 20 వేల పౌండ్ల పందెం, పరువు పోయినా సరే నసే గాళ, ప్రాణం పోయినా సరే నని కూడా తెగించి ఫాగ్ ఈ ఉద్యమానికి పూనుకోవడం వివరించాడు. చివరికి పాస్పార్టు ఉపాయం, సాహసోపేతమైన ప్రయత్నం, దీనిని ఫలప్రదం చేశా యన్నాడు.

ఫాగ్ మాట్లాడకుండా కూర్చున్నాడు—సర్ ఫ్రాన్సిస్‌కి ఎక్కడా అడ్డు చెప్పకుండా. పాస్పార్టు మాత్రం సిగ్గుతో తలమునకలైపోయి, 'నాదే ముందండి, ఇదేమంత ఘనకార్యమనీ' అంటూ వచ్చాడు.

అయూదా, తన ప్రాణ దాతలకు గాఢమైన తన కృతజ్ఞతను తెలియజెప్పుకుంది. ఆ చెప్పినవి ఆమె మాటలు కావు, కన్నీళ్లు; పలికినవి ఆమె పెదవులుకావు, కళ్ళు. మెల్లిగా ఆమె ధ్యానతను కొద్దిలో గండం తప్పించుకున్న ఘట్టం మీదకు వెళ్లింది. ఒక్కసారిగా గుండె ఝల్లుమంది. ఒళ్ళు జలదరించి కళ్ళు మూసుకుంది నీరసంగా.

ఫిలియాస్‌ఫాగ్ ఇది గమనించాడు. ఆ క్షణాన ఆమె మనసులో ఎలాటి వూహ మెదులుతుందో పసిగట్టాడు. ఆమె యింక భయపడ నవసరం లేదనీ, ఈ దేశంలో ఈ రభస చల్లారే పర్యంతం ఆమె హాంకాంగ్‌లో ఉండవచ్చుననీ, ఆమె యిష్టపడితే తాను అంతవరకూ తీసుకు వెళ్లగలడనీ నిర్వికారస్వరంతో ముక్తసరిగా చెప్పాడు.

అయూదా కృతజ్ఞతాపూర్వకంగా ఇందుకు అంగీకరించింది. హాంకాంగ్‌లో ఒక పార్సీ ఆయన —తన బంధుకోటిలో వాడే, ఉన్నాడు. (సశేషం)

క్షకుడు. తాను అక్కడ ఉండవచ్చును. హాంకాంగ్ చైనా కోస్తా మీద ఉన్నా పూర్తిగా బ్రిటిష్ వాళ్ల హయాములోనే ఉంది.

మధ్యాహ్నం పన్నెండున్నర కల్లా బెనారస్ చేరుకుంది రైలు. పురాణ కాలంలో 'కాశీ' నగరం వెలసి విలసిల్లిన స్థలం ఇదేనని బ్రాహ్మణ గ్రంథాలలో గాథలు ఘోషిస్తున్నాయి. కాశీ ఒకప్పుడు భువికీ, దివికీ మధ్యగా రోదసిలో మహమ్మదు సమాధిలా తేలియాడుతూ ఉండేదట. దరిమిలాను కిందకి దిగివచ్చి, 'భారతదేశం పాలిటి ఏథెన్స్' అన్న బిరుదు గడించుకొంది. ఇప్పుడు దీన్ని చూడగానే కవితావేశం పొంగి పొరలదు. ప్రేక్షకులు నోట మాట రానంతగా ముగ్ధులయిపోరు. పాస్పార్టూ అలా అయిపోలేదు. ఇటుకరాతి కొంపలు మట్టి గుడిసెలతో దిగులుగా ఉంది వారణాసి.

బ్రిగేడియర్ జనరల్ సర్ ఫ్రాన్సిస్ క్రొమార్టీ ఇక్కడే దిగిపోతున్నాడు. ఆయన అధిపత్యం క్రింద ఉన్న దళాలు నగరానికి ఉత్తరాన కొద్దిమైళ్ల దూరంలో విడిసి ఉంటాయి. సర్ ఫ్రాన్సిస్, ఫిలియాస్‌ఫాగ్ దగ్గర సెలవు తీసుకున్నాడు. అతని ప్రయాణం, ఉద్యమం జయప్రదం కావాలని ఆకాంక్షించాడు. ఇంకొకసారి యిలాటి యాత్ర తలపెడితే, కాస్త ప్రయోజనం ఒక లక్ష్యం ఉండేలా చూసుకు మరీ బయలుదేరాలని హితవు చెప్పాడు. ఫాగ్ ముక్తసరిగా కరచాలనం చేశాడు. అయూదా, సర్‌ఫ్రాన్సిస్‌కు పదేపదే తన కృతజ్ఞత తెలియజేసింది. ఆయన చేసిన మేలు ఎన్నటికీ మరువలేనంది. తరవాత సర్ ఫ్రాన్సిస్, గాఢమైన, హృదయపూర్వకమైన కరచాలనంతో పాస్పార్టూను సత్కరించారు. పాస్పార్టూ ఉప్పొంగిపోయి, మీకు ఎప్పుడు, ఎక్కడ మళ్లీ కనబడి ఏం చెయ్యమంటారో చెప్పండి చేసేస్తాను అన్నాడు.

బెనారస్ నుండి బయలుదేరి కొంతదూరం గంగా మైదానంలో సాగింది రైలు. కనుచూపు మేర వరకూ పచ్చని పంట పొలాలూ, అడవులూ, కనుచూపుమేర చివర తీరగా నీలగిరులూ కళ్లకు చల్లగా హాయిగా కనిపిస్తున్నాయి. అక్కడక్కడా నదిలో నీరు త్రాగడానికి వచ్చిన ఏనుగులూ, పశువులూ కనిపిస్తున్నాయి. శీతాకాలం ఆరంభమయినా, పల్లెపట్టుల దగ్గర రేవులలో స్త్రీలూ, పురుషులూ స్నానాలు చేసి ఆహ్నికాలు నెరవేర్చుకుంటున్నారు. వీరంతా బ్రాహ్మణ మతస్థులు. బౌద్ధానికి బద్ధ విరోధులు. బ్రాహ్మణం అంతా ముగ్గురు మూర్తులలో నిలచిఉంది— సూర్య భగవానుడు అయిన విష్ణువు, ప్రకృతి శక్తికి మూర్తి అయిన శివుడు, మతాధిపతులు, ధర్మ నిర్ణేతల ప్రభువు ఏలిక అయిన బ్రహ్మ.

ఈ రోజున "బ్రిటనీకృతం" లేక పాశ్చాత్యం అయిపోయిన ఈ దేశాన్ని చూచి, పుణ్యనది గంగ జలాలమీద పొగవోడలు పోతూ జలచరాలను హడలగొడుతూ, నదిని అపవిత్రం చేస్తూ ప్రశాంతతను భగ్నం చేస్తూ ఉండడం, మరొక వంక భక్తులు సాష్టాంగ ప్రణామాలు చేస్తూ సాగిలపడి ఉండడం—ఇదంతా చూచి ఈ త్రిమూర్తులూ ఏమనుకుంటారో.

ఈ బ్రహ్మాండమైన దృశ్యం అంతా మెరుపు తీగలా కనబడి అదృశ్యం అయిపోతోంది. మధ్యలో ఒక ధూమ మేఘం అడ్డువచ్చి చెట్లను, పొలాలనూ తెరమరుగు చేస్తోంది. కంటి కాననంతదూరంగా ఉన్న మరెన్నో రైలులో వారికి కనబడనేలేదు. వారణాసికి ఆగ్నేయాన ఇరవైమైళ్ల దూరంలో ఉన్న చునార్ కోట—బీహారు ప్రభుల పీఠం — కనబడనే లేదు. ఘాజీపూర్ గాని, పన్నీటిని చిమ్మే చిమ్మనగ్రోవి జలయంత్రాలు గాని కనబడలేదు. గంగకు ఎడమ వైపున ఉన్న లార్డ్ కారన్‌వాలిస్ సమాధి కనపడలేదు. బక్సర్ కోట కనబడలేదు. పారిశ్రామిక వర్తక కేంద్రం—ముఖ్యంగా నల్లమందు వ్యాపారానికి ప్రసిద్ధికెక్కిన—అయిన పాట్నా కనబడలేదు. యూరప్ నగరాలను మించిన దనిపించుకున్న మాంఘీర్ కనబడలేదు. మాంఘీర్ ఇక్కడ తప్ప పుట్టిన నగరం లాంటిది. మాంచెస్టర్ బర్మింగ్‌హాంల సాటిది. అక్కడి ఇనుప పరిశ్రమలు ఫ్యాక్టరీలు చాల గొప్పవి. వాటి పొగగొట్టాల లోంచి లేచే నల్లటి ధూమమేఘాలు ఆకాశంలో బ్రహ్మలోకాన్ని ఆవరించి వేసేటంత పెద్దవి. అది తలచుకుంటే, తపస్సుల, తాత్త్వికుల దేశంలో ఎలాటి కళంకం అనిపిస్తుంది.

పొద్దు వాలింది. రాత్రి దట్టంగా అలముకొంది. కారుచీకటిని పులుల గర్జనలు, తోడేళ్ల కూతలు, నక్కల వూళలూ మరింత భయంకరం చేస్తున్నాయి. కాని వా టన్నింటినీ ధిక్కరిస్తు

ఉపాధ్యాయుడు—గోపీ 'అయ్యాది'కి వ్యతిరేకంపమిటో చెప్పరా.

గోపీ—అమ్మది.

—ఆర్. వి. ఆనందరావు (మద్రాసు)

* * *

ఒకరు—'రాక్ ఎన్ రోలు' డాన్సులు అంటే ఏమిటోయ్?

మరొకరు — రోలు రోకలి నాట్యం.

—మొహమ్మద్ హిబుల్లా (కాకినాడ)

గ్లోరియా
మీ ముఖానికి కాంతిని, లేతదనాన్ని, అందాన్ని తెచ్చును
అన్ని షాపులలోను దొరకును
జనితా ప్రొడక్ట్సు, ఏలూరు, ఆంధ్ర

శ్రీవత్స వారి
స్కిన్‌డెక్స్
గజ్జి, తామర, పుండ్లు, మొదలగు చర్మవ్యాధులకు దివ్యౌషధము
శ్రీవత్స కెమికల్స్ & డ్రగ్స్
(ప్రైవేట్) లిమిటెడ్, మద్రాసు-30

ఉల్లాసానికి...



మిత్రుడు: మనసు బాగో లేదని యింట్లో కూర్చుంటే ఏం లాభం!... ముందా కాఫీ తాగు! తర్వాత వెలుగునీడలు సినిమా చూద్దాం! అందులో మనసుని ఉల్లాసపరిచే పాటలు ఎన్నో ఉన్నాయి! ఊ...త్వరగా!

వెండితెరపై... వెలుగునీడలు చూడండి!

స్పట్ను రైలు దాటేగా, వేగంగా చీకటిలో పరుగెడుతుంది. చీకటివల్ల ఆ రాత్రి ప్రయాణికులు ఎన్నో వింతలు చూడలేక పోయారు గోల్కొండ, గౌర్, ముర్షిదాబాద్, బర్ద్వాన్, హుగ్లీ, చంద్రనాగూర్ ఇవన్నీ చీకటిమాటున దాగుకొన్నాయి. చంద్రనాగూర్ కోటమీద తన దేశం పతాకం చూస్తే పాస్పర్టూ మురిసిపోయేవాడే గాని చీకటి వల్ల ఆ సదుపాయం లేకపోయింది.

80 రోజులలో భూ ప్రదక్షిణం

ఉదయం ఏడు గంటలకు, గమ్యస్థానం కలకత్తా సాక్షాత్కరించింది. హాంకాంగ్ ఓడ పన్నెండు గంటలకు గాని బయలుదేరదు. ఫాగ్ కు ఇంకా ఐదు గంటలు వ్యవధి ఉందన్నమాట.

అతను వ్రాసి ఉంచుకొన్న కార్యక్రమంలో తేదీలు గడువుల ప్రకారం లండన్ నుండి బయలుదేరిన 23 రోజులకు—అక్టోబరు 25 న కలకత్తా చేరాలి. సరిగ్గా ఆ రోజునే చేరాడు. ఎక్కువా లేదు, తక్కువా లేదు. బొంబాయి చేరేనాటికి రెండు రోజులు ఆదా అయినా, అది కాస్తా ఈ ప్రయాణంతో ఎలా ఖర్చు అయిపోయినదీ విశదమే. ఫిలియాస్ ఫాగ్, అందుకేమీ చింతించలేదు. ★

(ఇంకా ఉంది)


"అన్నట్టు
నా హెర్క్యులిస్
తాళం వేశానో లేదో
చూసుకొని వస్తా"

హెర్క్యులిస్ అతని అమూల్యమైన ఆస్తి

మీరు సైకిలు కొనుక్కోవాలంటే మీరూ మీ వాళ్లూ కూడా అనేకవిధాల ఖర్చులు తగ్గించుకోవలసి రావచ్చు – ఇబ్బందికరమంది. కానీ తప్పనిసరియైనది. మీరా పొదుపే అనండి. మా మాటా అనండి —

అందుచేత ఆ కొనేదేదో అత్యుత్తమమైనదే కొనాలనిపించడం సహజం. హెర్క్యులిస్ కొనండి. కంటికి ఇంపైన రూపం, ఎదురుగాలిలో కూడా సునాయాసంగా వెళ్లడానికి అనువుగా తీర్చిదిద్దిన రూపురేఖలు, తేలిగ్గా, హాయిగా పోని పోయే నడక – ఇవి దీనికి ప్రత్యేకస్థానం సంపాదించిపెట్టాయి. ప్రపంచానవున్న 134 సైకిలు దేశాల్లో హెర్క్యులిస్ నే మిగతావాటిమీద ఎన్నిక చేస్తున్నారు.

ఇండియాలో అన్నిటికన్నా పెద్దదైన ఫ్యాక్టరీలో, సర్వాంగ సమగ్రమైన సాధన సంపత్తితో నిర్ణీత ప్రమాణాలకు తూ. చ. తప్పకుండా తయారుచేసిన విభాగాలతో హెర్క్యులిస్ సైకిలు నిర్మించబడుతోంది. "ప్రొ-గ్రెసైజింగ్" పద్ధతిలో తుప్పు పట్టడానికి ఏమాత్రం ఆస్కారం లేకుండా కట్టుదిట్టం చేస్తారు. అపైన మూడుమార్లు ఎనామెల్ చేయడంవల్ల సైకిలు తళతళ మెరుస్తూ వుంటుంది.



మీ సైకిలు పెట్టుబడిలాటిది- హెర్క్యులిస్ మీ సొమ్ముకి పూర్తి విలువనిస్తుంది.

హెర్క్యులిస్

సైకిల్ కంటె ఎక్కువైనది—
అది మీ ప్రాణమిత్రుడు,

తయారీ:
టి.ఐ. సైకిల్స్ ఆఫ్ ఇండియా
అంబత్తూరు – మద్రాసు దగ్గర



IWT-TIC 1146a

మనమూ మన దేహస్థితీ

చిగుళ్లవ్యాధులు : పయోరియా

డా॥ గాలి బాలసుందరరావు

స్నేహితుల మధ్య స్నేహాన్ని, ప్రేమికుల మధ్య ప్రేమని, బంధువుల మధ్య బాంధవ్యాన్ని, చెడగొట్టి, జుగుప్స కలిగించే వ్యాధులలో (Pyorrhoea Alveolaris) పయోరియా ఆల్వియోలారిస్ ఒకటి. "పయో" అంటే చీము సంబంధమైన అని అర్థము. "ఆల్వియోలారిస్" అంటే దంతమూలాలము. దంత మూలములనుండి చీము కారడంవల్ల యీ వ్యాధికి యీ పేరు వచ్చింది. కాని ప్రచారంలో పయోరియా అంటే దంతములనుండి చీము కారడం అనే అర్థం వ్యాప్తి చెందింది. వైద్య, వైజ్ఞానిక పరిభాషలో ఒక పేరు వినగానే సమగ్రమయిన అభిప్రాయము ఏర్పడుతుంది. పయోరియాలో 'కేరిస్'లోలాగా ఎనామెల్ కుళ్ళిపోదు. దంతమూలములూ వాటిని చుట్టివున్న పెరిడోంటల్ మెంబ్రేను, దానిని కప్పి ఉన్న చిగురూ, ఇన్‌ఫ్లేం అవుతవి. ఇంగ్లీషులో ఆ వ్యాధిపేరు వినగానే ఇదంతా తోస్తుంది. పూరికే పయోరియా అంటే, పళ్లలోనుంచి చీము కారడం అనుకోడం సరియైన పద్ధతికాదు. మనం అపారిభాషిక పదములను, యథాతథంగా తీసుకుని, వాటి అర్థం తెలుసుకుని, ఆ స్వరూపంతోనే వాటిని వాడడం అలవాటు చేసుకోవాలి. లేదా, అంత అర్థ గాంభీర్యము, సంపూర్ణతఉన్న సమ పదములను సృష్టించుకొనైనా సృష్టించుకోవాలి. ప్రపంచంలో వైజ్ఞానికవేత్తలందరూ—ఏ దేశం వారైనా ఏ భాష మాట్లాడేవారయినా—ఇంగ్లీషు వైజ్ఞానిక పదములను అంగీకరించారు. మనమూ, అల్లా చేయడమే ఉత్తమమనేభావంతో ఇంగ్లీషు మాటలనే అర్థం వివరిస్తూ, యీ వ్యాసావళిలో వాడుతున్నాను.

పళ్ల పయోరియాలో మొదటిదశ చిగుళ్ల ఇన్‌ఫ్లమేషను.

చిగుళ్ళు వాయడానికి ప్రధాన కారణం నోటి పరిశుభ్రం విషయంలో అశ్రద్ధ. అన్నం మెతుకులు వక్క పలుకులు, పళ్ల పొడుములలో గట్టి పలుకులు ఇటువంటివి చిగుళ్లకూ, పంటికీ మధ్య ఇరుక్కుని, అక్కడ ఖాళీ ఏర్పరుస్తవి. ఆ ఖాళీలో ఇంకా ఇటువంటి వస్తువులే చేరతవి. ఈ పరాయి వస్తువులు క్రిములకు స్థావరమునూ, ఆహారమునూ కూడ సరఫరాచేసి, చీమును ఏర్పరుస్తవి. కొన్ని శారీరక వ్యాధులు నివారించడానికి, పాదరసం, బిస్మతు, పాషాణం,బంగారం ఇటువంటి లోహములతోనే చేసిన ఔషధములు చిగుళ్ళలో ఇన్‌ఫ్లమేషన్ ఏర్పరుస్తవి. మధుమేహం, మూత్రాశయముల ఇన్‌ఫ్లమేషన్‌వంటి వ్యాధులలో కూడా చిగుళ్ళు ఇన్‌ఫ్లేం అవుతూ ఉంటవి. అతి కఠినంగాఉండే బ్రష్షులు పందుంపుల్లలు పళ్లలో యిరుకున్న పరాయి వస్తువులను తీయడానికి ఉపయోగించే సాధనములు—చిగుళ్లకుముందు అపాయము కలిగించి ఇన్‌ఫ్లమేషన్‌ను ఏర్పరుస్తవి. ఒక్కొక్కప్పుడు నోటితో గాలి పీల్చే వారిలో చిగుళ్ళు తరుచు పుళ్లపడి, ఇన్‌ఫ్లేం అవుతూ వుంటవి. ముక్కులో వెంట్రుకలు వలలాగా ఉంటవి. అక్కడ మ్యూకస్ అనే జిగురు పదార్థము ఉత్పత్తి అవుతూ ఉంటుంది. ఇవి ముక్కులోనుంచి పీల్చిన గాలిలో ఉన్న క్రిములనూ, ధూళికణములను పట్టుకుని శుద్ధమైన వాయువునే లోపలికి పోనిస్తవి. నోటితో గాలి పీల్చేవారిలో యీ అవకాశం ఉండదు. నోటిలోకి క్రిములు ధూళీ నిరాటంకంగా ప్రవేశించి, పళ్లమీద పాచి అతి సులభంగా ఏర్పడుతుంది.

ఏ శరీర భాగమైనా ఎంతవరకు ఇన్‌ఫ్లేం అవుతుంది అన్నది, అందుకు కారణమైన క్రిముల ఉధృతంమీద, శరీరంలోఉండే క్రిమి నిరోధక శక్తిమీద ఆధారపడుతుందని ఇదివరకే చెప్పేను. అన్ని క్రిములూ సమానంగా చిగుళ్లను ఇన్‌ఫ్లేం చేయలేవు. కొన్ని క్రిములు చిగుళ్లలో తీవ్రమైన ఇన్‌ఫ్లమేషన్ కల్పించి, చిగుళ్లను తినివేసి, పచ్చని అల్సర్లను (చర్మంలోగానీ, మ్యూకస్ మెంబ్రేనులోగానీ వ్యాధులవల్ల అంతరాయం వస్తే ఆ ప్రదేశాన్ని అల్సరు అంటారు) ఏర్పరుస్తవి. అతి శీఘ్రకాలంలో అనేక చిగుళ్ళు ఇన్‌ఫ్లేం అవుతవి. నాలుకమీద తెల్లని కోటింగ్ ఏర్పడుతుంది. చిగుళ్లతో పోటు ఏర్పడి, చీము విపరీతంగా వస్తుంది. ఎక్కువగా జ్వరం వస్తుంది. నాలుకక్రింద, గవదలలోనూ ఉండే సెలైవరీ గ్లాండులు (ఉమ్మినిస్యందించే గ్రంధులు, ఇన్‌ఫ్లేం అవుతవి. ఈ వ్యాధి ఒకరినుంచి మరొకరికి అతి శీఘ్రంగా వ్యాపిస్తుంది. ఇది అంటు వ్యాధి. తరుచు యీ వ్యాధి అంగిలిలోఉన్న టాన్సిల్సులోనికి కూడా ప్రాకి, అక్కడ ఇన్‌ఫ్లమేషను ఏర్పరుస్తుంది. టాన్సిల్సుమీద తెల్లని పొర ఏర్పడి డిఫ్తీరియా అనే సందేహం కలిగిస్తుంది. క్రిమి శాస్త్రజ్ఞులు ఆ పొరను పరిశీలించినప్పుడుగాని, అది డిఫ్తీరియా అవునో కాదో నిర్ణయించడం సాధ్యంకాదు. డిఫ్తీరియా గంటలలో ప్రాణాలుతీసే కంఠ వ్యాధి. దానిని గురించి తరవాత వివరిస్తాను. ఈ స్థితిలో నోటినుండి భరించరాని దుర్గంధం ఏర్పడుతుంది. మొదటి యీ వ్యాధిని 'విన్‌సెంటు' అనే వైద్యుడు నిరూపించాడు. అందుకని ఈ వ్యాధిని విన్‌సెంటు ఏంజైనా (Vincents Angina) అంటారు.

ఈ లక్షణములు కనబడగానే, వెంటనే రోగిని యింట్లోఉండే యితరులకు దూరంగా ప్రత్యేక స్థలంలో ఉంచాలి. వెంటనే వైద్య సహాయం పొందాలి. పొటాష్యియం పెర్మాంగనేటు, పొటాసియమ్ క్లోరేటు వంటి లవణముల వేడినీళ్లలో వేసి తరుచు రోగిచేత పుక్కిలింపజేయాలి. ఒక గ్లాసు నీళ్లలో ఒకటి రెండు పొటాసియం పెర్మాంగనేటు కణములు, పదిగ్రెయినులు (చిటికెడు) పొటాసియం క్లోరేటు వేస్తే చాలును. లేకపోతే ఎనిమిది ఔన్సుల నీళ్ళలో ఒకచెమ్చా హైడ్రోజన్ పెరాక్సైడును కలిపి ఆ నీళ్ళు పుక్కిలించాలి. ఈ వస్తువులన్నింటినుండీ ఆక్సిజన్ విరివిగా విడుదలై చీమును మార్చి వేస్తుంది. వైద్య సహాయం లేకుండా యీ వ్యాధిని నివారించడం కష్టం. ఒకప్పుడిది చాలా దుస్సాధ్యంగానే ఉండేది. కాని పెన్సిలిన్, ఔరోమైసిన్ ఏక్రొమైసిన్‌వంటి అమోఘ క్రిమి సంహారక ఔషధములు వచ్చేక ఈ వ్యాధి అతి సులభంగా నివారింపబడుతున్నది. లోహములతో తయారు చేసిన ఔషధములు తీసుకున్నందున చిగుళ్ళు వాస్తే, దానిని నివారించవలసిన బాధ్యత కేవలం వైద్యులది. ఆ స్థితిలో మీరు సేవించిన ఔషధం పేరో, లేక ఆ ఔషధమును యిచ్చిన వారినుండి ఆ ఔషదం వివరములో కనుక్కొని డాక్టరుకు తెలియజేస్తే, త్వరగా అందుకు తగిన విరుగుడు ఉపయోగించడానికి వీలు కలుగుతుంది.

ఇంతవరకు చిగుళ్లలో హటాత్తుగానో, త్వరగానో ఏర్పడే ఇన్‌ఫ్లమేషనును గురించి తెలుసుకొన్నాము. ఈ వ్యాధులలో చిగుళ్లవంటి మెత్తని నిర్మితులు నశిస్తవేగాని, దంతములో దంత భాగములో, దంతమును అనుసరించిఉండే యితర నిర్మితులో వ్యాధి గ్రస్తములుకావు. నశించనూ నశించవు. దంతములే రాలిపోవడం తటస్థించదు. కాని కొన్ని రకములయిన క్రిములవల్ల ఏర్పడిన చిగుళ్ల ఇన్‌ఫ్లమేషన్ త్వరగా నివారించకపోతే

మనమూ-మనదేహస్థితీ

ఆ క్రిములు, చిగురుకూ, దంతమూలానికీ మధ్య వున్న పెరిడోంటల్ మెంబ్రేనుకూ, ఆ తర్వాత దంత మూలానికీ, అప్పుడప్పుడు దవడ ఎముకలలోకీ వ్యాపించి, దంతమును వదులుచేసి రాలిపోయేటట్లు చేస్తుంది. ఈ స్థితినే "పయోరియా అల్వియో లారిస్" అంటారు.

పయోరియా అల్వియోలారిస్ దీర్ఘవ్యాధి. ఈ వ్యాధిలో చిగుళ్లకు ఏమాత్రం ఒత్తిడి తగిలినా రక్తం వస్తుంది. చిగుళ్ళు నొక్కితే చిగుళ్లకూ, పళ్లకూ మధ్యనుంచి చీము వస్తుంది. క్రమంగా చిగుళ్ళు తినివేయబడి, దంతమూలం బయట బడుతుంది. ఆ చీము అతి దుర్గంధభూయిష్ఠమై, ప్రక్కనఉన్నవారికి జుగుప్స కలిగించి, పయోరోగుల సాంగత్యాన్నే యితరులు ఏవగించుకునేటంత దుర్భరంగా ఉంటుంది. క్రమంగా దంతమూలములలో ఉండే డెంటైన్ తిని వేయబడి దంత మూలముల మధ్య ఖాళీ ఏర్పడి, అందులో పాచి ఏర్పడుతుంది. ఆ పాచిలో కేల్షియం లవణములుచేరి, అది కఠినమై తేలికగా ఊడదు. ఆ పొరల మధ్య ప్రదేశంలో చీమూ, క్రిములు, ఆహార శకలములూ చేరి మరీ దుర్గంధాన్ని లేవదీస్తవి. క్రమంగా పెరిడోంటల్ మెంబ్రేను, దంత మూలములో డెంటైను నశించి పన్ను రాలిపోతుంది. పన్ను రాలిపోగానే ఇన్ఫ్లమేషను సమసిపోవచ్చు, లేదా ప్రక్కనఉన్న పన్ను వ్యాధిగ్రస్తమై క్రమంగా అన్ని పళ్ళు రాలిపోవచ్చు. పన్ను రాలిపోయేలోగా, ఉమ్మి ద్వారా, నమిలిన ఆహారం ద్వారా చీము, క్రిములు కడుపులోకి, యితర శరీర భాగములలోకి ప్రవేశించి కడుపులోను, ప్రేగులలోను అల్సర్లు ఏర్పడవచ్చును. కీళ్ళలో వాపుడు ఏర్పడవచ్చును. హృదయంలోఉండే పొరలలోచేరి ఒక రకమైన వ్యాక్రోశం ఏర్పడవచ్చును. అన్నహితవు తొలగించి, అజీర్ణం యేర్పరచి, తనమీద తనుకే అసహ్యం కలిగించి, శారీరక, మానసిక ఆరోగ్యములనే నాశనం చేయవచ్చును.

నూటికి 90 మందిలో దంతములలో పయోరియా దుర్గంధంతో కూడుకునిఉన్నా, పయోరియా ఉన్నప్పుడల్లా దుర్గంధం ఉండాలనే నియమంలేదు. కాని దంత భాగములు నశించి వూడిపోవడంమాత్రం యీ వ్యాధిలో విధిగా జరుగుతుంది. వ్యాధి అంకురించిన తర్వాత ఎంత కాలానికి పన్నులు వూడిపోతవి అన్నది అనేక పరిస్థితులమీద ఆధారపడి ఉంటుంది.

నోటితో గాలి పీల్చే వారిలో యీ వ్యాధి సాధారణంగా ముందున్న ఇన్సైజార్స (Incisors)లో అంకురిస్తుంది. ఇతరులలో వెనుక దంతములలో అంకురిస్తుంది.

దంతములో పయోరియా వ్యాధి, కేరిస్ లాగే వ్యాధి ఒకరినుండి ఒకరికి వచ్చే అంటు వ్యాధి అని, ఒక కుటుంబంలో వంశపరంగావచ్చే వ్యాధి అని కొందరు భావించేవారు. కాని ఇందుకు తగినంత సాక్ష్యం కనుపించడంలేదు. కొన్ని ప్రాంతాలవారిలో దంతములలో పయోరియా తరుచు కనిపిస్తూ ఉంటుంది. తెలుగు వారిలో యీ వ్యాధి చాలా తక్కువ. ఈ వ్యాధి ఎంతవరకు ముదిరిందో కేవలం లక్షణములనుబట్టి మాత్రమే నిర్ణయించడం సాధ్యంకాదు. దంతముల ఎక్సురే ఫొటో తీస్తేనే గాని దంతములను సంరక్షించడానికి వీలుందో లేదో తెలియదు. ఏమయినా చిగుళ్లనుంచి నెత్తురు కారడం ప్రారంభించగానే మేలుకుంటే, యీ వ్యాధిని పూర్తిగా నివారించడానికి వీలుంటుంది. చిగుళ్లనుండి నెత్తురు కారడం, దంతముల పయోరియాలో మాత్రమే జరగదు. స్కర్వీ, కేన్సరువంటి యితర వ్యాధులలో కూడా జరగవచ్చును. కాని చిగుళ్లనుండి నెత్తురు కారకుండా మాత్రం దంతములలో పయోరియా ఏర్పడదు. అందుకని ఆ స్థితి ఏర్పడగానే సమర్థుడైన దంత వైద్యుడివద్దకు వెళ్లడం అత్యవసరం.

దంతముల ఆరోగ్యం చిగుళ్ల ఆరోగ్యంమీద చాలావరకూ ఆధారపడి ఉంటుంది. చిగుళ్ల ఆరోగ్యం ఆహారంలో విటమిన్ సి మీదా, నోటి పరిశుభ్రత మీదా, దంత పరిశ్రమమీదా ఆధారపడివుంటుంది. ఉసిరికాయ, పచ్చిమిరపకాయ, కొత్తిమిరి, బత్తాయి, నారింజ, టొమేటో వంటి వస్తువులలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. తెలుగువారిలో పయోరియా లేకపోవడం వారు విరివిగా పచ్చిమిరపకాయలు, ఉసిరికాయలు తినడంమీద చాలావరకు ఆధారపడి ఉన్నది. పళ్ళు తోముకోకుండా పుక్కిలించి ఉమ్మేసే వారిలో పయోరియా అధికంగా ఉంటుంది.

పయోరియా చికిత్స, ఆ వ్యాధి ఉన్న స్థితిని బట్టి ఉటుంది. చికిత్సలో చిగుళ్ళకూ, పళ్లకూ మధ్య ఉన్న చీమును బయటికివచ్చేట్లు, నశించేటట్లు చేయడం, చిగుళ్లలో క్రిమి నిరోధక శక్తిని పెంపొందించడం, ముక్కులో వూపిరి పీల్చేటట్లు చేయడం, నోటిని శుభ్రంగా వుంచుకొనడం ప్రధాన అంశములు.

సోడాబైకార్బ్, సోడియం క్లోరైడ్ (సముద్రపు ఉప్పు) సమపాళములలో కలిపి, ఆ చూర్ణం చిగుళ్లమీద రుద్దితే చిగుళ్ళు గట్టిపడి క్రిములు నశించి కొంతవరకు చీము రావడం ఆగిపోతుంది.

వగరుగా ఉండే టేనిక్ ఏసిడ్వంటి వస్తువులతో పళ్ళు, చిగుళ్ళు తోముకోడం చాలా ఉపయోగకరం గనుక ఉత్తరేణి పుల్లలు పన్ను తోముకొనే పుల్లలుగా యిందుకే ఉపయోగించడం జరుగుతున్నదేమో. టేనిక్ ఏసిడ్ దంతము తెల్లదనాన్ని పోగొడుతుంది. వ్యాధి నివారణకు ఉపయోగించినా, దంత సౌందర్యమును ఇది పాడు చేస్తుంది.

హైడ్రోజన్ పెరాక్సైడ్లో దూదివత్తులు తడిపి, వాటిని చీము వచ్చే రంధ్రములలో ఉంచడం చాలా ఉపయోగకరం. హైడ్రోజన్ పెరాక్సైడ్ చీమును కాల్చివేస్తుంది. అది క్రిమి సంహారక ద్రవ్యము. పుక్కిలించినప్పుడు మాత్రం నీళ్లతో కలిపి ఉపయోగించాలి.

చిగుళ్లకు అపాయం కలగకుండా పళ్ల మధ్య ఖాళీలలో యిరుక్కున్న చీమును, ఆహార వస్తువులను తీసివేసి ఉప్పు నీళ్ళతోనో, పొటాసియం పెర్మాంగనేట్ లోషనుతోనో నాలుగైదుసార్లు పుక్కిలించడం మంచిది.

పన్ను పూర్తీ కదలిపోయిన తరవాత దానిని పీకి వేయడమే మంచిది. కాని యిది దంత వైద్యుల పని. నోటిలో వూరిపిపీల్చేవారిలో దంతములకు పయోరియావస్తే, ఆ దంతములను రక్షించడం సాధ్యంకాదు.

కేల్షియం, విటమిన్ సి పుష్కలంగాఉండే ఆహారం తీసుకోడం దంతములను శుభ్రంగా ఉంచుకోడం, భోజనానంతరం పుక్కిలించడం, పయోరియా రాకుండా కాపాడతవి. వచ్చిన తర్వాత దంత వైద్యుల నైపుణ్యంమీద, వ్యాధి పెరుగుదలమీద దంతముల భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. ★

నీ కర్తవ్యం


శ్యామల ప్రభాకర్

ఈయుగంలో
కానిపించదు ధర్మం
వినిపించదు సత్యం
ఈ జగంలో
ఫలించదు కష్టం
వికసించదు నృత్యం
ఈ ప్రజల్లో
నశించింది త్యాగం
ప్రవేశించింది స్వార్థం
నశించిందినాడు
వీరుల్లో ధైర్యం
స్త్రీలలో సహనం
జాగృతికి శ్రుతికలిపే
వీరు లెవరు లే రిపుడు
ప్రకృతిని గౌరవించే
ప్రజలు కావరా రిపుడు
ఈ లోకం
అబద్ధాల పుట్టడవి
అన్యాయాల కారడవి
ఇది తెలుసుకోవడం నీ ధర్మం
సరిచేయడం నీ కర్తవ్యం.


G. RAMU
NERKUNDRA

[illegible]

[illegible]



గానగార్దభ
(మొదటి బహుమతి రు. 10 లు)

మా స్నేహితులలో ఒకరి గదిలో మా మిత్ర బృందం అంతాచేరి రోజూ కారమ్సు ఆడుతూ, బాతాఖానీకొడుతూ, ఆ గదిని మా క్లబ్‌లాగా ఉప యోగించుకుంటుండేవాళ్లం. మా స్నేహితులలో సుబ్బారాయుడికి కాస్త సంగీతం పిచ్చి. అదీ కర్నా టక సంగీతం. ఇక చెప్పక్కర్లేదు. అసలే పచ్చిరాని సంగీతం. అందులో కర్నాటకం. వాడూ పూరికే ఉంటాడా. ఎప్పుడూ కూనిరాగంతీస్తూనే ఉంటాడు సరదా అంటూ. వాడిరాగం వింటే మా కృష్ణమూర్తికి భలే చిరాకు. అందుకని వాళ్లిద్ద రికీ ఎప్పుడూ పడదు. వాడు రాగం తీయటం, వీడు వాడిని ఏదో ఒకటి అనటం ఇలా జరుగుతుండేది.

ఆరోజు ఆదివారం. అందరం మధ్యాహ్నం భోజనాలుచేసి మా రూములో సమావేశమైనాము. మా అందరికన్నా కాస్త ఆలస్యంగా వచ్చాడు సుబ్బా రాయుడు. వాడు వచ్చేటప్పటికే మేము కారమ్సు మొదలుపెట్టాము. మేము ఆటలో ఉన్నాము. అందు కని సుబ్బారాయుడితో మాట్లాడటానికి ఎవరూ ఖాళీగాలేరు. వాడికీ ఏమీ తోచలేదు. సుష్టుగా భోంచేసి వచ్చాడు. అందులో కిళ్లీ కూడా వేశా డేమో. గోడకు తల ఆనించి చాపమీద పడుకొని కాలుమీద కాలు వేసుకుని ఇక మొదలుపెట్టాడు. కర్నాటక సంగీతం. రాగం అంతకంతకూ పైకి పోతున్నదేకాని తగ్గే సూచనలేవీ కనుపించలేదు. ఇక్కడ ఆటలో కృష్ణమూర్తికి ఒక్క కాయన్ కూడా అప్పటివరకు పడలేదు. అందుకని వాడు అసలే విసుక్కుంటున్నాడు. దానికితోడు చెవులకింత సుబ్బారాయుడి సంగీతపు గోల. అప్పటికే కొంత సేపు ఓర్చుకొనే ఉన్నాడు. వాడేం ఆపేటట్లు కను పించలేదు. ఇక ఉండబట్టలేక అనేశాడు "నాయనా గానగార్దభా, సుబ్బరాయ మహాశయా! ఇక మీ సంగీత స్రవంతిని ఆపండి. గాడిదలు వస్తాయి" అని. దానికి సుబ్బరాయుడు తన వూహాలోకంలో నుంచే జవాబిచ్చాడు "రావలసిన గాడిదలన్నీ వచ్చి ఇక్కడే ఉన్నాయి గదరా. ఇంకా కొత్తవేం రావాలి?" అని.

వి. వి. సుబ్బారావు (విశాఖపట్టణం)

* * *

'చచ్చి నీకడుపున పుడతారా'
(రెండవ బహుమతి రు. 5 లు)

నాలుగు సంవత్సరాల క్రితము మేము విశాఖ పట్టణములో ఉన్నప్పుడు మా మామ్మకు జబ్బు చేయగా కె. జి. ఆసుపత్రిలో జాయిన్ చేశాము. మా చిన్నతమ్ముడు మా మామ్మకు ప్రతిరోజు పాలు, పండ్లు తీసికొని వెళ్ళుతుండేవాడు. మావాడు చిన్న తనమునుండీ తాను చాలా ధైర్యవంతుడనని, తనకు ఏమన్నా భయములేదని చెప్పుతుండేవాడు. మామూ లుగా ఒక రోజున మా మామ్మకు కావలసినవి తీసు కొని ఆసుపత్రికివెళ్ళి రోజుకన్నా కొంచెము ఆల స్యముగా ఇంటికివచ్చి, మా అమ్మకు ఒక కొబ్బరిచెక్క ఇచ్చాడు. అప్పుడు వాడు చాలా విచారముగా ఉన్నాడు. మా అమ్మ కొబ్బరిచెక్క ఎక్కడిదిరా అని అడిగింది. అప్పుడు వాడు ఇలా చెప్పాడు. తాను ఆసుపత్రికి వెళ్ళగానే మా మామ్మ వాడిని ఆప్యాయముగా తల నిమిరి "ఒరే నాయనా కన్నకొడుకులకన్నా ఎక్కువగా నాకు చాకిరీ చేస్తున్నావు" అని "చచ్చి నీ కడుపున పుట్టి నీ ఋణము తీర్చుకుంటాను" అని అన్న దట. చచ్చి నీ కడుపున పుడుతానంటే తనకు భయమువేసి వెంటనే కొబ్బరికాయ ఒకటికొని, కనకమహాలక్ష్మి గుడికివెళ్ళి, మా మామ్మ తన కడు పున పుట్టకుండా చేయమని కొబ్బరికాయ కొట్టి వచ్చానని చెప్పాడు. అప్పుడు మేమందరము వాడి అమాయకత్వమునకు, వాడి ధైర్యానికి కడుపు పగిలి నట్లు నవ్వి మా మామ్మ అన్న మాటలకు అర్థము చెప్పి వాడి భయమును పోగొట్టాము.

బి. యస్. ప్రకాశరావు (నూజివీడు.)

* * *

పాతికవేలు వస్తే...
(రెండవ బహుమతి రు. 5 లు)

నా క్లాసుమేట్ కారత స్కూల్లో టీచరుగా పని చేస్తోంది. సెకండుఫారం విద్యార్థులకు పాఠం చెప్తూ ఓ రోజు "గవర్నమెంటు ఆఫ్ ఇండియా ప్రైజు బాండు స్కీములో పాతిక వేలు ప్రైజు వస్తే నీవు ఏమి చేయుదువు?" అనే విషయంమీద వ్యాసం వ్రాయమని చెప్పిందట. అందరూ శ్రద్ధగా వ్రాస్తున్నారు. ఓ అబ్బాయి మటుకు ఐదు నిమిషాల్లో వ్రాసి పట్టుకువచ్చి టేబిల్ మీద ఉంచాడట. పేపరు విప్పి చూస్తే ఒకే ఒక వాక్యం! "పాతికవేలు ప్రైజు వస్తే తరువాత నేను ఏమీ చెయ్యను!"

ఆర్. సరస్వతి (హైదరాబాద్)

* * *

వింత జవాబు
(రెండవ బహుమతి రు. 5 లు)

అది నేను [illegible] చదువుతున్న రోజులు. [illegible] కొత్త [illegible] ఉపాధ్యాయులు క్లాసులకు రావడంలేదు. మొదటిరోజు మా ఫిజిక్సు మేష్టారువచ్చి, పదార్థము దాని వివిధ ధర్మములను చెప్తూ వచ్చాడు. ఆఖరికి పదార్థంలో స్థితి స్థాప కత్వం ధర్మం చెప్పడం మిగిలింది. దానిని గురించి మాష్టారు ఇలా చెప్పాడు. స్థితి స్థాపకత్వం అంటే కొన్ని వస్తువులపై బలమును ప్రయోగించినప్పుడు అది తన స్థితిలో మార్పు చెందునని, బలప్రయోగ మాగిన వెంటనే అది తన పూర్వ స్థితిని పొందునని పెద్ద నిర్వచనమిచ్చి దానికి ఉదాహరణగా సన్నని పొడుగాటి రబ్బరు ముక్కను చెప్పి వేరొక ఉదాహరణ ఇక్కై వేరే పనిలో నిమగ్నుడైన మా క్లాసుమేటు రఘుదయాళ్‌సింగ్‌ను అడిగారు. పాపము అతడు ప్రశ్నను వినలేదు. ప్రక్కవానిని అడిగి ప్రశ్నను తెలుసుకొని "కుక్కతోక" అని అన్నాడు. కుక్క తోకకు రాయిని కట్టినంత సేపు మాత్రమే దాని తోక చక్కగా నుండునని, రాయిని తీసినచో మళ్ళీ వంకరగునని సమాధానము చెప్పెను. ఈ వింత జవా బుకు మాతోపాటు మాష్టారు కూడా నవ్వారు.

ఎస్. మాధవరావు
(మహబూబాబాద్)

* * *

జర్మనీ రాజు పేరు
(రెండవ బహుమతి రు. 5 లు)

ఆరోజు థర్డ్ పీరియడ్ చరిత్ర భూగోళం జరుగుతోంది. ఆ సమయంలో మా క్లాస్‌కు ఇన్‌స్పెక్టరుగారు వచ్చారు. మాలో ఒక ముస్లిం బాలుని "జర్మనీ రాజు పేరేమి" అని వా రడిగారు. వాడు సరిగా వినక "క్యాసార్" అన్నాడు. ఇన్‌స్పెక్టర్ గారికి కాస్త చెముడేమో! "బైఠో" అన్నారు. ఈసారి వాడు మళ్ళీ సరిగా అర్థంకాక "క్యా సార్" అని కాస్త స్వరం హెచ్చించాడు. పాపమా ఇన్‌స్పెక్టర్ గార్కి కోపమొచ్చి అరే! "ఉల్లూ బైఠోరే" అన గానే గప్‌చిప్‌గా కూర్చున్నాడు. కాస్సేపటికి వారు వెళ్లిపోయారు. మా మేస్టార్‌ను వారెందుకట్లన్నారని అడుగగా ఆయన ఇట్లా చెప్పారు :

ఒరేబాబు! నీవు "క్యా సార్" అన్నావుకదూ వారు "కైసర్" అనుకొనవచ్చును. అందుకే నిన్ను కూర్చోమన్నారు. అసలు జర్మనీ రాజుపేరు అదేరా! నీకు ప్రశ్న అర్థం కాకపోయినా, రాకపోయినా జవాబు దానంతటదే వచ్చిందిరా! ఈ సారి మీ కందరికీ ఈ విధంగానైనా జర్మనీరాజుపేరు [illegible] అని వారు నవ్వారు.

కుమారి డి. సాధ (పెద్దపల్లి.)

★



శిక్ష

గంటి
సూర్యప్రకాశరావు

రామారావు రావలసినరైలు కొంచెం ఆలస్యం అని తెలిసింది. అప్పటికే ఎనిమిది గంటలు కావస్తోంది. అందుకని స్టేషనులోనే ఏమైనా తినవచ్చునని ఫ్లాట్ ఫారముకి అటువైపున రెస్టారెంట్ వైపు నడిచాను. బయట బాగా వర్షం కురవటంవల్ల స్టేషన్లో ప్రయాణికులుతప్ప జనం ఎక్కువగా లేరు. నియాన్ దీపాలకాంతిలో పురుగులుఎగురుతూఉన్నాయి కొన్ని మొహానికి తగిలి, మరికొన్ని కాలర్లో దూరి చికాకుపెడుతున్నాయి. రైలు ఇంజన్ల చప్పుడు పైన బయట వర్షం హోరు సన్నగా వినిపిస్తోంది రెస్టారెంట్ తలుపు తెరవగానే లోపలి వేడిగాలి మొహానికి తగిలింది. లోపల నాకు ఖాళీ కనిపించలేదు గాని, ఒక వెయిటరు మూలగానున్న ఒక బల్ల దగ్గరకు తీసుకువెళ్లాడు.

ఆబల్లకూడా ఖాళీగాలేదు. ఉన్న రెండు కుర్చీలలో ఒకదానిలో ఎవరో కూర్చుని ఉన్నారు తర్వాత వెయిటరుతో నాకేమి కావాలో చెప్తున్నంతసేపూ అతను నావైపే చూస్తున్నాడనిపించింది. కొంతసేపటి తర్వాత తలఎత్తి చూశాను మెరుస్తున్న అతని కళ్లు ముడతలు పడిన మొహంలోంచి నావైపే రెప్పవాల్చకుండా చూస్తున్నాయి అతని జుట్టు బాగా నెరిసిపోయివుంది. తీక్షణమైన అతని చూపు నన్నెందుకో కలత పెట్టింది. మొహం త్రిప్పివేసుకున్నాను.

"మీరుకూడా మెయిలుకోసమే వచ్చారా?" ఈ ప్రశ్నకు కొంచెం ఉలిక్కిపడ్డాను. అవునని మాత్రం సమాధానం ఇవ్వగలిగాను ఈ రెస్టారెంటులో పడ్డన కొంచెం ఆలస్యంగా జరుగుతుందని నాకు తెలుసు. అంత సేపు పరిచయంలేని వ్యక్తితో మాట్లాడవలసి వస్తుందేమోనని చికాకు పడ్డాను.

"నిరీక్షణ ఒకప్పుడు దుర్భరంగా ఉంటుంది". దీనికి నేను అసలు సమాధానమే చెప్పలేదు. కాని నేను రామారావునికలుసుకొని సుమారు ఇరవై ఏళ్లు అయిందనే సంగతి అతని మాటలు జ్ఞాపకం చేశాయి. కాలేజీ అయిన తర్వాత నేనుగవర్నమెంటు ఉద్యోగంలో ప్రవేశించాను. రామారావు రెండుమూడు ఉద్యోగాలుచేసి మానుకొని సొంతవ్యాపారం పెట్టాడు.

"వీలుకోసం మెయిల్ కోసమే వచ్చారా!" ముక్కూ మొహమూ తెలియనివ్యక్తిప్రశ్నకు అదిరిపడ్డాడు అతను.

"నన్నుప్రశ్నించాలని పెద్దవారం ఉంటంటారా!"

"నేనేమీ సమాధానం చెప్పలేను" అన్నవ్యక్తి అతని పెదవులు వణికాయి.

"అతను సహాయంచేయకపోతే రాముంగతి ఏమిటౌను?"

ఈ ప్రశ్నలన్నింటికి ఎక్కడికిదారితీస్తుందో ఎలా చెప్పడం? ఏమైనా చేసినది పాపమని తెలుసుకోవడంతో నిష్కృతి లభించదు. శిక్ష విధించుకోవాలి తప్పలేదు ఆ అభాగ్యునికి...

శిక్ష

[illegible] ప్రయత్నాలు [illegible] ప్రారంభించారు. [illegible] కాని [illegible] అతని [illegible] ఒక [illegible] వచ్చింది. [illegible] ఈ [illegible] ప్రారంభించారు. [illegible] అతని వ్యాపారం [illegible] ఒకరు [illegible] ఉండిపోయారు [illegible] కూడా [illegible].

"నన్నుప్రశ్నించాలన్నా పెద్ద కారణం ఉండం టారా ?"

ఈ ప్రశ్నకు నేను ఆశ్చర్యంగా అతని మొహం లోకి చూశాను. అతని [illegible] అతని [illegible] మాత్రం [illegible] అతను [illegible] ప్రశ్న మళ్ళీ [illegible] "నేను సమాధానం చెప్పలేను" అని [illegible] కొంచెం కొంచెం [illegible].

"అతను [illegible] రాముం [illegible] చెప్పలేను." [illegible] కొన్ని [illegible] కాని [illegible] మళ్ళీ [illegible] ఉండిపోయారు. ముందున్న [illegible] వచ్చిపోయారు.

"వసుస్థితులటువున్నప్పటినుంచి [illegible] ఏదో కొంచెం ఇష్టం ఉండేవాడు. కాని అశ్రద్ధచేసి [illegible] రాకుండా తప్పించుకున్నాడు రాముం. [illegible] కూడా పూర్తి చేయలేకపోయాడు. అతను [illegible] చెప్పి చూశాడు. అయినా రాముం వినిపించుకోలేదు, అతను కాలేజీలో చదివి

ప్పిరోజులా రాముం ఆఫీసు కనుపించనేలేదు. ఆ తరువాత ఒకనాడు హఠాత్తుగా తిరిగి వచ్చాడు. అతను కొత్తగా వ్యాపారంతో చేరుతానన్నాడు. అతను దీనికంతగా ఇష్టపడలేదు, కాని జీవనం పైన ఒప్పుకున్నాడు.

"రాముం కొంతకాలం అక్కడ గుమాస్తాగా పని చేశాడు. కొంచెం కుదురుగా పని చేయడం వల్ల అతను రాముడికి కొన్ని బాధ్యతలు ఒప్పగించాడు. డబ్బు వ్యవహారాల్లో కూడా జోక్యం చేసుకునేందుకు అవకాశం ఇచ్చాడు. దీనిని ఆసరాగా తీసుకుని రాముం కొంచెం డబ్బు కాజేశాడనటంలో సందేహంలేదు.

"అతను ఒకసారి ఏదో పనిమీద వూరికెళ్ళి నాలుగు రోజులతరువాత తిరిగి వచ్చాడు. వూరినుంచి వచ్చిన వెంటనే ఆఫీసులోఉన్న ఒక అమ్మాయిని చూసి ఆశ్చర్యపోయాడు. రాముణ్ని అడిగితే ఆఫీసుపని ఎక్కువగా ఉన్నందువల్ల తనే ఆమెను ఉద్యోగంలో పెట్టినది, అతను మూర్ఖుడనుకుని తీసుకున్నట్లు చెప్పాడు. అతను మౌనంగా లోపలికి వెళ్ళిపోయాడు. రెండు మూడు రోజుల్లో ఆమె అక్కడ పనిలోకి చేరింది. ఆ అమ్మాయిపేరు తార అని అనుకుంటాను. అంతగొప్ప కాదనలేను. పని మాత్రం సక్రమంగా చేసుకుంటూ ఉండేది. మొదట్లో ఆమె పట్ల ఏర్పడిన దురభిప్రాయం కొద్దికొద్దిగా మారింది. ముభావంగా ప్రవర్తించిన అతను ఇప్పుడు రోజూ ఏదో ఒక ఆఫీసు విషయం మాట్లాడుతూ ఉండేవాడు.

"ఒకరోజు అతను ఆఫీసు పనిమీద బయటికి వెళ్ళి తిరిగి వచ్చేటప్పటికి సాయంత్రం ఆరున్నర దాటింది. రాముం తార తప్ప తక్కిన వాళ్ళందరూ ఇళ్లకు వెళ్ళిపోయారు. తార బల్లపైనమాత్రం లైటు వెలుగుతోంది. ఆమె టైపు చేస్తూ ఉండే బల్లమీద కూర్చున్న రాముం దగ్గరగా నవ్వుతున్నాడు. తనని చూడగానే ఠక్కుని నవ్వు ఆపి లేచి నుంచున్నాడు. తార తలెత్తి తన వైపు చూసి మళ్ళీ తన పనిలో నిమగ్నమైపోయింది. అతను ఏమీ మాట్లాడకుండా వెళ్ళిపోయాడు. కాని ఈ సంఘటన ఎందుకో కలవరపెట్టింది. కొన్ని రోజులు అతను తప్పించుకు తిరగటం మొదలుపెట్టాడు. ఆమె తనంతటతానేవచ్చి ఆఫీసు విషయమై సంప్రదించినా ముక్తసరిగా మాట్లాడి పంపించి వేసేవాడు.

"ఇది ఇలా ఉండగా వ్యాపారం మందగించడం అతను గమనించాడు. అందువేత పని ఎక్కువయి రోజూ ఇంటికి చాలా ఆలస్యంగా వెళ్ళేవాడు. ఆవేళ తన గదిలో కూర్చుని పని చేస్తూ ఉండగా బయట రాముం, తార కలిసి గట్టిగా నవ్వడం విన్నాడు. ఇంతలికి వచ్చిచూస్తే తార రాముం భుజం పైన చేయివేసి విరగబడి నవ్వుతోంది. ఆఫీసులో అసభ్యంగా ప్రవర్తించినందుకు ఇద్దరినీ గట్టిగా కోప్పడి చిరాకుగా ఇంటికి వెళ్ళిపోయాడు. ఆమె రాముంతో కలిసి నవ్వినందుకు తనకు అంతగా కోపం ఎందుకు రావాలో అర్థం కాలేదనుకున్నాడు. కాని ఎంత ప్రయత్నించినా ఆసంగతి తలుచుకున్నప్పుడల్లా బాధగా ఉండేది. తార విషయంలో తన కెటువంటి ఉద్దేశముందీ నిర్ధారణ చేసుకోలేకపోయేవాడినను కొనేవాడు. ఇది జరిగిన మరునాడు తార తన గదిలోకి వచ్చి ముందటిదినం సంఘటనకి క్షమాపణ కోరింది. ఏమీ చేయలేక, కొంచెం తటపటాయించి నవ్వేశాడు. అప్పటినుంచి తార అతనితో తెచ్చిపెట్టుకున్నట్లున్న వినయంతో మాట్లాడేది. క్రమంగా ఈ విషయం వెనుకకి తగ్గిపోయిందనే చెప్పాలి. రాముంతోమాత్రం ముభావంగానే ఉండేవాడు. కాని రాముడికి ఇటువంటివి అలవాటే కనుక ఏమీ జరుగనట్లే ప్రవర్తించేవాడు."

మళ్ళీ వెయిటరువచ్చి మాముందు ఏదో పెట్టి వెళ్ళిపోయేవరకు అతను తన కథను ఆపాడు. ఈ విధంగా ముక్కూ, మొహం ఎరుగనివాడివద్ద కథలు వింటున్నానంటే నాకే ఆశ్చర్యంవేసినా మాట్లాడకుండా కూర్చుండిపోయాను. అతను మళ్ళీ మొదలు పెట్టాడు.

"వ్యాపారం కొంచెం మందంగా సాగుతూ ఉండేదని ఇంతకుముందే చెప్పాను. దీనివల్లనే కావచ్చు, అతనికి ఈ విషయాలు గురించి ఆట్టే ఆలోచించే తీరిక లేకపోయిందేమో! పనిలో నిమగ్నుడైపోయాడనుకుంటాం. కాని ఎంత కృషి చేసినా లాభంలేకపోయింది. రాముం చేసిన మోసాలు దీనికి తోడ్పడ్డాయనుకున్నా ఫరవాలేదు. చివరకు ఒక రోజున 'ఎక్కౌంట్సు' తనిఖీ చేస్తూ ఉండగా వ్యాపారంయొక్క ఆర్థిక స్థితి ప్రమాదంగా ఉన్నదని తేలింది. ఏమీ రుజువు చేయలేకపోయినా రాముం పైన కలిగిన అసంతృప్తి అనుమానానికి దారి తీసింది. తార కూడా రాముడికి వ్యతిరేకంగా మాట్లాడేది. పరిస్థితులు ఈవిధంగానే ఉండిపోతే ఏమి జరిగేదో చెప్పలేము కాని ఒక రోజు రాముం తనతో వ్యాపారం అసలు కట్టివేయవలసిందని సలహా ఇచ్చేప్పటికి అతనికి బాగా కోపం వచ్చింది. అప్పుడు జరిగిన వివాదంలో తార తనపక్షం తీసుకొన్నది. రాముం తన ఉద్యోగానికి రాజీనామా ఇస్తానన్నాడు. అలా చెయ్యడమే మంచిదని తనూ అన్నాడు."

రెస్టారెంట్లో కొందరులేచి బయటకు పోతున్నారు. రైలు అనుకున్న వేళకేకాక ముందుగానే వస్తుందేమోనన్న అనుమానం నాకు కలిగింది. కాని ఆ తీక్షణమైన చూపును ఎదుర్కొనలేక పోయాను.

"రామం మానుకున్న తర్వాత తార సాన్నిహిత్యం అధికమైనదని నేను మీకు వేరే చెప్పాలా ? ఆమె సలహాలనే పాటించేవాడు. చివరకు తన ఆస్తి అంతా అమ్మివేయగా మిగిలిన ఏభైవేల రూపాయలు పైకాన్ని బ్యాంకులోనుంచితీసి ఆఫీసులోనే భద్రపరచమంటే అలాగే చేశాడు. అప్పటి పరిస్థితులు కూడా దీనికి అనుకూలంగా ఉన్నాయేమో! ఎందుచేతనంటే రెండు మూడు బాంకులు మూసి వేయడం జరిగింది. తన బాంకు కూడా మూసివేస్తే ప్రమాదమని తార చెప్పగా నిజమేననిపించింది. ఈ డబ్బుతో రెండు మూడు పెద్ద అప్పులు తీర్చివేస్తే కొంచెం మిగిలేది. అప్పులతో సంబంధం కల వాళ్ళతో వాటిని వారంలోపల తీర్చివేయగలనని చెప్పాడు.

"ఆ తర్వాత ఏమి జరిగిందో మీరే గ్రహించి ఉంటారు. ఆఫీసుపెట్టెలోని డబ్బుతో తార మాయమయింది. ఇది రామంతో తార కలిసి చేసిన పని అని అతను కూడా తెలుసుకున్నాడు. అంతకుముందు జరిగిన దన్నీ ఒక నాటకంవంటిదని గ్రహించాడు. వ్యాపారం పూర్తిగా నాశనమయిపోయింది. దానితో మనస్సు కూడా చెడిపోయి వ్యాపారాన్ని కట్టివేసి వూరినుంచి పారిపోదామని చూశాడు. కాని అప్పుల వాళ్ళు అతనిని పట్టించారు. జైలులో కొంతకాలం గడుపవలసి వచ్చింది. రామం తారలకోసం తను కూడా పోలీసుల ద్వారా వెతకవచ్చుగదా అని మీరు అడుగవచ్చు. మనస్సు మనస్సులో లేనప్పుడు మాటిగా ఆలోచించే శక్తి ఉండదు! దివాలా తీసినట్లు తేల్చుకుని అవమానాలపాలై ఒకరోజు రోడ్డుమీద నిస్పృహతో నడుస్తూ ఉండగా అతనికొక ప్రమాదం జరిగింది. వెనుకనుంచి ఒక చిన్న కారు వచ్చి తగిలింది. ఆస్పత్రిలో చేర్చారు. కాలు విరిగిందనినిర్ధారణ చేశారు. కష్టాలువస్తే ఒకటిగా రావని ఒక సామెత కూడా ఉందనుకుంటాను...

"నెలరోజులకుపైగా ఆస్పత్రిలో వున్నాడు. అకస్మాత్తుగా ఒక రోజున తార చూడటానికి వచ్చింది. ఇదంతా రాముం బలవంతంపైన జరిగినదనేనని కంట తడి పెట్టుకుంది. తనను క్షమించమని కోరింది. మొదట కొంచెం మెత్తపడినా జరిగిన అన్యాయం తలుచుకుంటే కోపం వచ్చింది. ఆమెను అసహ్యించుకుని పంపించివేశాడు.

"ఇప్పుడు మీకు తార సంగతి కొంచెం చెప్పవలసి వస్తుంది. రామంతో వెళ్ళిపోయిన తర్వాత వాళ్ళిద్దరూ అదే వూరికే తిరిగివచ్చి ఒక చోట కలిసి ఉంటున్నారు. అది ఒక లాడ్జి వంటిది. రామంతో చెప్పకుండా రహస్యంగా ఆస్పత్రికి వచ్చింది. ఆమె నిజంగానే పశ్చాత్తాపపడిందనటానికి సందేహం లేదు. అందువల్లనేనేమో లాడ్జిని చేరుకున్న తర్వాత రామంతో అతనికి చేసిన ద్రోహానికి తామే సిద్ధా

(62 వ పేజీ చూడండి)

బాధాకరమును హేయకరము అగు
తామర ఇతర చర్మ
వ్యాధులను పోగొట్టుకోండి
శరీరమంతటా అవి పాకిపోవచ్చు




తామర. తీటలు-దురదలు. మేహ తామరలు వంటివి అంటువ్యాధులు. కుటుంబంలో ఇతరులకుకూడా రావచ్చు. అమృతాంజన్ లిమిటెడ్ వారి తామరమందు అట్టి చర్మవ్యాధులను శీఘ్రముగా నిరపాయకరంగా నివారించును. అమృతాంజన్ లిమిటెడ్ వారి తామరమందు డబ్బా ఒకటి ఎప్పుడూ ఇంట్లో అందుబాటుగా ఉంచుకోండి.



అమృతాంజనము
లిమిటెడ్ వారి
తామరమందు
అమృతాంజన్ లిమిటెడ్
14/16, లజ్ చర్చి రోడ్డు, మద్రాసు-4
బొంబాయి-1, కలకత్తా-1, న్యూ ఢిల్లీ-1


SWT-AM-R1168 Rev.

PAKCO ప్యాక్కో స్లో స్పీడ్, కోల్డు స్టార్టింగ్ క్రూడ్ ఆయిల్ ఇంజనులు
—: ప్రత్యేక లక్షణములు :—
* పనిచేయ ప్రారంభించుట తేలిక
* తక్కువ ఇంధన ఖర్చు
* క్రమమైన నడక
* దిట్టమైన నిర్మాణం
* ఎక్కువ మన్నిక
* అద్భుతంగా పనిచేయును
* బాస్కు ఫ్యూయల్, ఇంజక్షన్ పరికరములు



మద్రాసు, ఆంధ్ర, కర్ణాటక, కేరళ రాష్ట్రములకు ఏజెంట్లు :
Grams: LAMP K. S. SHIVJI & CO, (Estd 1903)
Phone: 3617 పోస్టుపాక్సు నెం. 8, 178-79 బ్రాడ్వే, మద్రాసు-1

మెట్టూరు
మల్లులు • లాంగ్‌క్లాత్
మెట్టూరు మల్లులు - శ్రేష్ఠమైన మల్లులు
తయారించువారు
మెట్టూర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్,
మెట్టూర్ డామ్ ఆర్. యస్., సేలం జిల్లా
మ్యానేజింగ్ ఏజెంట్లు
డబ్ల్యు. ఎ. బియర్డ్‌సెల్ & కంపెనీ
(ప్రైవేటు) లిమిటెడ్, మద్రాసు-1



అనగనగనగనగా ఒక తెలుగు పాఠకుడు.
అతని కో కోరిక — మంచి మంచి పుస్తకాలు కొనుక్కు — చదువు కోవాలనీ వాటిలో తన యింట్లో స్వంతంగా ఒక చక్కటి గ్రంథాలయం పెట్టుకోవాలనీ అతని ఆశ —
కొనబోతే బోలెడు ఖరీదు — అసలు దరిదాపుల్లో మంచి పుస్తకాల షాపులు ఏవయ్యా!
పోనీ — పోస్టులో తెప్పిద్దామా — బాబో — తడిసి మోపెడాయె!
అసలు — కొత్త పుస్తకాలు ఏం వస్తున్నాయో ఏవీ కూడా తెలియటం లేదు!
అయ్యో ఏం చెయ్యా మంటారు చెప్పండి!
అంతలోనే స్వామి గ్రంథానంద సాక్షాత్కరించారు
తెలుగు పాఠకా — నీ కోరిక వెంటనే నెరవేరుతుంది
'ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్' ప్రవేశ పెట్టిన
HLP
APBD
BOOKS FOR YOU
'ఇంటింటా స్వంత గ్రంథాలయం' ప్రణాళిక
అందుకు ఉత్తమ మార్గం
మీ గ్రంథాలయానికి మంచిపుస్తకాలు తక్కువ ధరలకు వస్తాయి
కొనడం బహు తేలిక
నెలకు 5 రూపాయలు చాలు —
ఇలాగ 18 నెలలు ఐదేసి రూపాయలు కడితే మీరిచ్చే 90 రూ. లకూ 100 రూ. ల పుస్తకాలు వస్తాయి
మీకు కావలసిన పుస్తకాలే ఏరుకోవచ్చు
అంతా కాదు —
9 పుస్తకాలు ఉచితంగా లభిస్తాయి
ఈ తొమ్మిదీ కూడా ప్రత్యేకం ఎన్నిక చేసిన 18 ప్రచురణలలోంచి మీరు ఏరుకోవచ్చు
పైగా —
పుస్తక ప్రియుల అభిమాన పత్రిక
'పుస్తక ప్రపంచం'
18 నెలలు ఉచితంగా అందుతుంది
వీటన్నిటికీ పోస్టేజి ఖర్చులు మేమే భరిస్తాము

మీరు మొట్ట మొదటి 5 రూపాయిలు చందా కట్టగానే.....

1. మీరు ఎరుకొనే మూడు పుస్తకాలు
2. 'పుస్తక ప్రపంచం' పత్రిక తొలిసంచిక
3. 1500- తెలుగు పుస్తకాల వివరాలున్న పెద్ద కేటలాగు పుస్తకం

మీకు ఉచితంగా అందుతాయి





చందా 6 నెలలు కట్టేసరికి-

మా కేటలాగు లోంచి మీరు ఏరి కోరుకునే 30 రూ. ల పుస్తకాలు ఆపైన మరో రెండు ఉచిత పుస్తకాలు

12 నెలలు తిరిగేసరికల్లా....

మరో 30 రూ. ల పుస్తకాలూ

మరో 2 ఉచిత పుస్తకాలూ

18 నెలలు [illegible]...

మరో 40 రూ. ల పుస్తకాలూ పైగా మరో 2 ఉచిత పుస్తకాలూ మీకు అందుతాయి




మీరు కట్టేదేమో 90 రూ. లే
అదీ తేలిక వాయిదాలలో

మీకు వచ్చేది	కలిసొచ్చేది
మీరు కోరి ఎరుకొనే	
100 రూ. ల మంచిపుస్తకాలు	రు. 10-00
9 ఉచిత పుస్తకాలు	రు. 15-00
'పుస్తకప్రపంచం' పత్రిక	
18 సంచికలు	రు. 7-50
ఉచిత పోస్టేజి	రు. 5-00
పెద్ద కేటలాగు పుస్తకం	రు. 1-00

మీకు కలిసే లాభం-రు 38·50

18 నెలలకీ మీరు కట్టే చందా **90** రూ. లకీ మీరు వచ్చే **100** రూ. ల పుస్తకాలనూ-**70** మంది పబ్లిషర్ల ప్రచురణలు•దాదాపు **1500** ఉత్తమ గ్రంథాల నుండి ఎన్నుకోవచ్చు. మీ అందరికి నచ్చే-మీరంతా మెచ్చే-కథలూ•కావ్యాలూ•నవలలూ•నాటకాలూ• పరిశోధనలూ•విమర్శలూ• వేదాంతమూ•తత్వబోధలూ ప్రాచీనసాహిత్యం•ఆధునిక విజ్ఞానం•చరిత్ర•రాజకీయాలు ఆత్మ కథలు•జీవిత చరిత్రలు•బాల సాహిత్యం• అన్నీ వున్నాయి- వివరాలు-మొదటి నెల చందా కట్టగానే మీకు ఉచితంగా అందే మా కేటలాగులో చూడండి



అప్పుడే 3,000 మంది చందాదారులుగా చేరారు

అప్పుడే 30,000 పుస్తకాలు వారికి పంపాము

అప్పుడే మాకు వందలాది ఉత్తరాలు వచ్చాయి

ఎందరెందరో ఈ ఉద్యమాన్ని హర్షించారు-సకుటుంబంగా పుస్తకాలు చదివి ఆనందిస్తున్నారు మీరూ వెంటనే చేరండి - కొత్తసంవత్సరం ఒక మంచి పనితో ప్రారంభించండి - మంచి పుస్తకాలు చదవడం మించిన మంచిపని మరొకటి లేదని మీకు తెలుసు.

నేడే చందాదారులు కండి →

మీకు ఉచితంగా లభించే మొదటి 3 పుస్తకాలనూ ఈక్రింది 12 నుంచి ఏరుకోవచ్చు

F 2. సిద్ధార్థ — ఆత్మవికాసానికి దారిచూపే అసమానమైన నవల.

F 3. రాజాజీ కట్టుకథలు — పేరుకు కట్టుకథలే కాని నిజానికి మెత్త మెత్తని మొట్టుకథలు.

F 4. ఆధునిక విజ్ఞానము : మానవుడు — అతి సామాన్యులకుకూడ విజ్ఞానంలో మోజు కలిగించే అపూర్వ రచన.

F 5. పాశ్చాత్యుల వృద్ధిక్షయములు — ఆచార్య మామిడిపూడి వెంకటరంగయ్యగారి తద్రూపచిత్రణ.

F 6. పౌరుడు : రాజ్యాంగము — ప్రతి పౌరుడూ తెలిసికొని తీరవలసిన విషయాల సంపుటి.

F 7. ముళ్లపూడి వెంకటరమణ కథలు - ఇంటిల్లిపాదికీ ఇంపుగూర్చగల ఇరుమూడు కథల సంపుటి.

F 8. కథ, I — చిన్నకథకు నిర్వచనా లనదగిన 11 మంది ప్రవీణుల 11 మంచి కథల కూర్పు.


F 9. లోకశాంతి — దేశకాలపరిస్థితులకు అతురాలా అనుగుణమైన అద్భుతనాటకం. వడ్డాది రచన.

F 10. లేమిలోలేమ — పేరుకు తగ్గట్లే నిలువునా నవ్యతను సంతరించుకొన్న చక్కని నవల. ఇసుకపల్లి లక్ష్మీనరసింహశాస్త్రిగారి రచన.

F 11. మెరుపుతీగ — నేటి కథా సాహిత్యానికి మెరుపుతీగవంటి ఉజ్వలకథ. శ్రీమతి ఆరుద్ర రచన.

F 12. అణుయుగంలో ప్రపంచశాంతి - బెర్ట్రాండ్ రసెల్ వైజ్ఞానిక రచనకు చక్కని అనువాదం.

F 13. సినీవాలి — ఆధునిక నగరంమీద ఆరుద్ర రచించిన అధునాతన ప్రబంధం.





ఆంధ్ర సాహిత్య ప్రపంచానికి అత్యుత్తమ దర్పణం

పుస్తకప్రియుల ప్రియమైన పత్రిక

ఉత్తమ శ్రేణి కథలతో, గేయాలతో, వ్యాసాలతో - ఆబాలగోపాలానికి వినోదం వికాసం కలిగించే

పుస్తక ప్రపంచం

వీటన్నిటితో పాటు, తెలుగు సాహిత్య ప్రపంచంలో వెలువడే ప్రతి కొత్తపుస్తకాన్నీ మీకు చూపిస్తుంది. మీరు శ్రమపడకుండా ఇంటికి తెప్పించుకుని మీ స్వంత గ్రంథాలయాన్ని అలంకరించుకునే మార్గం చూపుతుంది. కుటుంబాలలో ఎవరెవరి అభిరుచులకు ఏ పుస్తకం తగునో సూచిస్తుంది - అందిస్తుంది

సాలు చందా (12 సంచికలు) 5 రూపాయలు

'ఇంటింటా స్వంత గ్రంథాలయం' ప్రణాళిక చందాదార్లకు **ఉచితం!**

ఉగాదికి - ప్రసిద్ధుల కథలతో, ఎక్కువ పుటలతో, చక్కటి బొమ్మలతో ప్రత్యేక సంచికగా వెలువడుతుంది —

సాహిత్య ప్రియులకు ప్రత్యేక ఆహ్వానం!

అపూర్వమైన **సువర్ణ గ్రంథం** పుటలను మీ పేరుతో అలంకరించనివ్వండి. 'ఇంటింటా స్వంత గ్రంథాలయం' ప్రణాళికకు 18 నెలల చందా పూర్తి చేసినవారి పేర్లతో ఛాయా చిత్రాలతో సుందరమైన ఈ సువర్ణ గ్రంథాన్ని రూపొందించ సంకల్పించాము. ఆంధ్రలో మంచి గ్రంథాలయాలు ఇంట కలవారి పేర్లతో పలువురికి ఉపయోగించగల విధంగా దీనిని తీర్చి దిద్ద దలచాము



18 నెలల చందా పూర్తిచేసి ఇందులో చేరితే చేకూరే

యావజ్జీవిత సదుపాయాలు ❋

- యావజ్జీవితమూ మా వంపిణీ పుస్తకా లన్నిటిపైనా 10% కమిషన్
- రూ. 20 లకు పైబడ్డ ఆర్డర్లకు అదనంగా రవాణా ప్యాకింగులు ఉచితం
- అవసర మైనప్పుడు రూ. 50 లకు మించకుండా నెల రోజుల అరువు
- 'పుస్తక ప్రపంచం' చందాలో కూడ 10% తగ్గింపు
- ఉత్తరోత్తరా వచ్చే పెద్దా చిన్నా క్యాటలాగు లన్నీ ఉచితం

ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్సు,
రాష్ట్రపతిరోడ్డు, సికింద్రాబాదు.

మహాశయులారా,

మీ 'ఇంటింటా స్వంత గ్రంథాలయం' ప్రణాళికకు నన్నొక చందా దారుగా చేర్చుకొన గోరుతున్నాను. మొదటి నెల చందా రూ. 5 ఇదిగో మనియార్డరుగా/నేరుగా కడుతున్నాను. మీ నిబంధనలన్నీ చదివాను. బాగా తెలుసుకున్నాను. వాటికి బద్ధుడనై ఉంటాను. తొలి 3 ఉచిత పుస్తకాలుగా ఈ క్రింద (✓) గుర్తించిన నంబర్ల పుస్తకాలు పంపగోరుతున్నాను.

F 2 ☐ F 3 ☐ F 4 ☐ F 5 ☐ F 6 ☐ F 7 ☐
F 8 ☐ F 9 ☐ F 10 ☐ F 11 ☐ F 12 ☐ F 13 ☐

ఇట్లు, మీ విశ్వాసపాత్రులు.

పేరు...
చిరునామా...................................
ఊరు..................తేది..................

ఇప్పుడే ఈ కూపన్ కత్తిరించి పూర్తిచేసి మాకు పంపండి-

ఉగాది కానుక!
1961 మార్చి 31 వ తేదీలోగా
చందాదారులుగా చేరేవారికి
ప్రత్యేక బహుమతి!

ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్
రాష్ట్రపతి రోడ్
సికింద్రాబాద్

పుస్తక ప్రచురణలలో
37 ఏండ్ల అనుభవం గల
ఎం. శేషాచలం & కంపెనీ
వారి నిర్వహణలో-

కొత్త పద్ధతి

అందే గోపాల కృష్ణం



హీరోయిన్ వెనకాల పడి కాబోయే మావగారితో తన్నులు తినేంత పనిచేసి ఎలాగో ఆమె పరిచయం సంపాదించుకున్నాడు ఒక హీరో.

కార్లు రిపేరింగ్ కంపెనీ పెట్టి హీరోయిన్ స్నేహం పొందాడు మరొక హీరో.

ఇలాగే ఎన్నో రకాలైన అమ్మాయిలూ, అబ్బాయిలూ ఒకళ్ళతో ఒకళ్ళు 'ఫ్రెండ్‌షిప్' చేసుకున్నారు. అయితే....

ఆనంద్ ఆవేదేమిటంటే, వాళ్ళందరికీ డైరెక్టర్ అనేవాడొకడున్నాడు కాబట్టి, వాళ్ళ స్నేహం పరిపక్వం చెంది, ప్రేమదాకా వచ్చే పరిస్థితులు కల్పించి చివరికి హీరో చేత హీరోయిన్‌కి ముడి వెయ్యించేస్తాడూ, మరి.. తన పరిస్థితి? తన ప్రేమ విషయంలో అటువంటి డైరెక్టరు లాంటివాడు లేడేమో అన్నబాధకల్గింది ఆనంద్‌కి. దాంతో ఆలోచించటం ప్రారంభించాడు...ఇంకా ఆలోచిస్తు



ఖాన్ సలహా విని కొత్తపద్ధతి ప్రకారం గుమ్మంలో అడుగు పెట్టాడు ఆనంద్. అది బెడిసికొట్టింది. అరడజనుమంది అమ్మాయిలూ ఇష్టంవచ్చినట్లు వాగేశారు.

అందుకే 'ఏంరా ఆనంద్ ... చూడు ... ఆ అమ్మాయెంత బావుందో ...' అని ఖాన్ అంటే 'చచ్చినా చూడను ... అమ్మాయిలవైపు చూడటం మానేసి రెండునెలలైందిగా' అని చెంపలు వేసుకున్నాడు ఆనంద్.

అయినా 'నీకంతగా ఆ స్వరాజ్యలక్ష్మినే పెళ్ళాడా లనుకుంటే నేనున్నానుగా ... మీ నాన్నకు రికమెండ్ చేయటానికి. ఊరుకో' అంటాడు ఖాన్. ఎలా నమ్మర ?

న్నాడు....! ఎందుకంటారేమో, ఆనంద్ అనే ఓ అయిదడుగుల ఎనిమి దంగుళాల అబ్బాయికి, ఓ అయిదడుగుల నాలుగంగుళాల రెండు జడల అమ్మాయిమీద మనసైంది

అంతే ! మూడు రోజులు ఏకధాటిగా భోజనం మానేసి, జుట్టు రేపేసుకుని సిగరెట్లు కాల్చేశాడు!! 'ఏ సినిమాలో ఐడియా అనుసరించి ఆ అమ్మాయితో ఫ్రెండ్‌షిప్' చేద్దామా అనే ఆలోచనలో పడ్డాడు.

'ప్చ్! ఏ ఐడియా కూడా బాగాలేదు... సినిమాలో గనుక ఏ అమ్మాయి వెనకన్నైనా పడితే ఆ అమ్మాయి అంటే హీరోయిన్, 'ఓహో, మన వెనకాల పడినవాడు ఫలానాగదా, మనం సినిమాలో యాక్ట్ చేస్తున్నాంగదా, వాణ్ని లవ్ చెయ్యాలని డైరెక్టర్ చెప్పాడు గదా'....అనుకుని ముందు కోపం నటించి, తర్వాత లవ్ చేసేస్తుంది. కానీ....మరి మన రాజమండ్రీసైడు అమ్మాయిలో....? సినిమాలో లాగా అలా వెనకాల పడితే, "ఛీ....సిగ్గులేదూ...?" అని, 'ఛీ' కొడ్తారు. ఇంక మరి మనమేం చెయ్యాలి చెప్పండి?

అందుకని ఆనంద్ తన మిత్రబృందాన్నంతటినీ సమావేశపరిచాడు దానవాయిపేట గాంధి సర్కిల్లో.

మిత్రబృందంలో ఏకధాటిగా ఆదివారం ప్రొద్దుటి రేడియోలా మాట్లాడే వాళ్ళల్లో మొదటి స్థానం వహించేటందుకు సరిగ్గా సరిపోయేవాడు ఖాన్. పేరుకి సాయిబ్బేగాని ఉర్దూ అంటే అర్థం తెలియని వట్టి అమాయకుడు.

రెండోవాడంటారా ... పేరు నరసింహం. 'సింహం' అంటా రందరూ.

మూడవవాడు శర్మ. పొడుగు ఆరడుగుల చిల్లరుంటుందేమో! స్వంతవూరు బాదంపూడి. అందుకని ఆయన బిరుదు 'మేడిన్ బాదంపూడి.' అవసరమొస్తే తప్ప అతిగా మాటాడడు.

ఇక చిట్టచివరివాడు ప్రభాకరం. అమ్మాయిల ఎడ్రసులూ, ఇళ్ళ పాత, క్రొత్త నెంబర్లూ ఒకటో ఎక్కం మాదిరి గడగడా అప్పజెప్పేవాళ్ళల్లో మొట్ట మొదటివాడు. అసలే తెలుగు మెయిన్ కుర్రాడేమో, అమ్మాయిల్ని చూసేసరికి ఆశుకవిత్వం మొదలెడ్తాడు సాధారణంగా!

ఆనంద్ వ్యక్తిగత కుటుంబ విషయాలంటారా. వాళ్ళమ్మకీ, నాన్నకీ మొదటి కొడుకూ చివరి కొడుకూ కూడా ఆనందే! ఆర్థిక పరిస్థితి అంటారా— ఓ పాతిక మందికిపైగా అమ్మాయిలచేత సరిక్రొత్త రూపాయి నోట్లమీద సంతకాలు పెట్టించి ఆక్షే పెట్టగల తాహతుంది. అందుకే మిత్రబృందమంతా ఆనంద్ మాటకు ఎదురు చెప్పరంటానికి ఇవే కారణాలు అనుకుంటం పొరబాటుగాదు.

'ఏంరా ఆనందూ....అలా నీరసించిపోయావే...' మొదలుపెట్టేడు ఖాన్.

'ఏముంది కనబడ్డ ప్రతి రెండుజళ్ళమ్మాయి పేడ ఫేవరెట్టే అయె! ఇంతకీ ఇప్పుడెవరిమీదికి పోయిందిరా దృష్టి?' అడిగాడు సింహం.

'ఊఁ....చెప్పరా...మళ్ళీ పెద్ద మొహమాటం!....' సాగదీస్తూ అన్నాడు ప్రభాకరం.

'అదేరా....లక్ష్మి' అనేడు ఆనంద్.

'ఏ లక్ష్మిరా....పుట్ట లక్ష్మి?' అడిగేడు ఖాన్.

'కాదురా....ఆ....రాజ్యలక్ష్మి'....

'అంతేనా ఇంకా ఏమైనా ఉందా పేరుకి ముందు?' ఆతృతగా అడిగాడు సింహం.

'ఇం కాస్తుందిరా....'

'ఏంటదీ....ఊఁ, చెప్పరా....!' తొందర చేశాడు సింహం.

'ఒక్కక్షరం మాత్రమే....స్వ!' ఆనంద్ అనేసరికి ఉలిక్కిపడ్డాడు సింహం.

'చంపేశావ్‌రా వెధవా....ఇన్నాళ్ళూ ఖాన్‌గాడికి ఆ అమ్మాయి గురించే చెప్తున్నారా...నీ దృష్టి ఆ అమ్మాయిపైకే వెళ్ళిందా...చచ్చేం! ఇక నీకు నేను రైవల్ అవ్వటం నాకే ముప్పు! సరే....ఏంచేస్తాం.... లైన్‌క్లియర్ చేసేస్తాలే నీకు' హతాశుడైనవాడిలా అన్నాడు సింహం నిస్పృహతో.

'ఊఁ సరేలే....అదలావుంచి అసలు విషయాని కొద్దాం....హలో యంగ్ ఫ్రెండ్స్! మనందరి పతి

స్థితి ఇప్పుడొకలాగుంది....అందరం కూడా మన మన ఫేవరెట్స్‌తో పరిచయం సంపాదించుకునే ప్రయత్నంలో ఉన్నాం....అందుకు మనకు అవకాశాలు ఎక్కడా కల్గటంలేదు....కనుక మనమీ విషయంపై బాగా ఆలోచించి, అసలు అమ్మాయిలపట్ల మనం ఎలా ప్రవర్తించాలి?....మనం వాళ్ళచేత ఎలా ఆకర్షింపబడాలి?....అన్న సమస్యలమీద మన మన అభిప్రాయాల్ని వెలిబుచ్చుదాం....వాటిలో అన్నిటికంటె మంచి అభిప్రాయాన్ని అనుసరించటం ద్వారా మన మన అదృష్టాల్ని తెలుసుకుందాం....ఏమంటారు?' అన్నాడు ఖాన్ అచ్చ తెలుగు ఉపన్యాస ధోరణిలో.

'మనం అమ్మాయిల 'పేవరిటిజమ్' పొందాలంటే మొట్టమొదట వాళ్ళని ఏడిపించటం మానేయాలి. మరి బొత్తిగా మానేశామంటే, వాళ్ళకి మనమంటే ఎవరో అసలు తెలియకపోవచ్చు.... అందుకని తమాషాగా మన పరువు పోకుండా, సభ్యతకి విరుద్ధం కాకుండా వాళ్ళకి నవ్వొచ్చేట్టు మాట్లాడాలి....ఉదాహరణకి చూడండి! మొన్నొకసారి మనసింహంగాడు పీడజనమంది అమ్మాయిలముందు బాగ "స్మైల"య్యిపోయేడు...." అన్నాడు ఖాన్.

'ఏవి(ట్రోయ్ ఆ స్మైలవ్వటం?' కొంచెం ఉత్సాహంగా అడిగాడు ప్రభాకరం.

'మొడు ఓ పాటుంది. జ్ఞాపకముందా? ఆ వరుసలోనే మన సింహం అమ్మాయిల వెనకాల నడుస్తూ, పాడేసరికి ఆ చుట్టుప్రక్కలున్న డజను మందమ్మాయిలూ....అబ్బబ్బ అమాంతం వెనక్కి తిరిగేసి....విరగబడి పొట్ట చెక్కలయ్యేట్టు నవ్వేరనుకో....'

'బాగుంది....కానీ, అసలు సంగతేమిటో చెప్పు!' అన్నాడు' సింహం తను "స్మైల"వ్వటం గురించి జనం చెప్పుకుంటుంటే ఇంకా "స్మైల"య్యిపోతూ.

'ఆ తర్వాత,ఈ పనులు అంటే రోడ్డు కాయటం జడలు లాగటం, వెనకాల్నుంచి వాళ్ళ బొర్లించటం పేర్లు పెట్టి పిలవటం మానేయాలన్నమాట.

'ఒరేయొరేయ్....అలమందలు ఇళ్ళకొచ్చే వేళా, అమ్మాయిలు బాటాలెక్కేవేళా, అబ్బాయిలు రోడ్డు కాసేవేళా ఒక్కటే నవ్వారు....అందుకని మరి రోడ్డు కాయటం మానేస్తే ఎలారా?....' అని అడిగాడు సింహం.

'అయితే నువ్వో పని చెయ్! మాతోంచి విడిపోయి ఒక్కడివే రోడ్డూ, గేదెలూ కాసుకో...వెధవా.. లేకపోతే చెప్పేదేమ్ వినక మధ్యలో ఏమిట్రా నీ బోస్యం?....ఏం, పేర్లు అవీ పెట్టకూడదన్నాను గదూ....అలా అవి బొత్తిగా మానేయనూ కూడదు. ఏ సినిమాతార పేరో తగిలించనూ కూడదు. అయితే ఏం చెయ్యాలి అంటారు, ఓఫలానా 'సూర్యాకాంతం' అనే అమ్మాయి ఉందనుకోండి, ఆ అమ్మాయి మంచి ఎర్రగా, బుర్రగా అందంగా ఉంటుందనుకోండి, అప్పుడా అమ్మాయిపేరుని కొంచెం లేటెస్టు మోడల్‌లో మార్చేయాలి. ఎలాగంటే 'సూర్యాకాంతం'లో మొదటి మూడక్షరాలు కలిపేట్టు 'సురేఖ' అని ఆ అమ్మాయిని పిలిచేమంటే.... ... పొద్దుగంట జస్పైపోయి, ఇంటికెళ్ళిగాదా ఓ అరనిటదాకా మనల్నే తల్చుకుంటుంది...' ఖాన్ అనే

కొత్త పద్ధతి

సరికి ఠర్మ అందుకున్నాడు. 'ఫైన్, వెరీ ఫైన్.... కాని, గురూ! మరి బొత్తిగా పాపాయమ్మా, సుబ్బాయమ్మా అని పేర్లుంటేనో...?'

'ప్చ్! దానికి మనమేం చేస్తాం....ఏదో మన ప్రభాకరంగాడికి 'సుబ్బాయమ్మ' అనే అమ్మాయంటే ఇష్టమయితే!''

ఇంకా ఏదో అంటున్న ఖాన్‌ని ఆపుతూ ప్రభాకరం, 'పోన్లేరా....దైవసహాయం, ఓద్రైవాశీర్వాదం, లాంటిపేర్లకంటె సుబ్బాయమ్మ పేరు వెయ్యిరెట్లు బెమ్మగ్గావుంది!...'అన్నాడు పూర్వం ఖాన్ ఓ క్రిస్టియన్ అమ్మాయి వెనకాల పడటం దృష్టిలో పెట్టుకొని.

'ప్చ్. ఏమిటిరా మనలో మనం ఇలా ఒకళ్ళగుట్లు ఒకళ్ళు బయట పెట్టుకోవటంతప్ప అసలు ప్రయో

> "ఏమోయ్ పోస్టుమన్,
> ఈ వీథిలో రాజగోపాల్ అనే
> ఆయనకు ఏమైనా మని ఆర్డరు
> వచ్చిందా?"
> "ఆ-వచ్చిందండి. 50
> రూపాయలు. మీరేనా ఆరాజ
> గోపాల్?"
> "అబ్బే.మాపక్కింటాయనలే.
> ఆయన నాకు బాకీ ఉన్నాడు.
> నీవెనకాలేవచ్చి వసూలుచేసు
> కుందామని అడిగాను."
> —డి. కోటేశ్వరం (కలకత్తా)

జనమేమీ కన్పడటం లేదు....' మళ్ళీ ఆలోచిస్తూనే అన్నాడు ఆనంద్.

'అయితే ఇదిగోరా....వినండి....మనమెవర్నయినా ఓఅందమైన అమ్మాయిని ప్రేమించామనుకోండి. ఆ అమ్మాయితో మాట్లాడదామనుకుంటున్నామనుకోండి, అప్పుడు ప్రాణికి భోజనం, చదువూ మానేసి సిగరెట్లు కాలుస్తూ కూర్చోకూడదు. అలాగని అమ్మాయింటి చుట్టూ పదేపదే తిరగనూ కూడదు. అయితే ఏం చెయ్యాలి అంటారు, ఆ అమ్మాయింటికి వెళ్ళిపోవాలి...వేరుగా లోపలికెళ్ళిపోవాలి సుమా'....

కొంచెం ఆపిన ఖాన్‌ని పూర్తిగా ఆపుచేసి, 'అమ్మ బాబోయ్! మనకి అవబోయే మామగారు బాణాకర్ర తిప్పుతూ వస్తేరా....' అనుమానం వెలిబుచ్చాడు ప్రభాకరుడు.

'నువ్వూరుకోరా! వాడేదో చెప్తుంటే వినక మధ్యలో అలా 'బ్రేకు'వేస్తావేమిటిరా....' అన్నాడు సింహం.

'ఊ(నా....పూర్తిగా చెప్పిందంతా విని నీడవుట్స్ అడుగు....ఏం....' అని మళ్ళీ ప్రారంభించేడు ఖాన్.

'సరే, అమ్మాయి యింటిలోపలి కెళ్ళేమండీ! ఇప్పుడు మనం వెళ్ళిన సమయాన్నిబట్టి నడుచుకోవాలి. అవేమిటంటారేమో 'కేస్' ఒకటి వెళ్ళగానే ఆ అమ్మాయి యింటి గేటుకిగాని 'కుక్క ఉన్నది జాగ్రత్త' అన్న బోర్డు ఉందో లేదో చూచుకోవాలి. కొంపదీసి కుక్క ఉండి కూడా బోర్డు లేకపోతే....తీరా లోపలి కెళ్ళేమంటే నాన రభసా జరుగుతుంది. ఆ సంగతి తెల్సుకదూ....సరే, ఇక 'కేస్' రెండు: వెళ్ళగానే ఆ అమ్మాయి నాన్నగారుగాని బయటకు వచ్చేరనుకోండి. గబగబా వెనక్కొచ్చేయనూ కూడదు, గడగడా వణికిపోనూ కూడదు....ధైర్యంగా మంచువి, 'ఏమండీ, ఇక్కడ (ఫలానా) రామారావుగారి ఇల్లెక్కడండీ?' అనడిగేయాలి. ఆయన "పాపం, కుర్రాడు! వూరికి క్రొత్తగామోను!" అనుకుని కొంచెం ఆలోచించి, "అబ్బే! ఇక్కడటువంటి వారెవరూ లేరనుకుంటానబ్బాయ్!" అంటారు. పాపం ఆయనకేం తెలుసును అసలు సంగతి! అప్పుడు "పోన్లెండి" అనేసి అమాయకంగా అటూ యిటూ చూస్తూ అక్కడినుంచి వచ్చేయాలి. ఇక కేస్—త్రీ: వెళ్ళగానే అమ్మాయి అమ్మగారే వచ్చేరనుకోండి. అప్పుడు "ఏమండీ ..ఫలానా పాపారావుగారిల్లు ఇదే కదాండీ?" అనడగాలి. ఆవిడ "కాదు నాయనా, ఆపైకిపోయి నాకబు చెయ్" అంటుందా, వెత్తిన రుమాలేసుకుని వచ్చేయాలి. ఇప్పుడు నాలుగవది చాలా ఇంపార్టెంటు, అదేమిటంటే, ఒకవేళ మనం ఇంటిదగ్గరబయలుదేరినప్పటి శకునం చెడ్డదై, ఆ మ్మాయింటికెళ్ళగానే వాళ్ళింట్లో వస్తాదుబ్బే భీమన్నే బయటికొచ్చాడనుకోండి, వెంటనే కాలికి బుద్ధిచెప్పి ఓవారం రోజులదాకా ఆ ఇంటి చుట్టుప్రక్కలకి వెళ్ళటం మానేయాలి....లేదా చాలా ప్రమాదం.'

'ఒరేయ్...ఇంతకీ వెళ్ళగానే అదృష్టంకొద్దీ అమ్మాయేగాని వస్తేరా....' ఇందాకటి ఖాన్ మాటకి నవ్విన నవ్వును ఆపుచేసుకుంటూ అడిగాడు ఆనంద్.

"వాహ్! ఇంకేం, అలాగయితే ఆ అమ్మాయి నిన్ను 'అవ్వా'డేసిందన్నమాటే...జాగ్రత్తగా నాల్గయిదు పళ్ళకంటె ఎక్కువ కన్పడనీయకుండా ఓచిరునవ్వు నవ్వి, 'ఏమండీ....మీ ఇంగ్లీషు నాన్‌డీటైల్డ్ పుస్తకం ఓసారిస్తారూ....' అని ఇంగ్లీషులో అడిగేయాలి. పుస్తకంగాని ఇచ్చిందా, ఇక వాడి రొట్టె నేతిలో పడిందన్నమాటే.'

"ఒరేయ్ నాకో చిన్న అనుమానం వచ్చిందిరా, ఎన్ని కబుర్లు చెప్పినా తీరా అమ్మాయిల ఇళ్ళదగ్గర కెళ్ళేసరికి కాళ్ళు వణికిపోయి, గుండె ఆగిపోయేటంత పని జరుగుతుంది....తప్పదు....అందుకని, ఇంటికెళ్ళేకంటే ముందు అసలా అమ్మాయి దృష్టిలో మన మెటువంటివాళ్ళం, మన మసలు ఇంటికి వెళితే మాట్లాడుతుందా, అసలు మనల్ని ఓ చూపైనా చూస్తుందా లేదా అన్న సంగతి తెల్సుకోవటం అవసరం....' సందేహాన్ని వెలిబుచ్చుతూ అడిగాడు ప్రభాకరుడు.

'అయితే నువ్వోపని చెయ్యరా....నీ అరవై ఒకటవ సంవత్సరం మొదలు సైకిల్ లేదూ, ఏఅరవై వకటి అంటావేమో(వద్దే నిమిదివందల అరవై వకటి) దానికో స్పెషల్ మోడల్ 'బెల్' వెయ్యించు, ఆ ఇంటివేపు వెళ్ళినప్పుడల్లా దాన్ని వాయించు...ఆ 'బెల్' విన్నప్పుడల్లా ఒకవేళ ఆ అమ్మాయిగాని లోపల్నుంచి బయటకువస్తుందనుకో... ఇంకేం...నువ్వంటే ఇష్టమేనన్నమాట.....ఖర్మంజాలక బయటఉండేదల్లా తలుపులు తపీమనివేసి లోపలికిపోయిందనుకో.... అంటే అర్థం?'

'ఛీకొట్టిందన్నమాట!' తకీమని పూర్తిచేశాడు సింహం.

'సరే అన్నీ బాగానే వున్నాయ్ మరి.. .ఎప్పటినుంచి ప్రారంభించటం?' అడిగాడు ఆనంద్.

'తంగారేమిట్రా...నేను మాత్రం మీకు సలహాలిచ్చానుగాని, చచ్చినా అమ్మాయిలింటికి వెళ్ళన్రా....'' ఖాన్ అన్నాడు.

''నేనూ అంతేరోయ్—మనవన్నీ చెప్పే రకాలే.... తీరా చెయ్యమంటే. అబ్బే'' తన అధైర్యాన్ని కూడా వ్యక్తపరిచాడు సింహం.

'నిజమేరా...మనకి ఆపాటిధైర్యం లేదు . అందుకని మనమెవ్వరం వెళ్ళద్దుగాని ఆనంద్‌ని ఆ అమ్మాయ్ ఇంటికి పంపుదాం... ఊఁ ఒకవేళ 'సక్సెస్' అయితే తర్వాత మనం తంటాలు పడదాం..ఏం? ప్రభాకరం సూచించాడు..

'ఏంరా ఆనంద్, ఏమంటావ్?' అడిగాడు శర్మ. 'వాడు అంటానికేముంది?....రెడీ అంటాడు' అన్నాడు సింహం.

'అయినా కొంచెం భయం వేస్తుందిరా'...నసిగాడు ఆనంద్.

''ఛాఛా . ఆడపిల్ల యింటికి వెళ్ళటానికే భయపడేవాడివి, రేప్పొద్దుట అత్తారింటికెలా వెడతావురా?... ఏమైనాసరే....నువ్వు వెళ్ళితీరాల్సిందే.... లేదా ఇంక ఈ ప్రేమా గీమా కట్టిపెట్టేయ్యాలి... ఏదో ఒకటి తేల్చేసుకో! ఏమంటావ్?' ఆనంద్‌ని ఉత్సాహపరుస్తూ అన్నాడు ఖాన్.

''ప్చ్! కానీ....'

'అబ్బెబ్బే... ఇంకవేమీ కుదరవ్, చెప్పు, ఎప్పుడెళ్తానంటావ్? మన శర్మగాడిచేత ముహూర్తం పెట్టిస్తా....' శర్మవైపు చూస్తూ అన్నాడు ఖాన్.

'అదిరా, ఎల్లుండి ఆదివారంకదూ....సరిగ్గా ఎల్లుండి సాయంత్రం అయిదుగంటల మూడు నిమిషాల ఏడు సెకన్లకి ఆనందు, ఆ అమ్మాయి గృహప్రవేశం చెయ్యాలి. ..అంతే!' అన్నాడు శర్మ పెద్ద జ్యోతిష్కుడిలా.

'రైట్, అంతేరా.... ఇంక దీనికేం వెనుకంజ వెయ్యకూడదు ...ఎల్లుండితో ఏదో ఒకటి తేలిపోవాలి....ఊఁ సరేనా....ఇక లేవండి...ఇళ్ళకి పోదాం..' అంటూ లేచాడు ఖాన్.

టాటా లు చెప్పుకొని తమ తమ ఇళ్ళవైపు బయల్దేరారు మిత్రబృందంలోని మిత్రులు.

* * *

ఆదివారంనాడు .... అనుకున్న ప్రకారం సాయంత్రం నాలుగున్నరకల్లా మిత్రబృందమంతా గాంధీపార్కు దగ్గర కలుసుకుని 'ప్రకాశ్ నగర్' వైపు బయల్దేరింది...

'ఒరేయ్ ఆనందూ... ఇంటి దగ్గర బయల్దేరినప్పుడెవరెదురొచ్చార్రా?' అడిగాడు శర్మ.

'ఆవేం జ్ఞాపకం లేవురా..రాత్రంతా భయం భయంగా గడిచిపోయింది.....ఈ సంగతి జ్ఞాపకం వచ్చేసరికి ...'

''పోనీ....నే చెప్పినట్లు ఆంజనేయస్వామిని తల్చుకోలేకపోయావా....' అన్నాడు ఖాన్.

ఇలా అనేక రకాలుగా మాట్లాడుకుంటూ 'స్వరాజ్యలక్ష్మి' వాళ్ళ ఇంటిదగ్గర ఆగారు...ఆనంద్‌ని గృహప్రవేశం చేయించటానికి.

'ఒరేయ్ ఆనందూ ..ఇంకేమీ భయపడకురా.... వెళ్ళు....వెళ్ళేసి ధైర్యంగా పిలిచేయ్....మన సలహా జ్ఞాపకమున్నదిగదూ...జాగ్రత్త మరి''....విష్ యూ గుడ్‌లక్''.... ప్రోత్సహించి పంపేడు ఆనంద్‌ని ఖాన్.

అడగులో అడుగు వేసుకుంటూ, లోపలే కొంచెం వణికిపోతూ, లేని ధైర్యం తెచ్చుకుని ఆనంద్, స్వరాజ్యలక్ష్మి ఇంటి దగ్గరికి వెళ్ళాడు. గుండె దడదడలాడుతుంది ..'తిద్దామా,వద్దా' అనుకుంటూ, 'కుక్కఉన్నది జాగ్రత్త' బోర్డుకోసం చూశాడు...'అబ్బే, ఎక్కడా లేదు....సగం బ్రతికేం' అనుకుంటూ గేటుతీసి లోపలి కెళ్ళాడు.

గ్రౌండ్‌లో ప్రక్కగా గోడవారని ఓమూలకి ఒక పాత పల్లకారూ, కుర్చీలు వగైరా....మధ్యన పోర్టికో.... పూలకుండీలు..ఇవన్నీ దాటుకుంటూ వరండాదాకావచ్చి ఓనిమిషం ఆగాడు....వణుకు....దడ ఎదురుగా కాలింగ్ బెల్ స్విచ్....మెల్లగా నొక్కాడో లేదో 'భౌభౌ' మన్న అరుపు వినపడటం, 'ఏయ్ సీజర్....' అని అరుస్తూ ఓ చిన్న కుర్రాడు బయటకు రావటం ఒక్కసారిగా జరిగిపోయినయ్. .. ఉలిక్కిపడిన ఆనంద్ తమాయించుకున్నాడు...

'ఎవరు కావాలండీ....' అమాయకంగా అడిగాడు కుర్రాడు. ఆనంద్ బుర్ర పని చేయటం మానేసింది.... ఓనిమిషం వరకూ. 'అరే...మన చర్చలలో అమ్మాయి తమ్ముడులాంటివాడొస్తే ఏం చెయ్యాలో ఆలోచించలేదే...' అని లోపలే అనుకున్నాడు... 'మరి...మరి' అంటూ నసిగేడు. 'ఆఁ' కుర్రాడేగదా...దబాయించేద్దాం, అంతగా అవసరమొస్తే....' అనుకుని మనస్సుని స్థిమితం చేసుకుని ఏదో అందామనుకునేంతలో మళ్ళీ ఆ కుర్రాడే అడిగేడు.... 'ఎవరు కావాలండీ?' అని.


'మీ అక్కయ్య !' అనేద్దామనుకుని మళ్ళీ భయపడిపోయి....' ఈ యింట్లో కాలేజీలో చదువుతున్న వాళ్ళెవరైనా ఉన్నారా అబ్బాయ్?' ఒక్క క్షణంలో తట్టిన ఊహకు తనని తనే అభినందించుకుంటూ అడిగేడు ఆనంద్.

'మా అక్కయ్యావాళ్ళూ ఉన్నారండీ...కానీ వాళ్ళందరూ సినిమా కెళ్ళిపోయారండీ....నేనూ మాబామ్మా ఉన్నాం ఇంట్లో...' పాపం! కుర్రాడికేం తెలుసు అసలు సంగతి! అమాయకంగా జవాబిచ్చేడు.

'సరే అయితే ఓ పని చేస్తావా అబ్బాయ్?....



ఈ వర్తక ప్రముఖుడు
మూలవ్యాధితో
మిక్కిలి బాధపడి
కోపముతో
దుఃఖించుచుండెను.
హెడంజా
ఆయనకు
పూర్తినివారణ
నొసగెను



ఈ గుర్తుగలదే నిజమైనది

హెడంజా మూలశంకను,
నెత్తురు వడుటను, చర్మపు పగుళ్లను
వెంటనే దిరమైన నివారణ కలిగించును.
నొప్పి దురదలను రోగాల్ని మంటను
మెల్లముగా నివారణ చేయును.

హెడంజాలో తిమ్మిరెక్కనట్లు చేయగల మందు లేవి లేవు. మరియు వస్త్రములను ఖరాబుచేయదు.

ఆ!.... అన్నట్టు నీ పేరేమిటన్నావ్...?'

"నాపేరాండీ ..నా అస్సలు పేర్సు వీర వెంకట జగన్మోహనరావు మా అమ్మావాళ్ళు నన్ను ముద్దుకి 'గాంధీ' అని పిలుస్తారండి....'

'కొంపదీసి అసలు గాంధీగారి గుణాలే వీడిలో కూడా ఉన్నాయేమిటి' అని మనసులోనే అనుకుని, 'అయితే ఇదిగో గాంధీ మహాత్ముడూ,.... ఓపని

కొత్త పద్ధతి

చేసిపెడ్తావా....?' అడిగాడు ఆనంద్ కుర్రాడేగదా అనే ధైర్యంతో.

'గాంధీ మహాత్ముడూ!'... అన్నందుకు కొంచెం కోపమొచ్చిందిలావుందా అబ్బాయికి...."మీరలా పిలిస్తే నే నసలేపనీ చెయ్యను ." అన్నాడు బుంగ మూతి పెట్టి

'సరేలే ఇంకసలలా పిలవనుగా అయితేచూడు వీరవెంకట జగన్మోహనరావూ! ఓకాగితం కలం ఇస్తావా?'

వెంటనే ప్రక్కగదిలోంచి తీసుకువచ్చి ఇచ్చాడు.



అనంద్ గబగబా రాసేడు కాగితాన్ని గోడకాన్చి—' "డియర్ ఫ్రెండ్ మీ ఇంగ్లీష్ నాన్‌డిటైల్డ్ టెక్స్ట్‌కోసం మీ ఇంటికి వచ్చాను. కానీ, లేకపోవటంవల్ల ఈ కాగితం మీ తమ్ముడి ద్వారా మీ కందజేస్తున్నాను వేరుగా భావించరని తలుస్తాను. రేపు ఇదే సమయానికి ఆ పుస్తకంకోసం వస్తాను. ..తప్పక ఇస్తారని ఆశిస్తున్నాను... ఇట్లు మీ స్నేహితుడు—ఆనంద్''

'ఇదిగో చూడు గాంధీ .. ఈ చీటిని మీ అక్కయ్యకిచ్చేయ్ ఏం....'మెల్లగా అన్నాడు.

'సరేనండి... ఇంతకీ మీ రెవరూ?' అడిగాడు కుర్రాడు

'అందులో అన్నీ రాసేన్లే తప్పకుండా ఇచ్చేయ్... టాటా. .' అంటూ 'టక్‌టక్' మని నడుచుకుంటూ బయటకొచ్చేశాడు అనంద్, ఎవరెస్ట్ ఎక్కిన టెన్సింగ్‌లా సంతోషపడుతూ.

* * *

'ఏంరోయ్ గురూ! పావుగంటదాకా లోపలే ఉన్నావ్! చేతులో చూస్తే పుస్తకంలేదు ..అసలేమయ్యిందేమిటోయ్?' ఆత్రుతగా అడిగాడు ఖాన్.

'అవ్వటానికేం ఉందిరా. మహా బాగానే అయ్యింది. చూడు వెళ్ళగానే మనమనుకున్నట్లు కుక్క 'భౌభౌ' మంటం, వెంటనే ఓ 'గాంధీ' అనే పేరుగల కుర్రాడు రావటం, వాణ్ణి నేను మంచి చేసుకుంటం....'

'ఆదే....అంటే భేషుగ్గా కాకాపట్టేవన్నమాట కాబోయే బావమరదిని ...' ప్రభాకరం నవ్వుతూ అన్నాడు

'ఆఁ ఆఁ .అదే అనుకో. .తీరా ఆ 'గాంధీ'గారొచ్చి, వాళ్ళక్కయ్యావాళ్ళు సినిమాకెళ్ళిపోయారనీ, తనూ వాళ్ళబామ్మ మాత్రం ఉన్నామనీ....' ఇంకా తను ఉత్తరం ఇవ్వటం....అన్నీ పూసగ్రుచ్చినట్లు వివరించాడు ఆనంద్ మిత్రబృందానికి....

అంతా విన్న తర్వాత అనుమానంగా అన్నాడు సింహం—'ఒరేయ్ కొంపదీసి మీ 'గాంధీ'గాని, 'ముదర బుడుగు మార్కు కుర్రాడు' కాదుకదా! ఎందుకంటే ఆ ప్రేమ చీటీని తిన్నగా తీసికెళ్ళి వాళ్ళ నాన్నకిగాని, అమ్మకిగాని అందజేస్తాడేమో...'

'అయినా అందులో తప్పేమీ రాయలేదుగా.... అయినా అదేం జరుగదులే .కుర్రాడు మహా మంచివాడనుకో....' ఆనందంగా అన్నాడు ఆనంద్.

'ఇంతకీ అసలు అమ్మాయి కన్పడలేదను!...' అన్నాడు శర్మ.

'ఇంక ఆ'టాపిక్' మార్చేయండిరా....రారా శర్మా ! . రేపు ఇంకో మంచి ముహూర్తం పెట్టు.. వర్జ్యం అదీ లేకుండా చూడు సుమా!' అంటూ అక్కడినుంచి మిత్రబృందాన్ని కదిపేడు ఖాన్.

* * *

"హల్లో ఆనంద్.. మీరా !" మర్నాడు సాయంత్రం తనింటికి వచ్చిన ఆనంద్‌ని పలుకరించింది స్వరాజ్యలక్ష్మి.

'నిజమే! స్వరాజ్యలక్ష్మే!!....అరె, వెళ్ళగానే అలా పలుకరిస్తుందని కలలో కూడా అనుకోలేదే!.... అంత చనువుగా మాట్లాడుతుందని ఎనాడూ తలంచలేదే....కొంపదీసి, ఇలా పలకరించటానికి వెనుక ఏమైనా ఉన్నదేమో... ఛఛా. మొన్ననోరోజు కాలేజీలో తన వైపుచూసి చిరునవ్వు నవ్విందిగా! .. అందుకని అలాంటివేమీ ఉండవ్వులే....' అనుకుంటూ కళ్ళప్పగించి చూస్తూ అలాగే నిలబడిపోయాడు ఆనంద్.

'అరె ..అలా నుంచుండిపోయారేమిటండీ.. రండి లోపలికొచ్చి కూర్చోండి .' అతి సహజంగా అంటున్న ఆమె మాటలు విన్న ఆనంద్‌కి స్వర్గసీమలో విహరించినట్లయింది. అడుగులో అడుగు వేసుకుంటూ, వరండాకి ఆనుకునిఉన్న గది దగ్గర కెళ్ళి ఒక్కసారి విస్తుపోయాడు ఆనంద్!.... 'అమ్మబాబోయ్.. .!! అనుకున్నట్లు ఇదేదో నిజంగా గూడుపురాణీయేగామోను....'—గదిలో కూర్చున్న ప్రియంవద, సరోజిని, సూర్యకాంతం, ఇందిర, పద్మ, లలితలను చూచేసరికి మతిపోయినట్లయింది ఆనంద్‌కి!

మాట్లాడకుండా కూర్చుని ముసిముసి నవ్వులు నవ్వుకుంటున్న వాళ్ళనిచూసి ఒక్కసారి వెనక్కి పరిగెత్తిపారిపోదామనుకున్నాడు ఆనంద్.

'ఫర్వాలేదు రండి....ఇలా కూర్చోండి....' సోఫా చూపెడుతూ ఆహ్వానించింది స్వరాజ్యలక్ష్మి ఆనంద్‌ని.

కాళ్ళు గడగడా వణుకుతుంటే, గుండె దడదడా కొట్టుకుంటుంటే ఆనంద్ అనుమానంగా మిగిలిన అమ్మాయిలవైపు చూస్తూ అప్రయత్నంగా కూర్చుండిపోయాడు.

'మాకు పరిచయం చెయ్యవేమిటే మీ ఫ్రెండ్‌ని....' స్వరాజ్యలక్ష్మిని అడిగింది ప్రియంవద.

'ఆ ! అయామ్ సారీ.... చూడండి ఈయన మా క్లాస్‌మేట్.. .పేరు ఆనంద్....అన్నట్టు మీరీ వారం పత్రికలో 'ముగ్గురమ్మాయిలు' అనే కథ చదివారనుకుంటాను .చూడండి ..ఆ కథ వ్రాసినాయన ఈయనే .' పరిచయం చేసింది స్వరాజ్యలక్ష్మి.

'నమస్తే....' అంటూ కొంచెం కదలబోయిన ఆనంద్‌నిచూసి అమ్మాయిలందరూ కిలకిలమన్నారు.

ఆనంద్ విస్తుబోయాడు... 'ఇదేమిటి! ఇంత వరకూ తనెప్పుడూ 'కథ' అంటూ వ్రాసి ఎరుగడే! మరి తనను గురించి ఇలా కోసేస్తుందేమిటి? ఏమో తనమీదున్న ఇష్టం చెప్పున, తనని మిగతా అమ్మాయిలముందు షైన్ చేద్దామనిగామోసు అలా అంటుంది....మరి ..తనసలా కథని చదవనే లేదే....తన పేరుగల వాళ్ళింకొకళ్ళెవరైనా వ్రాశారేమో....కొంపదీసి తననేడిపించటానికి వీళ్ళు ఎత్తువెయ్యటం లేదుగదా...' అనుకుంటూ సతమతమైపోతున్న ఆనంద్‌తో, అంతవరకూ ఏమీ తెలియనట్లు నిశ్శబ్దంగా గోల చేస్తున్న అమ్మాయిలు ఒక్కొక్కరూ మొదలుపెట్టారు.

ప్రియంవద 'మిస్టర్ ఆనంద్! మీ కథ చాలా చాలా బావుంది ..ఇంకా అటువంటి కథలు వ్రాస్తారని ఆశిస్తున్నాను' అని చిన్నగా నవ్వుతూ కూర్చుంది.

వెంటనే ఇందిరలేచి—'నాకు తెలుసు' అనటీయన్ని చూడగానే అనుకున్నాను. పత్రికకి కథలు రాసే ఆయనని ...మిమ్మల్ని కలుసుకొనగలిగినందుకు చాలా సంతోషంగా ఉంది!' అటూ ఇటూ బుర్ర తిప్పుతూ అన్నది.

'మీ వంటి యువరచయితని ప్రోత్సహించి, ఇంకా ముందుకు తీసుకురావాలని ప్రార్థిస్తూ...



నారసింహ లేహ్యం

బంగారుతో చేరినది మేహము, శక్యాత, నిస్సత్తువ వగైరా హరించి బలము శక్తివృద్ధికల్గించును. 20 డబ్బి రు.3-8-0. పోస్టేజి రు.1-1-0

పి. సి. పి. అండ్ కంపెనీ ఆయుర్వేద భవనం. పెరిదేపి (PO) నెల్లూరుజిల్లా.

మీరు చదవతగ్గవి

జీవిత రహస్యాలు: మీ దాంపత్య సుఖాభివృద్ధికి అనేక గొప్ప రహస్యాలు గల పుస్తకం వెల రూ. 3-50.

యువతి: యువతులను గురించి మీ రెప్పుడు కనివిని ఎరుగని అనేకవుత్సాహాల విషయాలమయం. వెల రూ. 3-50

సంతానం: దాంపత్య సుఖా లనుభవించు మాకూడ, గర్భనిరోధానికి 60 నవీన మార్గాలు. వెల రూ. 3-50.

దేశసేవ ప్రచురణలు

ఏలూరు,ఆంధ్రపత్రిక ఆస్టేషను ఖరీదుకే వి.పి. ద్వారా మీయింటికి పంపబడును.

కాశ్మీర్ శాల్వ రు. 6/-లకే



ఆకర్షణీయమైన పెద్దసైజు కాశ్మీర శాల్వమీరు కోరే రకం, రంగులో రు.6 కే పొందండి. పోస్టేజి రు. 1.50 అదనం. రు.2 శాల్వలు రు. 12. పోస్టేజి ఉచితం. 4 శాల్వలు రు. 20. పోస్టేజి ఉచితం.

HIND SHAWL HOUSE

(APW) Urdu Bazar, Delhi-6.

Tel: SOUND Phone No 120.

స్త్రీలపాలిటి కామధేనువు

"డిస్మెక్యూర్"

(రిజిష్టర్డు)

(ఋతుశూలహారి)


వేలకొలది స్త్రీలు "డిస్మెక్యూర్" వాడి గంటునొప్పి బాధనుండి నివారింపబడిరి. గంటునొప్పి బాధను గ్యారంటీగా పోగొట్టును. వెల రు. 4-0-0

డాక్టర్ సి.మల్లిక్స్ ఫార్మసీ

విశాఖపట్నం

డిస్ట్రిబ్యూటర్సు:

వైజాగ్ రేడియో కో., విశాఖపట్నం-1.



వారు
నవ్వుతూ
వుండేందుకు
ఇవ్వండి

Nutrine
మిఠాయిలు

న్యూట్రైన్ కన్‌ఫెక్షనరీ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,
చిత్తూరు, ఆంధ్రప్రదేశ్

NC-59

లిల్లీస్
బార్లీ బిస్కెటు
దాని రుచివలన
పరిచితమైనది



IS:1011

ఎల్లప్పుడు తాజాగా నాజ్యముగా ఉండును.
లిల్లీ బిస్కెట్ కంపెనీ (ప్రైవేట్) లిమిటెడ్, కలకత్తా-4.

మద్రాసు, కేరళ & మైసూరులకు డిస్ట్రిబ్యూటర్లు:
మెసర్సు ఇ. అథెర్టన్ & కంపెనీ (ప్రైవేట్) లిమిటెడ్,
11/12, జాఫర్ సిరంగ్ స్ట్రీటు, మద్రాసు-1.

ఆంధ్రకు డిస్ట్రిబ్యూటర్లు:
మెసర్సు ట్రేడు ప్రమోటింగ్ కార్పొరేషన్,
పి. ఒ. బకింగ్ హాం పేట, విజయవాడ-2.

ఇదిగో ఈరోజే పత్రికవారికి లెటరు వ్రాసివడేస్తా.... ఆనంద్ మీ సాహిత్యసేవకు మా వందనములు' అన్నది లలిత.

'ఇదే విధంగా సాహిత్యసేవ చేస్తూ.. ఆంధ్ర పాఠకలోకానికి అమూల్యమైన రచనలందజేస్తూ, ఆంధ్రుల అభిమాన రచయితగా రూపొందాలని కోరుతున్నానండీ మిస్టర్ ఆనంద్'

'ముగ్గురమ్మాయిలు అనే కథ చదివాక వ్రాసిన వారు నా అభిమాన రచయిత అయిపోయారంటే నమ్మండి.. .అంటే మీ రన్నమాట మిస్టర్ ఆనంద్.'

'ప్రస్తుతకాలపు కాలేజీ విద్యార్థుల, విద్యార్థినుల మనోప్రవృత్తులనూ, ఆశయాలనూ ఆహ్లాదకరంగా, యధారీతిని సృష్టించిన మీకు మా శుభాకాంక్షలు....'

వరుసగా మిగిలిన ముగ్గురూ గడగడలాడేరు.... నోట మాటరాలేదు ఆనంద్‌కి. అమ్మాయిలందరూ 'హిహ్హిహ్హి...' అంటూ నవ్వుతున్నారు....

న్యాయంగా నిజమైన రచయితగానైతే ఉబ్బి తబ్బిబ్బయిపోవాలి.... అమ్మాయిల పొగడ్తలవందుకే లేక! కానీ, ఆనంద్ ఆయాసంతో ఉక్కిరిబిక్కిరై పోయాడు....కళ్ళమ్మట రావల్సిన నీళ్ళ ముక్కు దాకావచ్చి ఆగిపోయినయ్ — అతి బలవంతంగా! స్వరాజ్యలక్ష్మి పెద్ద అరిందాలాగ నవ్వుతోంది. పీ జడ ముందుకేసుకుని...అమ్మాయిలందరూ తన వైపే చూస్తూ, ఎవరిష్టమొచ్చినట్లు వాళ్ళు గుస గుస లాడుతూ నవ్వుకుంటున్నారు....

"ఇప్పుడు తనేం చెయ్యాలి? అసలా కథ వ్రాసింది నేను కాదు మొర్రో అంటే నమ్ముతారా? పోనీ వివనైనా వింటారా?....చచ్చినా వినరు.....పైగా వీళ్ళందరూ ఇక్కడెలా సమావేశమయ్యారు చెప్మా?....అసలు ఆ ఖాన్‌గాణ్ణి అనాలి!....అమ్మాయిలింటికి వెళ్ళటానికి వాడికి దమ్ములేవ్వుటగాని, నన్ను ఉసిగొల్పి పంపించాడు.... ప్చ్, ఏం చెయ్యాలిప్పుడూ? బయట పడేపోవటంరా దేముడా ...తండ్రీ....ఇంకెప్పుడూ, ఇలా అమ్మాయిలింటికి వెళ్ళను భగవంతుడా! ఈసారి ఎలాగో రక్షించి బయటపడేయ్...." లోపలే వెయ్యి దేముళ్ళకి మొక్కుకున్నాడు.

వాళ్ళల్లో వాళ్ళు మాట్లాడుకుంటం కొంచెం తగ్గించిన తర్వాత ప్రియంవద మొదలుపెట్టింది— 'ఓ! .ఇంతకీ ఆ కథ రాసిన ఈ ఆనంద్‌గారి అసలు పేరు 'పరమానంద'మన్నమాట. అదేమిటండీ పరమానందంగారూ....మీ పేరు బొత్తిగా మార్చేసుకున్నారు.....మరి '

ఇక వూరుకుంటే లాభంలేదనుకున్నాడు. ఎలాగో ధైర్యం తెచ్చుకుని, 'ఏమండీ....ఇంతవరకూ నేనెప్పుడూ....అసలు....కథలంటూ వ్రాసిన పాపాన్న పోలేదే....ఆ 'పరమానందం' ఎవరో పరమాత్ముని కెరుక! ఇంతకీ నేనిక్కడికి వచ్చింది....' నూతిలోంచి వస్తున్నట్టుంది ఆనంద్ కంఠం.

'అవునవును....మాటల సందట్లో మరచిపోయా సనలు సంగతి...మీరొచ్చింది ఇంగ్లీష్ నాన్‌డీటెయిల్డ్ టెక్స్ట్ కోసంగదూ....' ఏం తెలియనట్టన్నది స్వరాజ్యలక్ష్మి.

'ఆఁఆఁ....అవునండీ.....' అన్నాడు 'బతికించిందిరా బాబూ, ఆ టాపిక్ మార్చి' అనుకుంటూ,

కొత్త పద్ధతి

'అయితే మిస్టర్ ఆనంద్...మీరిప్పుడు మూడో సంవత్సరం కదూ ?....' ప్రశ్నించింది లలిత.

'నేనేనంటారేమిటి .... స్వరాజ్యలక్ష్మి, సరోజినీ కూడా థర్డియరే గదండీ....' ధైర్యంగా అన్నాడు.

వెంటనే అందుకున్నది ఇందిర,— 'అయితే ఆనందుగారూ...మీ కిప్పుడీ ఇంగ్లీషు నాండీటైల్డ్ టెక్స్ట్ ఎందుకో కొంచెం చెప్తారూ....?' వెటకారం ఉట్టిపడిందా మాటల్లో.

'ఏం అలా అంటున్నారు? మామూలుగా చదువుకునేందుకూ....' కంగారుగా అన్నాడు ఆనంద్.

'అయితే మీరు లేంగ్వేజెస్ పరీక్షలో ఓసారి దండయాత్ర చేసేరన్నమాట .... ఊఁ? ఏమంటారు?' అడిగింది ప్రియంవద.

అప్పటికిగాని గుర్తుకి రాలేదు ఆనంద్‌కి, తనకూ 'లేంగ్వేజెస్' పరీక్షకూ సంబంధం వదిలిపోయిందని.


'అలే అలాగంటావేమిటే? మా కాలేజీ మొత్తం మీద వచ్చిన రెండు క్లాసుల్లోనూ, ఈయన దొకటి...'నిజమే చెప్పింది స్వరాజ్యలక్ష్మి. కానీ, ఆ నిజమే ఇప్పుడు తన పరువుతీసేసింది.

'మరయితే టెక్స్ట్ ఎందుకంటావమ్మా?' స్వరాజ్యలక్ష్మి నుద్దేశించి, వెటకారంగా ఆనంద్ వైపు చూస్తూ అన్నది సరోజిని.

'చచ్చినంత పనైందిరా భగవంతుడా! వెధవ ఖాన్‌గాడు...ఇంగ్లీష్ నాండీటైల్డ్ పుస్తకమిమ్మని అడగమనేసరికి పుసుక్కున అదిమ్మనమన్నాను.... ఇప్పుడెలా...ఇది మరీ ఇరకాటంలో పడిందే....' వెలవెలబోయింది ఆనంద్ ముఖం. కత్తివాటుకి నెత్తురుచుక్కలేదు....

ఏదో సర్దిచెప్పుదామనుకుని నోరు తెరిచేంతలో స్వరాజ్యలక్ష్మి అందుకుని, "ఏమండోయ్ ఆనందం గారూ! ఇక మీరేం చెప్పినా చచ్చినా నమ్మం....మీ అభిప్రాయాలూ, "ప్లానులూ"..వెర్రిమొర్రి "ఐడియాలు"....మాకు బాగా తెలుసునుమండీ...ఇక ముందెప్పుడూ ఇలాంటి వెర్రివెర్రి వేషాలేసి, అమ్మాయిల వెనుక పడి, అమ్మాయిల పిచ్చిలో పడి చదువు పాడుచేసుకోకండి! ఎలాగో అమ్మాయిల ఇంటికి వెళ్లేదాకానే మీ "ప్లాన్లు" పని చేస్తవి సుమండీ... ఆపైన పరిస్థితిని చక్కబెట్టడానికి మేము "ప్లాన్లు" వేస్తామన్నమాట మాత్రం మీ బుర్రకు తట్టలేదు, అందుకు చాలా విచారిస్తున్నాం....ఇప్పటికైనా మించిపోయిందేమీలేదు....స్నేహితురాలిగానే మీకు సలహా యిస్తున్నాను....'గబగబా దులిపేస్తూ అనేసరికి అమ్మాయిలందరూ గొల్లుమని నవ్వేరు, చప్పట్లు కొడుతూ....

కవులు వర్ణిస్తారు—అమ్మాయిలు నవ్వుతుంటే ఆకాశంలో విహరిస్తున్నట్లుంటుందనీ....అమృతపానం చేస్తున్నట్లుంటుందనీ...కానీ ప్రస్తుతం తనకి?....నవ్వుతూన్న వాళ్ళని చూస్తుంటే వంటి మీద పాములూ, తేళ్ళూ, జెర్రులూ మొదలైన పురుగులూ పిశాచాలూ ప్రాకుతున్నట్లుంది.



'మొద్దునిద్రపోయే మా వారిని లేపేందుకు అలారం గడియారం ఉందా? మరి నా నిద్ర పాడవకుండానూ ఉండాలి!'

—చిత్రకారుడు: ఎగ్గోని శ్యామసుందర్ (గుత్తి)

'పోన్లేవే...న్యాయంగా ఇంటికి వచ్చిన వారిని ఇలా హింసించటం ప్చ్! చాలా పాపం....ఏదో తెలియక వచ్చేర్లే ఆనంద్‌గారు, సిగ్గుమాలిన పని చేసి బయటకు....జాగ్రత్తగా దింపెట్టరా....!' వంకర్లుపోతూ అన్నది ప్రియంవద.

కొరికిమింగేద్దామన్నంత కోపమొచ్చింది ఆనంద్‌కి ప్రియంవదమీద. కానీ....తనేం చెయ్యగలడు?.... వాళ్ళు మూడ్డే అరడజను మందికిపైగా ఉన్నారాయె! తనూ....? ఒక్కడే ఒక్కడు!


'రండి .... ఆనంద్‌గారూ! మళ్ళీ మా తమ్ముడు కుక్క వొదిలాడంటే అనవసరంగా చాలా రభస జరుగుతుంది....నేదిబెట్టాగా....వెళుదాం...' అంటూంది స్వరాజ్యలక్ష్మి.

ప్రస్తుతం కేమ్పల్లితో లేచు ఆనంద్. కాని చచ్చినట్లు లేవాల్సిందేగా...తనవ్వుతంతా లేచాడు మెల్లగా....

అందరూ గొల్లున కొట్టి కొట్టుకుంటున్నట్టు నవ్వుకుంటున్నారు...

వరండాలోకి వచ్చాడు....'గొప్పగా పోయేప గురువుల్లు....ఏదీ...చెయ్యిలా పరిచేయ్' చేసిన గొప్ప

(61-వ పేజీ చూడండి)



"నల్లని మేఘ శకలాలను పోలిన ఆ కురులు—రెండు దేశాలమధ్య సరిహద్దులా పాపిడి—ఉండీ, లేనట్టుండే ఆ నడుము...దివ్యశిల్పమా...మదీయ కల్పనా..."

విష్ణుకుమార్ నోటివెంబడి మాటలుగా రాలిన ఆలోచనలు అవి.

"తన విమర్శలను వ్యతిరేకించేవారిని నాన్నగారు..." అని వసుంధర అనుమానం.

వేరొకచోట—

"ఆ టీచరమ్మ మొహాన్నెప్పుడు చూస్తారేం?" వెంకట నరసమ్మ ప్రశ్న.

"నీకింకా ఆడగుణం పోలేదే నరసూ!" నెరసిన మీసాల క్రింద నవ్వుతో హరనాథం సమాధానం.

కాని అయ్యగారి రాతపాతం కథ?

మరోచోట—

"అయితే రేపుదా మనంకలిసి మావూరు వెళ్ళి అక్కడ ఆస్తినంతా డబ్బుగా మార్చివేసి మీ ఊరికి వచ్చేస్తాము—"

"మరి మీ తెలుగుకూడా మార్చివేయాలి?"

"వేదా! నువ్వదామార్చుమీ!" పళనిస్వామి ప్రార్థన.

"ఆయితే ఇవన్నమాట తల్లిబాణాలు!" అని ముప్పై ఎనిమిదేళ్ళ ముత్తైదువ వెంకట నరసమ్మ కాళ్ళు జాపుకుని పెద్ద ట్రంకుమీద కూర్చుంటుండగా—

ఆమె కుమార్తె—ఇరవై ఏళ్ళ మెరుపుతీగ వసుంధర—అప్పుడే స్టేషన్ విడిచి వెళ్తున్న పాసింజర్ బండి వైపు చూస్తుండగా—

వసుంధరకు కాబోయే మొగుడికి, బావమరిది కాబోయే చిరంజీవి (పెండ్లికొడుకు) త్రయంబకం ఫ్లాట్ ఫారంమీది చిరంజీవు వైపు చూస్తూ, తాళాలం అనుకునే వొంగ కార్పెట్లూండగా—

"'క్యాదేరా'—'గాడిదా'—'మారేలే'—వంటి కాలభాషిస్తాలు ఎడాపెడా విసురుతూ, మాట ఒకడూ, ముష్టి ఇంకోడూ, చిన్న ట్రంకును ఇద్దరుగా కూలీలు లాగేసుకోగా మిగిలిపోయిన బెడ్డింగ్ మీద కుడిపాదాన్నివుంచి, ఎడమ పాదాన్ని ఎక్కడ పెడదామా అని, వసుంధరా తండ్రిగారు నాన్న, ఎల్—ఎమ్—జ్ పిన్స్ మాన్యల్ అస్—టిక్ హరనాథంగారు ఆలోచిస్తుండగా—

ఆంధ్ర దేశానికి చెందిన ఆ కుటుంబమూ—మొదటి కాలపు పెద్దల యాత్రలో—ఒక ముఖ్య ఘట్టం మొదలయింది.

* * *

మల్లికార్జునస్వామి దేవాలయంలో గర్భగుడి ప్రక్కగోడమీద 'అత్యద్భుత ప్రావీణ్యం'తో చెక్కబడిన మహిషాసురమర్దన దృశ్యంలో లీనమయ్యారు హరనాథంగారు.

"ఆ భ్రమర మహోత్సవ కారణాయై నమః ఓం,ఐం,హ్రీం,క్లీం, మహేశ నటన యుక్త...మహేశ యుక్త నటన....యుక్త మహేశ నటన .... మహేశ యుక్త....మహేశయుక్త....ఆ భ్రమర మహోత్సవ" విరిగి పోయిన గ్రామఫోను రికార్డులా అలా స్తోత్ర నామాలతో తర్వాతిదానికి పోకుండా, తన అన్న ఎవరయినా గమనిస్తారేమో పరకాయించి చూసి, మళ్ళీ "ఆ భ్రమర మహోత్సవ కారణాయై" అని మెల్లిగా గొణగడం మొదలెట్టింది వెంకట నరసమ్మ.

తన ప్రక్కన నిల్చుని తమ్ముడు కూడా మాట్లాడుతున్నాడన్న విషయం మరచిపోయి రతి మన్మథుల కుడ్యచిత్రం తిలకించడంలో నిమగ్న అయింది వసుంధర.

"కోలంపూర్ టౌ... న్ సుందరి కే...."

గతుక్కుమని తిరిగి చూశారు హరనాథం. ఎగ దువ్విన క్రాఫు, సిగరెట్టు కాల్చిన పెదవులు, బాడీ ఇమేజ్ కొల్లి, ఒకటి నిల్చునివుంది.

ఒక్కసారి ప్రక్కనున్న ... అమ్మాయి చేతిలోని అయుధాల పక్కలో నిమగ్నులయ్యారు హరనాథం.

"ఆ—యూ—గైడ్....ఇన్ ఫర్మేషన్....గివ్.... ఓర్ ఫీజ్...." హరనాథం జేబులోనుంచి కళ్ళజోడుతీసి తగిలించుకుని ఒక్క క్షణంసేపు తీక్షణంగా 'ఒరిజనల్' హరుడికి నాథుడిలా చూడబోయేసరికి గైడు గైడు హాజరయ్యాడు—

—"నల్లని మేఘశకలాలను పోలిన ఆ కురులు—రెండు దేశాలమధ్య సరిహద్దులా పాపిడి—ఉండీ, లేనట్టుండే ఆనడుము..దివ్య శిల్పమా . మదీయ కల్పనా...." మొదట స్వగతం క్రింద ఉద్దేశించబడినవే అయినా ఈ ఆలోచనలు మాటలయి విష్ణుకుమార్ నోటివెంబడి జారినాయి

ఉలిక్కిపడి వెనక్కు తిరిగింది వసుంధర.

తమ్ముడిని లాక్కుని తరతర అమ్మవున్న వైపు నడిచింది—అదిగో అప్పుడే "భ్రమరేశ"నుంచి బయట పడింది—అమ్మగారి చేతిలో పెద్ద మూట, చిన్నది అయినా చాలా విలువైనది తమ్ముడి దేముడి తరాల ఆయుధాలున్నాయని చెప్పకున్నారు, హరనాథం....

....అంతరా కలిసి గర్భ గుడిలోకి వెళ్ళారు.

"శివపార్వతా — అష్టోత్తరమా....సహస్ర నామమా —?" అని అడిగాడు దేవుడి ప్రతినిధి... పూజారి—వగ్లం జారుతూ.

"అష్టోత్తరం!" అన్నారు హరనాథం వగ్లంతో తమలపాకులు, కొబ్బరికాయ వగైరా పెడుతూ.

బయట వెలుతురయినా లోపలం చీకటి. ఆ చీకటిని చీలుస్తూ ప్రమిదలూ, దీపపు సెమ్మెలూ, అగ్గిడి రేకులు పొదిగిన తలుపుల మూలతో తోసుకొంటూ పూజారి. ఫిక్స్ రైటింగ్ తల గళిలా మంత్రాలు—వేడి—చెమట—పువ్వులు పొగ గంధం—కర్పూరం అగరు వత్తులు—ఒలిచిన అరటి పండ్లు, కొబ్బరిచిప్పలు అన్నీ కలిసి అదో రకం వాసన! వాతావరణం....

"ఓం—ఐం, హ్రీం!" అని పూజారి అందుకోగానే 'అమ్మయ్య...'భ్రమరేశ' తర్వాతి మంత్రం మేమిటో జాగ్రత్తగా విని తెల్సుకో'వాలనుకుని చెవులు రిక్కించి వినసాగింది వెంకటనరసమ్మ.

"వీడి వీగ తరగా....కొవ్వూరులో ఆగని మొయిల్లా పోతాడేం—ఛస్తే వీడికి పాపలాకన్న ఎక్కువ ఇన్సము—అది అష్టోత్తరంకాదు మరోకటికావి!" అనుకున్నారు హరనాథం.

"అక్కయ్యా! ఆ గంటలు మోగిస్తాను.... నన్ను పైకెత్తవే" అని పైకి చూపిస్తున్నాడు చక్రవర్తి. "ష్" అని నోటిమీద వేలుంచి మందలించింది వసుంధర.

"విరిసీ విరవని గులాబి పువ్వులాటి ఆ పెదవుల మీద—ఆ వేలు వెన్నెల కిరణంలా ఎంతందంగా వుందో!" అని అనుకున్నది—విష్ణుకుమార్ మనస్సు.

"టాప్" మంది కొబ్బరికాయ.

"ఏమండీ మీరు చెప్పింది లలితాష్టోత్తరమేనా"—అని పూజారిని అడిగింది వెంకట నరసమ్మ. అరగాడు 'భ్రమరేశ' ఎప్పుడు దాటాడో కనుక్కోలేకపోయిన ఆమె—దిగవలసిన స్టేషను దాటిపోయిన తర్వాత మేలుకున్న ప్రయాణికురాలయింది.

"ఈ కొబ్బరికాయ చెడిపోయింది—" అన్నాడుపూజారి, హరనాథం వైపు—'మీరే ఈ కాయ చెడిపోవడానికి కారణమ'న్నట్లు చూస్తూ.

"ఈ కాయకు ఆరణాలు పుచ్చుకున్నాడు!" హరనాథంగారి ఫిర్యాదు.

గడపమీద ఎత్తుగా నిలబడి చెమట తుడుచుకుంటూ అడిగాడు పూజారి—"ఇప్పుడెలా?"— "ఇదిగో—ఈకొబ్బరికాయను కొట్టండి" విష్ణుముందరికి వచ్చాడు తన చేతిలోని కొబ్బరికాయ నిస్తూ.

"అరెరె — మీరు తెచ్చుకున్నది—" అనబోయారు హరనాథం.

"ఫరవాలేదండీ—దేవుడి ఎదుటమన అందరంఒకటే కదా—" వెయ్యివరహాల చిరునవ్వొకటి వెలిగించి, హరనాథ్‌గారు ఆ క్షణాన కావాలంటేలారీలమీద కొబ్బరికాయలు తెప్పించి రాసులుపోయిస్తానన్న ధోరణిలో మాట్లాడాడు—మూడో సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థి విష్ణుకుమార్.

"సరిగ్గా సమయానికి వచ్చావు నాయనా! లేకపోతే ఇప్పుడాయన బయటికి పోవలసివచ్చేది—" అని కృతజ్ఞత తెలిపింది—'ఎటూ' '[illegible]' పోయిందిలే'—అని తెగించిన వెంకట నరసమ్మ.

వాకాటి పాండు రంగరావ్

కొబ్బరికాయ కొట్టి, నైవేద్యంపెట్టి, కర్పూర హారతి పళ్లెం పట్టుకొచ్చాడు పూజారి.

అందరూ తలో నాణెమువేసి కళ్ళు కద్దుకున్నారు. వసుంధర హారతి పళ్లెంలో బేడ కాసు పడేసింది. అర్ధ రూపాయి పడేసి ఆ బేడని తీసుకున్నాడు విష్ణు!

—ఆలయ ప్రాంగణంలో ధ్వజస్తంభం ప్రక్కన కూర్చుని ప్రసాదాన్ని పంచుకుంటున్నారు.

"ఇక్కడినుండి విధుర పోవాలని మా ఉద్దేశం" అన్నారు హరనాథం.

"ఓహో! బావుంది....దారిలో ఆ బ్రిడ్జిమీద వెళ్తూ వేగవతి నదిని చూస్తుంటే ఒళ్ళు పులకరిస్తుంది—"

ఒక్క నిమిషం గాఢంగా ఆలోచించి పలికారు హరనాథం—"అబ్బాయ్—ఈ కాలపు విద్యార్థుల్లా లేవే నువ్వు—"

"ఏమండీ—?" అన్నాడు విష్ణు తన ధోవతి జరి అంచుకు గోటితో ఇస్త్రీ చేస్తూ.

"కట్టూ బొట్టూ మాత్రమే కాక, దేవుడని తీర్థమని బయలుదేరడం విషయం చెబుతున్నానోయ్....ఎంత సేపూ ఆ క్రింకెడ్ చొక్కాలతో రోడ్లప్రక్కన నిల్చుని, దీరల్నిచూసి ఈల వేయడం, ఆ తర్వాత మేజిస్ట్రేటుకు సమాధానం చెప్పుకోవడం, లేకపోతే—పేస్నర్లకు కాపడం పెట్టించుకోవడం, సప్లిమెంటరీ పరీక్షలకు ఫీజు కట్టడం ఇవేగా మన కుర్రవాళ్ళ పురుషార్థాలూ—"



ప్రారంభించారు విద్యాధి—నవ్వుతూ, క్రింది మెట్టు మీద నిల్చొని నెలతున్న వసుంధరను గమనించి పలికాడు విష్ణు—

"పెద్దవారు కదండీ—అందుకని అలా అన్పిస్తుంది....అలాగని కుర్రవాళ్ళలో పూర్తిగా దోషం లేదనడంలేదు లెండి—"

"ఆ.... అమ్మాయిలు మాత్రం ఏంతిని పోయారు నాయనా! మొహానికి రంగూ, పెదాలకి రంగూ పూసుకుని దేవతా వస్త్రాలు ధరించి మగరాయుళ్ళలా తిరగడంలేదూ—అంతా అలాగే వుంది...."— ఇది వెంకటనరసమ్మగారి నోటిలోని కొబ్బరి ముక్కలను దాటుకు వచ్చిన అభిప్రాయం.

"మరి ఇప్పుడో—?" అన్నట్లు విష్ణు చూసిన చూపుకు, వయ్యారంగా తిప్పిన వసుంధర మెడ కన్పించింది.

హరనాథంగారు విద్యార్థులమీదనుండి ప్రభుత్వం మీదికి దూకారు—

"ఏం....మా రోజుల్లో తిండి బట్టా లేవుటోయ్ ?....చైనా వాళ్ళను చూసి పట్టి, జపాను వాళ్ళను చూసి పొగాకూ పెంచామా ?....ఈ విస్తరణ ప్రణాళికలు లేకపోతేనేం విస్తరించిన పెట్టుకుని మేము తిని నలుగురికింత పెట్టలేదూ ? పండే కాలూ, సంపాదకీయాలు లేకుండా అందరూ కలిసి ఒక కుటుంబం వారిలా పని చెయ్యలేదూ ? ఈ సహకారమేమిటి, ఈ సిద్ధాంత మేమిటి ?.... ఒకింట్లో నలుగురుంటే నలభై రెండు దారులు పోతామనే ఈ పిదపకాలపు రోజుల్లో నలభై కోట్ల మంది మధ్య సహకారం ఎలా వస్తుందీ—

"హరనాథ్ గారూ! ఆ రోజులు వేరండి! అప్పుడు జనాభా తక్కువ.....ఇప్పుడు...."

"....మాట్లాడితే జనాభా, జనాభా అనేస్తా వేమిటోయ్ ?....మా అమ్మమ్మకుమ్ముడు — మా ఇంట్లో అందరు అదయాతుళ్ళా తొమ్మిది మందికి తగ్గకుండా పిల్లల్నెత్తుకున్నవారే ! ఈకాలంలో అటువంటి తల్లులేరీ....? అంతా పుత్త హెంగామా, అంతే.... 'కంచు మోగినట్లు'—అన్నాడు వేమన. మొత్తంమీద ఈ సహకారంమీది మమకారం ఒక వికారంలా తయారవుతూంది. గాఢాంధకారం లోకి లాక్కెళ్తుంది—"

విష్ణుకుమార్ చెవులు ఈ మాటల్ని వింటున్నా, కళ్ళు—అమ్మతో కలిసి కోనేటివైపు వెళుతున్న వసుంధరమీద నిలిచాయి....

"నమస్కారమండి పిన్నిగారూ !" కోనేటిలో కాళ్ళు కడుక్కుని వెంకట నరసమ్మ తిరిగి చూసే సరికి తెల్లటి చీరతో, పెద్ద కుంకుమబొట్టుతో ఒకావిడ నిల్చునుంది. "నాది నెల్లూరండీ— మేమూ మేము పెళ్ళిళ్ళు కదా అని తమ్ముడితో కలిసి యాత్రలకు బయలుదేరాము. కాని దారిలో వాడు బెజవాడలో వుండిపోయాడు—"

"అలాగా....ఏ పేరేమిటి తల్లీ ?"

"వేదకుమారి—అంటారండి....అవతలవున్నవారు మీ అమ్మాయేనండీ ?"

కొత్త చూపులతో నిల్చుని—మధ్యాహ్నపు సూర్యుడి కిరణాల వ్యత్యాసం కోనేటి కన్న తనువు పులకరించగా వినువీధిలో వ్యాపించిన చిన్న చిన్న అలల

సాప్తపదీనం

అద్దాలలోని ఇంద్ర ధనుస్సులను చూసి మురిసి పోతున్న వసుంధర దృష్టి ఇటు మళ్ళిన క్షణాన్నే వాళ్ళమ్మ పిలిచింది....—

"—వూరు...అబ్బే...ఇంకొంచెం....ఇంకా కొంచెం ఎత్తండి...ఆ....అదీ, అబ్బో....ఎన్ని కాయలు ఎన్ని కాయలు ఉండండి ఒక్కొక్క నిమిషం....."

చిరంజీవి చక్రవర్తి చిన్నపైజా చక్రవర్తియై విష్ణుకుమార్ భుజాలమీద ఇటూ అటూ పాదాలుంచి రెండు చేతులతోనూ జామకాయలు కోస్తున్నాడు.

వసుంధర, వాళ్ళమ్మ, వేదకుమారిల స్వరాలు విన్పించాయి.

"ఇకా దించనా ?"

"ఉండండి ! ఇంకా రెండు కావాలి....ఆ....అమ్మయ్య ! అయిపోయిందండీ....!"

> ఉపాధ్యాయుడు—ఏమిరా గోపీ, లెక్కలేనన్ని పర్యాయ పదాలు ఉండగా అన్నిచోట్లా స్త్రీ అనే వ్రాశావేమిరా?
>
> గోపీ—నాకు స్త్రీ అంటే ఇష్టమండి.
>
> —అంజే గోపాలకృష్ణ (రాజమండ్రి)

విష్ణుకుమార్ గరుడాళ్వార్ పోజు మానేశాడు.

జామకాయలతో ఉబ్బిపోయిన తన లాగు జేబుల మీద చేతులుంచుకుని అన్నాడు చక్రవర్తి— "ఎంత మంచి వారండీ మీరూ ?"

"అమాట అందరూ అనాలి నాయనా—" అన్నాడు విష్ణు మెడ బెణికిందేమోనని పరీక్షించుకుంటూ.

"ఏమన్నారండీ....!

"అబ్బే....ఏమీ లేదే—"

—"ఒరేయ్ చక్రవర్తి ! ఏమిటా వెధవ పని ? అ.... వీళ్ళని పెద్దవాళ్ళమీద మువ్వెక్కి నిల్చోవడం—తప్పుకాదూ—" అని మందలించింది వెంకట నరసమ్మ.

"అబ్బే ! మే మిద్దరం ఎంతో సరదాగా...." అనబోయాడు విష్ణు.

వేదకుమారి విష్ణువుకూసి "ఈయన మీ అబ్బాయేనండి ?" అని వెంకటనరసమ్మ నడిగి జవాబు వింటున్న కాలంలో—తమ్ముడిని చూసి "ఇలా దొంగతనం చేయవచ్చునటరా ? అందులోనూ దేవాలయంలో ?" అన్న వసుంధరకు—"మొదట జామకాయలు కోసింది ! అంతకన్న ముఖ్య మయినది బాటనే దొంగిలిస్తున్నారు ! అందులోనూ దేవాలయంలో—!" అన్న సమాధానం విష్ణునుండి రావడం జరిగింది......

"ఓహో !" అన్నారు హరనాథం. పది హేను నిమిషాలలో ఆయన 'ఓహో' అనడం—అది ఆరవ సారి.

"మా సేతుకుదా వస్తారంటే నిండా బోడూగు గోపురాలు ! కాస ఎత్తుండును....దాన్ని చూస్తానే కుంబిడుతుము—"

"ఏమిటి ?"

"కుంబిడుతుము-అట్లాంటేనమస్కారంచేస్తుం."

"ఉరెట్టుకోక పొయ్యారూ !' అనుకున్నారు హరనాథం—ఉళుందుపాలెం పళనిసామి లావుపాటి మెడ వైపు చూస్తూ.

"అయితే అర్నాథంగారూ ! మీ రిక్కడ్నుంచి నిధుర పోవాల్ని వుంటిరా ?"

"అదిగో మా వాళ్ళు వస్తున్నారు. అందరం కలిసి ఆలోచించుకోవాలి !"

"నిండా సరిదా—"

వెంకట నరసమ్మ—హైస్కూల్ టీచర్ వేదకుమారిని, హరనాథం—కంట్రాక్టర్ పళనిసామిని పరిచయం చేశారు.

"భగవంతుడి లీల చూడండి ఇందరిని కలిపాడు! అంతా ఆ తల్లిచలవ!" అంది వెంకటనరసమ్మ.

"ఇది మీకు....ఇది మీకు....ఇది మీకు...." అంటూ అందరికీ జామకాయలు పంచుతున్నాడు చక్రవర్తి.

"మా కోయముత్తూర్‌లో ఈ గొయ్యాకాయలు నిండా విశేషం !—" అని తన చేతిలోని జామకాయను కొరికాడు పళనిసామి.

"ఒరేయ్.....నీకిన్ని కాయలు కొనడానికి డబ్బెక్కడిదిరా ?" అన్నారు హరనాథం తమ అబ్బాయిని చూసి.

"కొనలేదండీ.....'దొంగలించాము'...." అన్నాడు విష్ణు నవ్వుతూ. వసుంధరకు కోపం వచ్చింది ; పోయింది కూడా—

"అది కాదు నాన్నా. మరేమో—అక్కడ పెద్ద జామ చెట్టుందీ—దాన్నిండానేమో బోలెడు కాయలున్నాయీ—కోసుకుందామంటే నాకేమో అందలేదూ—అప్పుడేమో ఈయనేమో నన్ను పైకెత్తితే నేను కోశానన్న మాట—"

"అరి భడవా !....మా వాడికింత చనువివ్వకూడదబ్బాయ్ విష్ణూ !....అయితే ఈ సాయంకాలం, కాకపోతే రేప్పొద్దున ఇక్కడినుండి బయలుదేరుతున్నాం మేము..మీ ప్రోగ్రామేమిటి ?"

"మీ కభ్యంతరం లేకపోతే మీతోబాటు నిధుర వచ్చి, అటునుండి గుంతకల్లు వైపు వెళ్తాన్నేను—"

"అబ్బే, అభ్యంతరమేముంది నాయనా ! తప్పకుండా !"

"నాన్నా మనతోబాటు వేదకుమారి కూడా వస్తారట !" అంది వసుంధర.

హరనాథం వేదకుమారివైపు చూశాడు. ఆమె మెడ ఖాళీగా వుంది. కాని నుదుటిమీద పెద్ద బొట్టుంది. ఒక్క క్షణం ఆగి—"అలాగే నమ్మాయ్ నీకూ వూసుపోతుంది—" అన్నారు. ఆ ప్రకటనకు ఉత్సాహాతిరేకం తప్పట్లు కొట్టలేదు విష్ణు.

"అయితే విధుర పోతుమా....దానికి ఒక నదిని దాటవలెకదా—" అన్నాడు పళనిసామి.

"అవుననుకోండి—ఇప్పుడు ప్రవాహం ఎక్కువ గనుక పడవలు పోవు. బస్సులే శరణ్యం !" అన్నారు హరనాథం.

"కాని హరనాథంగారూ, ఈ సీజన్‌లో ఇక్కడికి ఎక్కువ మంది యాత్రికులు రారట....అంచేత ఒక్కటే బస్సు తిరుగుతుంటుందిట. ఆ ఒక్క బస్సు కూడా చెడిపోయిందని దేవస్థానం ఆఫీసులో చెప్పారు...." అన్నాడు విష్ణుకుమార్.

"అయ్యో...ఇప్పు డెలా మరి ?" వెంకట నరసమ్మగారి గుండె గతుక్కుమంది.

"దాదాపు పది మైళ్ళు నడిచి వెళ్లి కామరాజు పేట చేరితే అక్కడినుండి విధురదాకా బస్సు లుంటాయటండి—"

"బాబోయ్ !" అని నాజూకుగా విస్తుపోయింది వేదకుమారి. పళనిసామి గొంతులో జామకాయ ఇరక్కుంది.

విష్ణు ఇంకా చెప్పాడు — "నడవలేకపోతే గుర్రాలమీద వెళ్లొచ్చుటండీ—"

"ఏమిటీ ?" హరనాథం

"వ్హాట్ !"—వేదకుమారి.

"గుర్రాలే !! సవారియే !!" ఎగిరి గంతేశాడు చక్రవర్తి.

"అవునండీ—గుర్రానికి అయిదు రూపాయలు అద్దె ఇస్తే చాలుట....దానిమీద జీనూ అదీ వేసి చక్కగా తయారు చేస్తారుట....ప్రతి గుర్రంతో బాటు దానిని నడిపిస్తూ ఒక సారధి కూడా వస్తాట్ట."

"ఓహో !" అన్నారు హరనాథం.

"ఇంకో వారందాకా బస్సులుండవేమోనటండీ... గుర్రం వద్దంటే నడిచి పోవల్సిందే !"

"అమ్మయ్యో...నడవడమే—!నాచేతకాదు బాబు—కావాలంటే ఈ వారం రోజులూ ఇక్కడేవుండి పోతాన్నేను—" అంది వెంకట నరసమ్మ—అపాటికే పదిమైళ్ళూ నడిచినంత బలహీనంగా—

"ఒక్కవారం ఇక్కడ వృధాగా వుండడం ఎందుకమ్మా ?" అంది వసుంధర.

"ఇంత దూరం నడిస్తే ఏ నాలుగో మైలురాయి దగ్గరో రాలిపోతానే అమ్మాయ్ !"

"ఛ....ఏమ్మాటలవి—" అని మందలించి హరనాథ్ ఇటు తిరిగారు. "అబ్బాయ్ — విష్ణూ ! అయితే నడకో, లేక గుర్రమో తప్ప మధ్యేమార్గం లేదంటావు కదూ—"

"—విధుర పోవాలంటేనూ—"

"ఇంత దూరం వచ్చి—చరిత్రాత్మకమయిన—ఆ వూరిని చూడకుండా వెళ్ళడం ఎలాగండీ ?—" అంది వేదకుమారి విష్ణువైపు చూస్తూ.

"సత్యం ! నిండా సత్యం !" అన్నాడు పళనిసామి వేదకుమారితో ఏకీభవిస్తూ—

"అయితే ఏమంటావు వసుమా ?....నువ్వే అమ్మాయ్.... ?"

"నేనయితే నెమ్మదిగా నడవగలననుకోండి.... కాని మొత్తంమీద మనకు వాహన యోగం తప్పేట్టు లేదు నాన్నా !"

"సరేనోయ్ విష్ణూ....ఇంతదూరంవచ్చి రోకటిపోటుకి వెనక్కు తీయలేముగా !"

"అయితే మేముదా గుర్రాన్ని మాట్లాడి వస్తాము—రాప్పా విష్ణూ !" అని లేచాడు పళనిసామి....

—"అయితే పళనిసామిగారూ ! మీ అణ్ణామలై యూనివర్సిటీ ప్రాంగణంలో మీరు కట్టిన బి. ఏ. పరీక్ష ఫీజులతో ఒక స్తంభం లాటిది కట్టివుంటారేమో కదూ —?"

"హిహిహిహి !....ఏం చేస్తుంబా విష్ణూ ! ఆ వెధవ ఇంగ్లీషుకీ మనకూ పడలే...."

"ఇదిగో ఇక్కడే మనం వాహనాలను కుదుర్చుకోవాలి—"

"మొత్తం ఆరయితే చాలునుప్పా—"

"ఆ కుర్రవాడో ?"

"మనందా ముగ్గురం మగవాళ్ళం వుంటిమే—రవంత రవంత సేపు ఎత్తుకుని వూడుస్తుము—"

"వాడిని ఎత్తుకు వూడిస్తే వాళ్ళ నాన్న మిమ్మల్ని ముందు పాతేస్తుడుగాని సోదరా ! మా తెనుగును మాత్రం వూడ్చేస్తుంటివి ప్రస్తుతం—"

"హిహిహి !....ఏమోబా....మా తాతగారిది రాజమంత్రిదా... నిండా నాళ్ళనుండి అరవదేశంలో వుంటిమి ! ఏం చేస్తుము...."

"సరేలెండి ఇదిగో వీళ్ళతో బేరమాడుదాం.... మొత్తం ఏడింటిని తీసుకుందాం అద్దెకు...."

—జీవితాలతో మొదటిసారిగా చిరంజీవి చక్రవర్తితో సహా వాళ్ళేడుమందీ గుర్రాలెక్కగా—'రవి తేజమలరగ' అశ్వదళం బయలుదేరినట్లయింది. మౌనంగా నడవ గలిగిన శిల్పాల్లా, ఏడుగురు సారధులు ప్రక్కన నడవడంతో కాల్బలం కూడా చేరినట్లయింది....

—హరనాథం దంపతులు కాస్త వెనకపడ్డారు.

"ఆ...ఆ....అయ్యో...అమ్మ తల్లీ...భ్రమరాంబా ఎంత పని చేయించావే తల్లీ... ఇంత యాత్రలూ చేసి.. ఈ ఖర్మేవిటి లలితమ్మ తల్లీ...." ఒక్కొక్క కుదుపుకు ఒక్కొక్క ఎముక విరిగిపోతూన్నట్లనిపించింది వెంకట నరసమ్మకు.

"ఛా....వూర్కోవే ! మరీ అంతలా ఇదయిపోతే ఎలా....వసుదేవుడంతటివాడు గాడిద కాళ్ళు పట్టుకున్నాడుట...."

"ఏడిశాడు చవట దద్దమ్మా!...అబ్బ! అయ్యయ్యో ఇదేదో జారిపోతూందండోయ్. భగవంతుడా ! ప్రాణాలతో ఆ విధుర చేరుకుంటానా తండ్రీ...."

"ఏమీ పరవాలేదమ్మా....దైవ దర్శనంకోసం కష్టాలు పడితే పుణ్యందా వచ్చును"— అంటూ ఆ ప్రక్క చేరాడు పళనిసామి.

"ఏం పుణ్యమో నాయనా—! చేసిన పాపమయినా కాస్త తగ్గుతుందేమోననే ఈ ఆవేదన....బాబోయ్... ఇదేం జంతువురా తండ్రీ....కొంపతీసి శాపగ్రస్తుడయిన రాక్షసుడు కాదు కద...."

"హిహిహి !....శాంతంగా వుండండి అమ్మనీ.... ఏమయ్యా ! గుర్రమాయనా ! అమ్మగారుదా అవస్థ పడుతుంద్రీ—కొంచెం నిదానంగా నడిపించుమీ—"

పళనిసామిగారి పర్యవేక్షణక్రింద సాగింది వెంకట నరసమ్మగారి వాహనం....ఈ సందర్భంలో హరనాథంగారి అశ్వరాజం కాస్త చురుకుగా నడిచింది.

"ఒరేయ్.... చక్రవర్తీ....నెమ్మదిగా పోనీయి...




RATNAM'S N-OIL

అంగసరములు బలహీనత చెంది, చిన్నదినచో తిరిగి యథాప్రకారం అయి పూర్తి సౌఖ్య మనుభవించుటకు 50 సం॥ ప్రఖ్యాతి కలది. 1 సీసా రూ. 10 లు వి. పి. 1-4-0 కావలసినవారు ముందుగా 1-4-0 పంపేది. ఇంగులో స్పెషల్ రకం అరంటుగుణమునకు రూ. 25-0-0 లు.

డాక్టర్. రత్నం సన్స్, (Estd 1904) మలక్‌పేటబిల్డింగ్స్, ఆజంపూరారూట్ వద్ద, హైదరాబాద్-24 (ఆంధ్రప్రదేశ్)

హోమ్ సినీప్రొజకర్ 15రు/లకే



అద్భుతమైన గృహవినోద సాధనము కల్పన, సాహసము, అద్భుతముగల సన్నివేశము లెన్నో యీ ప్రొజక్టరుతో మీ యింటియందే చూడండి. ఇది టార్చితో లేక ఎసి/డిసి ఎలెక్ట్రిసిటితో పనిచేయును. ఉపయోగించదగు ఫిల్ము 35 ఎం.ఎం. బొమ్మలు తెరపై సజీవముగా పలురంగులలో నటించును. మీకు ఆశ్చర్యము కలుగును అనేకులు ఆకర్షింపబడుదురు. ధర రు 15/- 40 అ॥ ఫిలిం 4' × 3' సైజు స్క్రీను. దాని పనిచేయించే విధము, ఫిలిములపట్టీ ఉచితం. పోస్టేజి రు 4-50 అదనం. డీలక్స్ స్పెషల్ ప్రొజక్టర్ ధర రు 25/ 60 అ॥ ఫిలిం & 4' × '8 సైజు స్క్రీను. దాని పనిచేయించే విధము, ఫిలిములపటీ ఉచితం. పోస్టేజి రు 5 అదనం. అందరు కోరుచున్నారు! నేడే ఆర రు. పంపండి.

HOLLYWOOD CINEMA CORP. (Regd.)
2194 Kalyanpura, Turkman Gate (12)
DELHI-6.





సాప్తవదీపం

వెధవా పడితే పళ్ళూడతాయి. ఏయ్ అబ్బాయ్.... వాడి గుర్రాన్ని." అని మందలిస్తూంది వసుంధర

"కుర్రవాడికి సరదాగా వున్నట్లుంది—పోనివ్వండి వసుంధరాగారూ!" ఆమె ప్రక్కకు వచ్చాడు విష్ణు.

"ఇందాక—పొద్దున నామీద కోపం వచ్చిందేమో మీకు—?" అన్నాడు అనునయంతో.

"ఎప్పుడూ—ఎందుకూ?" అన్నట్లు చూసింది వసుంధర

"అదే మిమ్మల్ని చూడగానే ఏదేదో వాగేశాను. ఆ రతీ మన్మథుల శిల్పం దగ్గర...! దయచేసి అపార్థం చేసుకోకండేం."

వేగంగా వచ్చి చేరింది వేదకుమారి. "ఏమండోయ్....విష్ణుకుమార్‌గారూ—" అంటూ

పటపట పళ్ళు కొరికాడు విష్ణుకుమార్ పెదవులు మూసుకునే—

"జంతికలు నములుతున్నట్లున్నారే—" అని తొంగి చూసింది వేదకుమారి.

"అబ్బే కాదండీ! వేయించిన అటుకులు.!"

"ఒహో! అటుకులా....! అటుకులంటే నాకెంత ఇష్టమనుకున్నారూ" అని నవ్వింది వేదకుమారి అతి సమ్మోహనంగా—ఆమె మొహంమీది ముడతల్ని ఇస్త్రీ పెట్టడానికి చిన్న ఇంజను కావాలేమో నవ్వించి నవ్వాడు విష్ణుకుమార్. వేదకుమారి సగర్వంగా చూసింది వసుంధర వైపు.

ఎందుకయినా మంచిదని వెనక్కు తగ్గాడు విష్ణు. అతడిని కలుసుకొన్నారు హరనాథ్.

"చూశావా! అబ్బాయ్!. మీరిన్ని రైలింజన్లూ విమానాలూ కనిపెట్టారా..? ఆఖరి కివ్వాళ అవన్నీ పనికిరాకుండాపోయి మన పూర్వీకుల రోజుల వాహనమే శరణ్యమయింది. ఎంతయినా ఈ గుర్రపుస్వారిలోవున్న రాజసమూ, ఠీవి ఇంక దేనికీ రావోయ్... ఎన్ని ఎలెక్ట్రిక్ దీపాలున్నా, చిన్న ప్రమిదకున్న అందం వస్తుందా—ఊహూ. మన వారసత్వం, మన నాగరకత—అంటే మీ కుర్రకారంతా చులకన చేస్తారోయ్ ..."

విష్ణు నవ్వాడు.

"అలా నవ్వేసి వూరుకోకూ! ఏ విషయం తీసుకున్నా ఈ పాడు 'ప్రగతి'వచ్చి మనల్ని అధోగతికి తీసుకువెడుతూందోయ్ ..పాతది ఏదయినా శితకన్ను వేయడం, కుహనా విమర్శ చేయడం పెద్ద రివాజయిపోయిం దీరోజుల్లో...."

"అబ్బే అలా అందరూ"

"ఇదిగో....నా మాటకు అడ్డు చెప్పకు .. నువ్వేన్నిఅన్నా—వ్యక్తిగా, స్వతంత్రంగా ఆలోచించి అనలేవు. ఎంచేతంటే సుడిగుండాలు నిండిన ప్రవాహంలో దిక్కు తెలియక కొట్టుకుపోతున్న తరంగం నువ్వు—"

"మీరు చెప్పిన మాట నిజమండీ హరనాథంగారూ!" అంటూ వచ్చి చేరిన వేదవకుమారి

వైపు 'ఆ ప్రవాహంలోని సుడిగుండం నువ్వు—' అన్నట్టు చూశారు హరనాథం ఆ ప్రక్కనేవున్న పళనిసామి కిది అందలేదు.

"ఆడిన మాట తప్పిన—"అన్న పద్యానికి స్వరాలు వేసి పాడేస్తూన్న తమ్ముడి దగ్గరకు వెళ్ళింది వసుంధర.

"అయ్య బాబోయ్....ఏమండోయ్....దీని తాడు తెగా ! మిమ్మల్నే....పడిపోతున్నానర్రోయ్...."

"అబ్బబ్బ .ఏవిటే నీగోలా—" 'ఈ కాలవ' వాళ్ళమీద దాడిని తాత్కాలికంగా వాయిదావేసి హరనాథం వెనక్కు రావలసి వచ్చింది

"గోలేమిటండీ—గోల ! పార్వతీపతే ! ఇది విన్నావా ! లలితమ్మతల్లీ ! ఇక్కడో ప్రక్క నేనేమో చావు బ్రతుకుల్లోవుంటే మీరా వేదకుమారితో కులాసాగా ."

"ఛీ ! నోరు మూసుకో—ఎవరయినావింటే నవ్వి పోగలరూ"— పది మైళ్ళలో తొమ్మిదింటిని దాటారు

"వేదకుమారిగారూ ! ఈ రోడ్డుమీద మన కారుదావుంటే ఎట్లా పోవును తెలుసునా !!"

" !! మీకు కారుందేవిటి—?"

'తొమ్మిది వేలు పెట్టి కొంటిని ..వేగంలో పంచకల్యాణి దా!"

భార్య—క్రిందటి జన్మలో బంగారుపూలు పూజచేశాను. కాబట్టి మీలాంటి భర్తదొరికే అదృష్టం పట్టింది నాకు!

భర్త—అలాగా!

భార్య—మీ కెంత ఓర్పుండండీ!

భర్త—ఓహో!

భార్య—సంసారంలోని బరువు అవలీలగా మోస్తున్నారండీ!

భర్త—ఆహా!

భార్య—మీ కెంత దృఢకాయముందండీ!

భర్త—అల్లాగా!

భార్య-మీగునా కెంతో...

భర్త—ఆపు ఆపు! అసలే ఓపికలేని దానివి. కంఠశోష దేనికి? 'గాడిదా' అని ఒక్క మాటంటే చాలదూ !

—బి. ఆర్. మూర్తి (చిలకలపూడి)

"అబ్బా !!! మరి యాత్రలకు మీ ఆవిడను తీసుకురాలేదేం ?"

"హిహిహిహి నాకుదా .హిహి. కల్యాణం కాలేదు...."

" .....?"

"సాధారణమయిన ఆడపిల్లలమీద నాకు మనసు లేదు—"

"మీ అమ్మనాన్నలు—"

"ఈ పూరా ప్రపంచంలో నాకు ఎవ్వరూలేదు. నే నొక్కడినేదా !"

"అయ్యో పాపం !"

"ఎంత చల్లటి మాట అంటిరండి !....ఎంత డబ్బుండి ఏమి సుఖం ! 'మన' మనిషి అని ఒక రుండి తీరవలె ..."

"నిజమే—" అని నిట్టూర్చింది వేదకుమారి.

"పాపం....మీరుకూడాఒంటరిగావుంటిరేమో—"

"మా తమ్ముడొక్కడే వున్నాడండీ—వాడిని కాలేజి చదివిస్తున్నానూ—"

"ఎంత గొప్ప మనిషి మీరు వేదకుమారీ !"....

.. "అబ్బాయిగారూ !. దిగండి ఇదే కామరాజు పేట అదిగో ఆ గడి ప్రక్కనే ఆగుతుంది విధుర వెళ్ళే బస్సు" అన్నాడు చక్రవర్తి ఎక్కిన గుర్రం లాలూకు మనిషి ।

ఒక్క దూకులో క్రిందకు దిగి ప్రక్కనేవున్న గుట్టమీదికి ఎక్కసాగాడు చక్రవర్తి.

—కాళ్ళు పట్టుకుంటూ కాలబడింది వెంకట నరసమ్మ. ఇసకమీద. . "అమ్మయ్య . ఇవి నాకాళ్ళేనా లేకపోతే కట్టెలో ..ఏమండోయ్ ఇదిగో మీరుఇంకా ఆ టీచరమ్మ మొహంవైపు చూస్తారేం?"

"నీకింకా ఆడగుణం పోలేదే నరుసూ !" అన్నారు హరనాథం— నెరసిన మీసాలక్రింద నవ్వుతూ

"అయ్యో ! అయ్యగారి రాచపాలెం కథ మరిచి పోగలముటండీ . "

"అవి చిన్న తనపు రోజులు నరుసూ "

"ఆ ఆ. వాళ్ళందరూ ?"

"ఆ తోటలోకో, గుళ్ళోకో వెళ్ళినట్టున్నారులే "

—తోటలో

"అయితే రేపుదా మనం కలిసి మా పూరు పూడ్చి, అక్కడ ఆస్తినంతా డబ్బుగా మార్చివేసి—మీ వూరికి వచ్చేస్తాము ."

"మరి మీ తెలుగు కూడా మార్చివేయాలి !"

"వేదా! నువ్వుదా మార్చు మీ—!"

—ఆలయంలో.

" . .ఏడడుగులు కలిసి నడిస్తే చాలంటారు వసూ !"

"తమ్ము డేమయ్యాడో—?"

"నాన్నగారితో చెప్పనా—?"

"తన విమర్శలను వ్యతిరేకించే వారిని నాన్న గారు "

"అబ్బే అదేం మాటండీ ! మన ప్రాచీన నాగరికత భారతకన్న—ఛీఛీ—భాచీనప్రాగరకత—ఛీ మన ప్రాచీన భారత నాగరకతకన్న, ఉత్తమమైనదీ, ఉత్కృష్టమైనదీ ఎక్కడుందండీ ?—"

నవ్వుతున్న కళ్ళెత్తి చూసింది వసుంధర. ఆ చూపులు రెక్కలు కాగా విష్ణు విహంగమయ్యాడు. ★


* కుమారి మాత్రలు *
బహిస్టు సమయంలో
అనేక బాధలు పడే
స్త్రీలకు బాధలన్నీ తొల
గించును సాదా : రు. 8
స్పెషల్ : రు. 5 అదన స్పెషల్ : 8/-
ఉత్తరాలు ఇంగ్లీషులో నే వ్రాయండి.
P. Devee & Co (M-1) Calcutta-40.

నమ్మకమైన
దంపుడుబియ్యం
«శ్రీవిజయ»
రైస్ కంపెనీలో
లభించును
గవర్నరుపేట, విజయవాడ-2
ఫోన్ నెం 704


పెప్స్ గొంతు
మరియు
గుండె
బిళ్ళలను
మీరు
సేవించేయడల
మీ దగ్గు త్వరితంగా పోవును
పెప్సను చప్పరించి, నొప్పిని నివారించే చర్యను జరుపునట్టి అందరి శమనకర ఆవిరులను ఆస్వాదించండి, అవి గొంతు నొప్పి, రొమ్ము పడిశెము, దగ్గు లేక జలుబునుగలిగించే క్రిములను చంపును. పెప్స తక్షణ నివారణను గలిగించి క్రిములను నిర్మూలించును.

ఇందులో హానికర ఓషధులు లేవు పిల్లలకు సురక్షితంగా ఇవ్వవచ్చును.
రొమ్ము పడిశెములు, గొంతు నొప్పి, పడిశెము, అధిక కఫము జలుబులు, దగ్గులను త్వరితంగా నివారించును
మందుల వ్యాపారులందరివద్ద అమ్మబడుచున్నవి
వి. ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.
FPY-55-T
సోల్ ఏజంట్లు . గా గా & కంపెనీ,
8ర, నైనప్ప నాయుక్ వీధి. మద్రాసు-8



దైవజ్ఞ పాతూరి శ్రీరామమూర్తి

22-2-61 బుధవారం మొదలు
28-2-61 మంగళవారం వరకు

మేషం :

(అశ్వని, భరణి, కృత్తిక 1 పా.)

మనస్సులో ఆందోళన మాత్రం జాస్తిగానే ఉంటుంది. వ్యవహార రంగంలో చిక్కులు ఏమీ ఉండవు. శుభకార్య విషయాలలో అంతగా ఉత్సాహం చూపలేకపోతారు. స్వంత సుఖ, సౌకర్యాల నిమిత్తం ఖర్చులు పెరుగుతవి. వృత్తికి సంబంధించిన కార్యకలాపాలలో తోటివారి సహాయము లభిస్తుంది. అభివృద్ధి నిమిత్తం మీరు చేస్తున్న ప్రయత్నాలు సుముఖంగా ఉంటవి. తలవని తలంపుగా బంధుమిత్రులకు సంబంధించిన కార్యభారం మీపైన పడవలసి వస్తుంది. వారాంతంలో శైత్యప్రకోపంవల్ల అనారోగ్యం కనుపించగలదు. అధికారులతో కలహాలు వచ్చేటట్లు ఉన్నటువంటి వాతావరణం క్రమంగా మార్పు చెందుతుంది. సమయానుకూలంగా పట్టుదలను తగ్గించుకొనటం అవసరం అవుతుంది. 24, 25 లలో ఇతరులవల్ల విస్మయాలు, బంధువుల వద్ద నుంచి శుభవార్తలు. దేహశ్రమ.

* * *

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా, రోహిణి, మృగశిర 1, 2 పా.)

కలహ ప్రసంగాలు వస్తూ ఉంటవి. అయితే వల్లగా తప్పించుకొంటూ ఉంటారు. సులభంగా జరుగవలసిన పనులలో స్వల్ప ప్రతిబంధకాలు ఆరంభం అవుతవి. సంఘంలో కీర్తి ప్రతిష్ఠలు బాగుంటవి. సాధ్యమైనంతవరకు అప్పులు చేయకుండా మీ కార్యక్రమాలను సాగించుకొనటం అవసరం. ఈ సమయంలో వచ్చే వార్తలు మీ మనస్సుకు బాగా పనివి కల్పిస్తవి. మీతో ఉంటూ మీ సహాయం నిమిత్తం ఎదురు చూస్తున్నవారే మిమ్ములను గురించి తేలికగా మాట్లాడుతున్నట్లు తెలుస్తుంది. పిల్లల ఆరోగ్యం గురించి జాగ్రత్తగా యుండండి. విద్యావంతులతో మైత్రి లభిస్తుంది. 27, 28 తేదులలో విలువగల వస్తువులు కొంటారు. మిత్రలాభం.

* * *

మిథునం :

(మృగశిర 3, 4 పా, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

ముందుగా అన్నీ యోచించుకున్నా సమయంలో మరచిపోతూ ఉంటారు. మీ నిత్యకృత్య కార్యకలాపాలలో సందేహాలు, విదానము కనిపిస్తూ ఉంటవి. ప్రయాణాలు శ్రమకరంగా తోచవచ్చు. స్నేహితుల మాటలను నమ్మి క్రొత్త వ్యాపార వ్యవహారములలో ప్రవేశించవద్దు. సంఘంలో మీ తటస్థ భావం వల్ల గౌరవం సంపాదించుకో గల్గుతారు. కుటుంబంలో శాంతి, సౌఖ్యము లభిస్తవి. చాలా రోజులకు ముందు మీరు ప్రయత్నించి కావనుకున్న పనులు ఈ సమయంలో అకస్మాత్తుగా అనుకూలిస్తవి. అగ్ని, యంత్రములు మొదలయిన వాటికి సంబంధించిన పనులలో ఆసక్తి కలుగుతుంది. కాని, జాగ్రత్తగా ఉండటం అవసరం. ఈ వారంలో కొనే వస్తువులు సరిగా ఉపయోగించుకోలేకపోతారు. 22, 23 లలో శుభకార్యాల నిమిత్తం ఖర్చులు, అధికారులతో మైత్రి.

* * *

గ్రహస్థితి
మిథునంలో అంగారకుడు, సింహంలో రాహువు. మకరంలో గురు, శనులు, కుంభంలో సూర్య బుధ కేతువులు, మీనంలో శుక్రుడు వృషభ, మిథున, కటకాలలో చంద్రుడు.

కర్కాటకం :

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష)

తోటివారి అసూయాస్వభావం వల్ల మీ పనులకు ఆటంకాలు వస్తూ ఉంటవి. కుటుంబంలో ప్రశాంత వాతావరణం లోపిస్తుంది. తాహతుకు మించిన కార్యభారము, ఖర్చులు వచ్చి పడుతవి. మిత్రుల సహాయం లభిస్తూ ఉంటుంది. కాని మనశ్శాంతి మాత్రం ఉండదు. వ్యవహార విషయాలకు దూరంగా ఉండవలసిన సమయం. వారం రెండవ భాగంలో లాటరీ వంటి పనులలో నష్ట సూచనలున్నవి. శుభవార్తలు తెలుస్తవి. మీకు వ్యతిరేకంగా ఉంటున్నవారు కొంతవరకు మనస్సును మార్చుకుంటారు. మీ క్రింద పనిచేసే వారితో స్పర్ధలు రాగల అవకాశా లున్నవి. వృథా ఖర్చులు కనిపిస్తవి. 27, 28 తేదులలో వృత్తిలో అనుకూలత, ప్రయాణ సూచనలు.

* * *

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

ప్రతి పనిలోను సాధారణ ఆటంకాలు ఉంటున్నా మిమ్ములను అనుసరించి సహాయం చేసేవారుంటారు. మనోధైర్యం బాగుంటుంది. వారం ఆరంభంలో నరములయందు బాధ కనుపించి వెంటనే నివర్తి అవుతుంది. త్రిప్పటతో కూడిన పనులు అధికం ఈ సమయంలో స్వలాభం కొరకు చేసే ప్రయత్నాలు నిదానంగా అనుకూలిస్తవి. మిమ్ములను గురించి అనేక మంది అనేక రకాలుగా భావిస్తూ ఉంటారు. మీరు మాత్రం జోక్యం కలిగించుకోకుండా నిబ్బరంతో ఉండటం వల్ల ముందు ముందు అన్నివిధాలా మేలు పొందగలుగుతారు. ఆదాయానికి మాత్రం తాత్కాలికంగా ఆటంకాలు రాగల సూచన లున్నవి. వారాంతంలో ముఖ్యమైన వస్తువులు పోగొట్టుకుంటారు. 23, 24 తేదులలో ఖర్చులు అధికం, కోపోద్రేకం.

* * *

కన్య :

(ఉత్తర 2, 3, 4 పా, హస్త, చిత్త 1 2 పా))

తరచు మిమ్ములను ఉద్రేకపరచి కలహాలకు దింపే సంఘటనలు జరుగుతవి. ఆదాయం బాగానే ఉంటుంది. కాని, అనారోగ్య బాధలు, ప్రతి పనిలోను పోటీలు వస్తూండటంవల్ల ఉత్సాహం కనిపించదు. శుభ కార్యాలు సంతృప్తికరంగా జరుపగలుగుతారు. వృత్తి వ్యాపారాలలో మీరు అనుకున్న విధంగా పనులు అనుకూలించక పోయినా, ఇతర మార్గాలలో సంతృప్తికరమైన ఫలితం పొందగలుగుతారు. అధికారులవల్ల కార్యసిద్ధి పొందగలుగుతారు. దూరప్రయాణాలు చేయవలసి వస్తుంది. సంఘంలో మీ బాధ్యత, మీ అంతస్థు బాగా పెరుగుతవి. ఇతరుల సలహాలను అనుసరించతగిన సమయం కాదు. 24, 25 లలో వ్యవహార విజయం. ధర్మ కార్యాలు.

* * *

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

పట్టుదలతో మీ బాధ్యతలను నెరవేర్చుకుంటూ ముందుకు పోగలుగుతారు. మీ అంత

రంగిక సమాచారాలలో ఇతరులు ప్రవేశించకుండా చూచుకొనండి. మొదట్లో మీరు నిష్కర్షగా మాట్లాడక పోయిన దోషంవల్ల ఈ సమయంలో మిత్రులతో విరోధాలు రాగల అవకాశా లున్నవి. ఆదాయాన్ని గురించిన ఆందోళన మధ్యమధ్య కనిపిస్తున్నా మొత్తంమీద బాగానే ఉంటుంది. కుటుంబ సంబంధమైన చికాకులు క్రమంగా తొలగిపోతవి. ఉత్తరదిక్కునుంచి శుభవార్తలు తెలుస్తవి. వారాంతంలో ఆకస్మాత్తుగా ఇతరుల వ్యవహార విషయాలలో జోక్యం కలిగించుకొన వలసి వస్తుంది. మీ ఆరోగ్యంలో కొద్ది మార్పులు రాగల అవకాశా లున్నవి 22, 23 లలో ధన లాభము, మనస్సులో ఆందోళన, అకస్మాత్తుగా కలహాలు.

* * *

వృశ్చికం:

(విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

మీరు ఎక్కడ ఉన్నా, ఏ పని చేస్తున్నా ఆలోచనలు మాత్రం మిమ్ములను వెంటాడుతుంటవి. కాని, వాటివల్ల ప్రయోజనం ఉండదు. మీవద్ద మంచి సమాచారం సేకరించటానికి ప్రయత్నించే వారుంటారు. జాగ్రత్తగా ఉండటం అవసరం. బంధువులవల్ల ఆదరాభిమానాలు బాగుంటవి. వృత్తికి సంబంధించిన పనులలో శ్రమే కను పిస్తున్నా ముందుకు పోగలుగుతారు. అయితే ప్రత్యే కంగా భారమైన పనులలో ప్రవేశించవలసిన సంద ర్భాలలో నిదానించటం అవసరం. అధికారులతో సమావేశం లభిస్తుంది. కాని, పనులు అనుకూ లించకపోవచ్చు. 24, 25 లలో ఉష్ణాధిక్యంవల్ల అనారోగ్యం, పనులలో పొరపాట్లు.

* * *

ధనుస్సు:

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

కార్యభారం తగ్గించుకుని ప్రశాంతంగా కాలం గడుపుతారు. మాట తొందరవల్ల పనులు సకా లంలో జరుగకుండా నిలిచిపోయే అవకాశాలున్నవి. ఆరోగ్యం బాగుంటుంది. ఆస్తి వృద్ధి ఆలోచ నలు అనుకూలిస్తవి. సాహిత్యరంగంలో పేరు ప్రతి ష్ఠలు సంపాదించుకో గలుగుతారు. కాని, శ్రమ అధికంగా ఉంటుంది. వృత్తి, వ్యాపారాలలో మీ హోదా బాగుంటుంది. ధనాదాయం కూడా సంతృప్తికరంగానే ఉంటుంది. మీ విరోధులు మీ మీద కల్పించి ప్రచారం చేస్తున్న అపవాదులను తొలగించుకొనవలసి వస్తుంది. కుటుంబంలోని వారికి స్వల్పంగా అనారోగ్యం చేస్తుంది. మొదట అనుకున్న ప్రయాణాలను మార్చుకోవలసి వస్తుంది. ధన సంబంధమైన లావాదేవీలలో చిక్కులు రాగలవు. 22, 23 24 లలో అకస్మాద్ధనలాభం, కలహాలు, నష్టనష్టం.

* * *

మకరం:

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా., శ్రవణం ధనిష్ఠ 1, 2 పా.)

అనేక సందర్భాలలో మీ నిజాయితీని నిల బెట్టుకొనటానికి శ్రమ పడవలసి వస్తుంది. మీకు అవసరమైన సమయంలో సహాయం అందదు. న్యాయం నిమిత్తం పాటుపడ గలుగుతారు. ఇంతకు ముందు మిమ్ములను చులకనగా చూచేవారు తమ అభిప్రాయాన్ని మార్చుకుంటారు. విద్యార్థులకు ఉత్సాహవంతమైన కాలం. యంత్రాలు, భూములు మొదలయిన వాటివల్ల ఆదాయం లభిస్తుంది. కోర్టు కచేరీలలో మీ ఆలోచనలకు అనుగుణంగా పనులు జరుగుతవి. శుభకార్య సందర్భాలలో ప్రయాణాలు చేస్తారు. క్రమక్రమంగా ఆదాయం పెరగటంవల్ల చాలాభాగం చిక్కుల నుంచి బయట పడ గలుగుతారు. ఆరోగ్యం గురించి జాగ్రత్తగా ఉండటం అవసరం. 27, 28 లలో విలాస కార్య క్రమాలు, ధనప్రాప్తి.

కుంభం:

(ధనిష్ఠ 3, 4 పా., శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)

మీ నిశ్చయాభిప్రాయాన్ని మార్చుకోవలసిన సూచనలు కనుపిస్తవి. మిత్రుల సహాయం కూడా అదేవిధంగా ఉంటుంది. అయితే ఓర్పుతో నిల ద్రొక్కుకొన గలుగుతారు. చికాకు తొలగిపోయి మనశ్శాంతి లభిస్తుంది. ధర్మకార్యాలు సులభంగా జరుపగలుగుతారు. బంధువులవద్దనుంచి అను కూల వార్తలు వింటారు. వ్యాపారాదుల వంటి పనులలో క్రొత్త మనుష్యులతో సంబంధం ఏర్పడుతుంది. వారం మధ్యలో అనుకోనని ఖర్చులు పైన పడే అవకాశా లున్నవి. అధికారులతో మాట రాకుండా చూచుకొనండి. నౌకరులను నమ్మి నిర్ల క్ష్యంగా ఉండవద్దు. పిల్లల మూలంగా సుఖ సంతోషాలు లభిస్తవి. వారాంతంలో ఉత్తరదిక్కు నుంచి కష్ట వార్తలు తెలియుగలవు. 24, 25 లలో ఆందోళన, కార్యభంగం.

ఈ వారము ధరలు

బంగారు ధర మొదట పెరిగినా వారం రెండవ భాగంలో కొద్దిగా తగ్గే అవకాశా లున్నవి. వెండి ధరలో కొద్ది పెరుగుదల కనిపిస్తుంది.

పసుపు ధర నిలకడగా ఉంటుంది. ప్రత్తి ధర పెరిగి వారాంతంలో తగ్గుతుంది. నూలు ధర వారం రెండవ భాగంలో విశేషంగా పెరగ వచ్చు.

వేరుశనగపప్పు ధర తాత్కాలికంగా తగ్గి వారం చివరలో పెరుగుతుంది. నూనె ధర నిల కడగా ఉంటుంది. నువ్వుల నూనె ధర తగ్గే అవకాశా లున్నవి.

మినుముల ధరలో మందీ వస్తుంది. గోధుమ లకు కొద్ది గిరాకీ వస్తుంది. కందులకు మందీ సూచన లున్నవి. శనగల ధరలో తేజీ వస్తుంది. అయితే నిలవకపోవచ్చు.

మీనం:

(పూ. భాద్ర 4 పా., ఉ. భాద్ర, రేవతి)

మీ బుద్ధి బలంతో వేయిదాటిపోయే వ్యవహారా లను చక్కబెట్టుకో గలుగుతారు. కాని ప్రతి పని ముందు భయంగా తోస్తూ ఉంటుంది. కొద్ది ఫలితం కోసం విపరీతంగా శ్రమపడవలసి ఉంటుంది. కుటుంబంలో మీ ఆలోచన ప్రకారం పనులు జరుపుకోగలుగుతారు. దూరమందున్న స్నేహి తుల వద్ద నుంచి సంతోషవార్తలు తెలుస్తవి. మిమ్ములను సహాయం కోరేవారు ఉంటారు. ధనాదాయం మామూలుగానే ఉన్నా చాలటం లేదనే భావం తోస్తూ ఉంటుంది. సాధారణంగా వారం రెండవ భాగంలో దారిన పోయే పీడలు నెత్తికి చుట్టుకొనే సూచన లున్నవి. ప్రయాణ కార్యక్రమాలు అనుకున్నప్రకారం జరుగవు. వస్త్రాలు, ఆభరణాలు మొదలయినవి కొనే ప్రయ త్నాలు ప్రస్తుతం అనుకూలించవు. 26, 27, 28 లలో సంఘంలో గౌరవం, అధికారులతో పరి చయం, వృత్తిలో పోటీ. ★



చిత్రకారుడు—ఎస్. ఎస్. ప్రకాష్ (విశాఖపట్టణం)



మహిళాలోకం

పరిత్యక్తల పరితాపం

విగతభర్తృకలస్థితి నేటి మనసమాజంలో నిజంగా దయనీయమైనది. కాదనేవారు లేరు. ఇది సమాజమే ఎప్పటికైనా పరిష్కరించవలసిన సమస్య. విగతభర్తృకలకన్న భర్తృతిరస్కృతల స్థితి మరీ శోచనీయమైనది. వితంతువు పునర్వివాహం చేసుకొంటే గర్హించనిసమాజం అలాంటి పరిణామాన్ని భర్తృతిరస్కృతలవిషయంలో సహించదు. ఎందుకో? అందుచేతనే ఉండీలేకపోవడంకన్న లేకపోవడమే మేలుకాదా అనిపిస్తుంది— ఈ వ్యాసం చదివినవారికి.

ముళ్ళమీద అరిటాకు పడినా, అరిటాకు మీద ముళ్ళుపడినా అరిటాకుకే నష్టమన్నట్లు భార్యాభర్తల్లో ఎవరి కారణంగా వివాదం జరిగినా అది భార్యకే నష్టం. ఆ వివాదం చిన్నదయితే ఫర్వాలేదు. అదే కొద్ది పెద్దదయి విడాకులకు మార్గం తీస్తే స్త్రీ పడవలసిన బాధ అంతా ఇంతా కాదు. అన్ని విషయాల్లోను భార్యాభర్తల వియోగం తరువాత భార్యే కష్టపడవలసి వస్తుంది. దీనివల్ల భర్త కేమాత్రం నష్టం లేదు. స్త్రీ ఈనాటికి గూడా హీనస్థితిలో ఉందనడానికి ఇది గూడా ఒక నిదర్శనం.

మొట్టమొదట మన మాలోచించవలసింది తిండి, గుడ్డ, ఇల్లు గురించి. ఇవి ప్రతి మానవునికి గావలసిన ప్రాథమికావసరాలు. కాని భర్తచే విడాకులు పొందిన స్త్రీకి ఈ మూడూ కరువవుతాయి. ఆమె ఎవరిమీదో ఆధారపడవల్సిన పరిస్థితులు హఠాత్తుగా ఏర్పడుతాయి. ఆమె ఏ ధనవంతుల కుమార్తె అయితే ఫర్వాలేదనుకోండి. అయినా పుట్టింటివారు సంఘానికి భయపడి ఈమెను చేరదీస్తారనే నమ్మకమూ లేదు. ఆమె బీద కుటుంబీకుల పిల్ల అయితే ఇక చెప్పనక్కర్లేదు. ఆమెనైనా పుట్టింటివారు దయతలచి పుట్టింటికి పిలవాలి. వారు జీవితాంతం ఈమెను పోషించటానికి ఇష్టపడాలి. దురదృష్టవశాత్తు ఆమె కెవరైనా పిల్లవాడుంటే ఆ పిల్లవాడి పోషణాభారం గూడా వహించాలి. ఇన్ని పరిస్థితులనుకూలిస్తే ఆమె జీవించగలదన్నమాట. అయినా తప్పక అటువంటివారిని చేరదీసి, సూటి పోటి మాటలతో బాధించేవారు కూడా ఉన్నారు. అపలే ఆమె మనస్సు బాధపడుతుంటుంది. అటువంటి సమయంలో అనవసరపు మాటలంటే ఆమె ఎంత బాధపడుతుందో ఆలోచించండి. అదీగాక పిల్లవాడుంటే వాడి భవిష్యత్‌ని తలచుకొనిమరీ బాధ.

ఇక పురుషుని సంగతి ఆలోచిద్దాము. అతనికి ఆర్థిక విషయములతో ఏమాత్రం బాధ లేదు.


భార్య పోయిన తరువాత గూడా నిశ్చింతగా తన సంపాదన సంపాదించుకుంటూ కాలం గడుపుతాడు. పోతే అతనికి గల లోటల్లా 'ఇంటికి ఇల్లాలు లేని లోపమే'. ఆ లోపం లేకుండా చేసుకోడానికి కొద్ది కాలంలోనే నిర్విఘ్నంగా ద్వితీయ వివాహం చేసుకుంటాడు. అతనికి ఎంత వయస్సున్నా అతనికి పిల్ల నివ్వటానికి ముందుకు వస్తారు ఎందుకంటే కట్నం పిశాచిబాధ పడలేక.

ఈ విషయంలో స్త్రీల సంగతి ఆలోచిద్దాం. అసలు వీరిని వివాహం చేసుకోవటానికి ఎవరూ ఇష్టపడరు. అసలు స్త్రీ పునర్వివాహాన్ని సంఘం ఒప్పుకోదు. ఎవరైనా వీరుల్లాగా ముందుకు వచ్చి వివాహం చేసుకోదలచినా 'సంఘ సంస్కరణ' పేరుతో విధవావివాహం చేసుకొంటారు గాని భర్తృతిరస్కృతులను మాత్రం చేసుకోరు.

నిజంగా నేడు భర్తృవిహీనల దుస్థితి కంటె భర్తచే తిరస్కరింప బడిన వారి స్థితి హీనంగా ఉంది. దీని కొక చిన్న ఉదాహరణ చెబుతాను. ఇద్దరు కోడళ్లు. ఇద్దరూ దురదృష్టవంతులే. మొదటి కోడలు భర్తృవిహీన. రెండవ కోడలు భర్తృతిరస్కృత. కాని మొదటి కోడలు భర్త ఆస్తితో తన బిడ్డలను చదివించుకుంటూ భవిష్యత్ జీవితం మీదనైనా ఆశలుంచుకుని జీవిస్తున్నది. కాని, రెండవ కోడలు చరిత్ర విషాద గాథ. ఆమె తన భర్త ఆస్తి కించిత్తు అయినా పొందలేదు. అంటే ఇక ఆమె తన రెక్కలమీద జీవించవలసిన అవసరం ఏర్పడిందన్న మాట. ఆమె కిటువంటి దుస్థితి గలుగుతుందని వూహించలేదు గాబోలు పుట్టింటివారు ఆమెకు కనీసం చదువు గూడా చెప్పించలేదు. ఆమె యిక స్వంతంగా ఏవిధంగా బ్రతగ్గలుగుతుంది. తన వదినల సూటి పోటి మాటలతో, అన్నలకు భార మనిపించేట్లు, ఆమె ఏదో విధంగా పుట్టింట్లోనే జీవనం గడుపుతున్న దనుకోండి. ఇక ఆమె జీవితాంతం ఆ వాతావరణంలోనే గడపాలి.

వీరువిధవల కంటె కట్టు బొట్టు ఆకారంలో అందంగా కనిపించినా, విలువలేని మంగళసూత్రం ధరించినా (వీరికి మాత్రం) ఆర్థిక విషయంలో గాని, మరే విషయంలో గాని వారి కంటే హీనమే. కనీసం వారిమీద జనం చూపించే సానుభూతి కూడా వీరికి కరువు. "ఏం రోగమో! మొగుణ్ణి వదిలిపెట్టి వచ్చింది కుదురుగా సంసారం చేసుకోలేదూ!" అని వీరి చరిత్ర, పరిస్థితులు అర్థం చేసుకోకుండానే విమర్శించేవారు చాలామంది ఉన్నారు.

సహజంగా సహనానికి స్త్రీనే చెబుతారు ఎన్ని కష్టాలొచ్చినా, భర్త ఎంత దుర్మార్గుడైనా, తిరుగుబోతైనా ఆమె సామాన్యంగా భర్తతో సంబంధాన్ని తెంచుకొనటానికి ఇష్టపడదు. తన భవిష్యత్ జీవితాన్నిగురించి ఏమాత్రం ఆలోచించిన స్త్రీ అయినా భర్తను విడనాడటానికి ఒప్పుకొనదు. చివరకు భరించలేకనో, ఇతరుల ప్రోద్బలంవల్లనో అమాయకులు భర్తకు విడాకులిస్తారు. అటువంటి సమయంలో సహితం భర్త మీద సానుభూతి చూపుతూ భార్యను విమర్శించటం సంఘానికి అలవాటైపోయింది. "పాపం ఆ మగవాడు చూడు ఎంత కష్టపడుతున్నాడో ఆ రాక్షసిని చేసుకుని. పాపం పెళ్లి చేసుకున్న సుఖం లేకపోయింది." అంటారు. చివరకు స్త్రీ సానుభూతికి కూడా నోచుకోలేకపోయింది. సానుభూతి చూపించకబోగా "పాడుముండ. భర్తను వదిలిపెట్టి వచ్చింది" అని చీడపురుగును చూచినట్లు చూస్తుంది. కాబట్టి ఎప్పటికైనా స్త్రీ పురుషునికంటె తక్కువే. భర్తచేతను తిరస్కరింపబడినా, భర్తను తను తిరస్కరించినా, తనకే అన్నివిధాల నష్టమని గ్రహించి సాధ్యమైనంత వరకూ భర్తతో ఏ వడిదుడుకులూ లేకుండా సంసారాని సాగిపోనివ్వటం స్త్రీకి అన్నివిధాల మంచిది. ★



పాకశాల

కేకులు

కేకులు తయారుచేయడం తెలియజేయమని మదరాస్ సోదరి కోరినారు. రుచికి ఏమాత్రమూ తీసిపోని విధంగానూ, పల్లెటూర్లలో దొరికే పాత్ర సామగ్రితోనూ, మేము తయారుచేసిన విధానం తెలియజేయుచున్నాను. ఇందు ఒక కోడి గ్రుడ్డుకు మాత్రమే తూకాలు ఇస్తున్నాను. దానినిబట్టి ఎన్నయినా తయారు చేసుకో వచ్చును.

కావలసిన సరుకులు :—


కోడిగ్రుడ్డు ఒకటి, గుడ్డు ఎత్తు మంచి మైదాపిండి, గుడ్డు ఎత్తు పంచదార (మెత్తగా దంచాలి), గుడ్డు ఎత్తు వెన్నపూస, ధాన్యపు గింజంత మాత్రమే బేకింగ్ పౌడరు లేక సోడా ఉప్పు.

గుడ్డులోగల సొనంతా, మిగతా వస్తువులు అన్నీ ఒక గిన్నెలో పోసి, పిళ్ళ ఏమాత్రమూ పోయక చెంచాతో బాగా కొట్టిన (కలిపిన) జారుగా, పలుచగా, పాకంలా తయ్యారవుతుంది. దీనికి స్టెయిన్‌లెస్ స్టీలు లేక వెండి (అల్యూమినియమ్) గిన్నె మాత్రమే వాడాలి. పొయ్యి మీద బాండ్లీ గిన్నె (బూర్లె మూకుడు) దానికి మూడోవంతు ఇసుక పోసి పెట్టి, ఇసుక బాగా వేడెక్కేదాకా క్రింద మంట పెట్టాలి. ఇసుక బాగా కాలాక, కేకులు పూర్తయేవరకు సన్న మంట చాలు. తర్వాత తగినన్ని చిన్నసైజు నేతిగిన్నెలకు లోపల నేయిగాని, నూనె గాని రాసి ప్రతి గిన్నెలో సగం కంటె తక్కువ ఈ తయారయిన పాకమును పోసి, బాండ్లీలో బాగా కాలి ఉన్న ఇసుకలో ఈ గిన్నెలు కొంచెం లోతుగా పెట్టి, గిన్నె లన్నిటిమీదా ఆనేలాగ పైన మరొక పళ్లెంలో నిప్పులు పోసి పెట్టాలి.

ఈవిధంగా ఒక వాయి కాలేసరికి అయిదు నిమిషాలు లేక కొంచెం తక్కువ టైం పడుతుంది. కేకు ఉడికిందా, పొంగిందా, మాడకుండా ఉందా అని తెలిసికొనేందుకు మధ్యలో ఒకసారి పైన పెట్టిన నిప్పుల పళ్లెం తీసి చూడాలి. మాడకుండా గిన్నెలు ఇసుకలో నుండి తీసివేయాలి. ఒక వాయి ఉడికేసరికి మరొక వాయికి సిద్ధంగా గిన్నెలుంటే త్వరగా అవుతాయి. అవే గిన్నె లయితే గిన్నెలారి, మరలా పోసేసరికి చాలా ఆలస్యం అవుతుంది. ప్రతిసారి గిన్నెలకు నెయ్యి గాని, నూనె గాని రాస్తూంటే మాడవు. ఇలా వంచగానే కేకు ఊడిపడుతుంది. ఈ కేకులకు షేపు గిన్నెలు, ప్లేట్సు కూడా ఉంటాయి. పైన పెట్టిన నిప్పుల పళ్లెంలోని, నిప్పులన్ని (బొగ్గులను) అప్పుడప్పుడూ విసురుతుండాలి కూడా. పై సెగ ఎక్కువయితే కేకులు పైన మాడిపోతాయి.

ఎస్. ఎన్. బేగం

(రోసనూరురాజుపాలెం)



క్రాస్‌స్టిచ్—జి. మంజుళరాణి (తుంగభద్ర డ్యాం)

ఊలుతో హాండ్ బాగ్

సోదరి రత్నాబాయిగారు వూలుతో హాండ్‌బాగ్ తయారుచేయుట ఎవరికైనా వస్తే చెప్పమన్నారు. గోనెగుడ్డమీద వూలుతో కుట్టి బాగ్ తయారు చేస్తారు. ఈ బాగ్‌ను చూసి కుట్టడం చాలా కష్టం కాబోలు అనుకుంటాం. కాని ఈ బాగ్ కుట్టడం చాలా సులువు.

రెండు రంగుల్లో రెండేసి అవున్సుల వూలు కావాలి. అంటే ఒక్కొక్క రంగుకి రెండేసి అవున్సుల వూలు కావాలన్నమాట. వూలు రెండు రకాలదీ ముదర రంగుది తీసుకుంటేనే బాగుంటుంది ఎవరికి నచ్చిన రంగులు వారు వాడుకోవచ్చు. అయితే ఒక్కటి. ఒకదాని కొకటి నప్పేలా అంటే రెండు రకాల వూలు జతపరచి చూచి కంటికి నదరుగా కనపడునవి తీసుకోవాలి.

గోనె గుడ్డ బరక గుడ్డలాంటిది తాటది కావాలి. నేత అదీ బాగా ఉన్నదీ, లేనిదీ చూసుకుని 10 అం. వెడల్పు, 1 అ. 2 అంగుళముల పొడవు గల గోనె గుడ్డ తీసుకోవాలి.

బొంతసూదిలాంటి సూది తీసుకుని ఓ రకం వూలు ఎక్కించి చివర ముడివేసి గోనె గుడ్డ ఒక ప్రక్క) పొడవు వేపున) 1½ అం మేర వదలి రెండు పోగుల మధ్యలో అడుగునుంచి సూది పైకి తీసి, మూడు పోగులు వదిలి ఆ తరువాత గడిలో క్రిందనుంచి అడ్డంగా ఉన్నపోగు అడుగు నుంచిసూది పైకితీయవలెను. ఆ తరువాత మూడు పోగులుమొదట (విడిచిపెట్టిన పోగులే) విడిచిపెట్టి (మొదట కుట్లు మొదలుపెట్టిన గడి క్రింద గడిలో అడ్డము పోగు అడుగు నుంచి) ఇటుప్రక్క మాదిరిలానే) పైకి తీయాలి ఈ కుట్లు కాజా కుట్లులా కుట్టాలి. ఇప్పుడు విపులంగా అర్థమైందనుకుంటాను. ఇట్లా ఇంచుమించు 1 అ. పొడవు వరకూ జడ కుట్టుకోవాలి. ఆ తరువాత పన్నెండు పోగులు వదలి పైన చెప్పినట్లుగానే ఇంకొక జడ కుట్టుకోవాలి. ఇలా పన్నెండేసి పోగులు వదుల్తూ మొత్తం అయిదు పొడవు జడలు కుట్టుకోవాలి.

ఈ జడలు కుట్టుకున్నాక ఇంకొక రంగు వూలుతో మొదట కుట్టిన పొడవు జడకుట్టుమీద ½ అం. క్రిందనుంచి అడ్డముగా పొడవు ఐదు జడలు దాటి ½ అం. మేర వరకూ జడ కుట్టాలి. తరువాత పొడవు జడలు కుట్టినప్పుడు పన్నెండేసి పోగులు వదలిపెట్టి కుట్టినట్లుగానే ఇప్పుడు కూడా పన్నెండేసి పోగులు వదుల్తూ తొమ్మిది జడలు కుట్టుకోవాలి అడ్డముగా.

పొడవుగా కుట్టిన జడపైన మరియు ఇరుప్రక్కలా ఒక్కొక్క పోగు విడిచిపెట్టి ప్రక్క గడి మధ్యనుంచి జడ కుట్టుకోవాలి నిలువుగా. మళ్లీ అడ్డముగా కూడా పైన చెప్పినట్లుగానే ఇరుప్రక్కలా ఒక్కొక్క పోగు విడిచిపెట్టి జడ కుట్టాలి. ఇట్లా ఆరుసార్లు జడలు కుట్టుకోవాలి.—ప్రతి పర్యాయమూ ఇరుప్రక్కలా

కుమారి ఆచంట కృష్ణవేణి

ఒక్కొక్క పోగు వదలిపెడుతూ మనం పన్నెండేసి పోగులు వదిలాం కదూ, ఆరుసార్లు కుట్టేటప్పటికి గడులు పూలు కుట్లుతో నిండిపోతాయి. పొడవుగా కుట్టే జడలు ఒక రంగు పూలుతోను, అడ్డముగా కుట్టే జడలు రెండవ రకం పూలుతోను కుట్టాలని జ్ఞాపకం ఉందికదూ !

పూలు కుట్టు పూర్తి అయ్యాక పదునైన కత్తెర తీసుకొని పొడవుజడకుట్టుకు మధ్యగా కత్తిరించాలి. ఆ తరువాత అడ్డముగా ఉన్న జడ కుట్టు మధ్య కత్తిరించాలి. ఇట్లా పొడవుగా ఉన్న ఆరు జడలు, అడ్డముగా ఉన్న ఆరు జడలు కత్తిరించాలి. మొట్టమొదట కుట్టిన జడను మాత్రము కత్తిరించకూడదు. పూలు కత్తిరింపు పూర్తి అయ్యాక చుట్టూ మిగిలిన గోనెగుడ్డ కత్తిరించేయాలి.

వెల్వెట్ అయినా, శాటిన్ అయినా లైనింగ్ వేయుటకు బాగుంటుంది. లైనింగ్ గుడ్డ వేసినప్పుడు లోపల కొద్దిగా దూది సర్దిపెట్టి, పూలుతో నిండిన గడులు, మొదట కట్టిన జడ (కత్తిరించని) కాక ఈవల మిగిలిన పూలుకుట్టు (అంటే రద్దు) ఉన్నది లోపలకు మడిచేసి, దానిని సగానికి మడిచి జాగ్రత్తగా ముడతలు గిడతలు రాకుండా బాగ్ కుట్టుకోవాలి.

బాగ్ ఇరుప్రక్కలా నిలువు నాలుగు గడులు, అడ్డము నాలుగు గడులు వస్తాయి. గడులు చూడటానికి అందముగాను, తమాషాగాను కనుపిస్తాయి. తరువాత హేండ్‌బాగ్‌కు సరిపడ జిప్ కొనివేయాలి. తాడుకు రెండు గజముల పొడవు గల ఎనిమిది పోగులు—ఒక రకం పూలు, మరో ఎనిమిది పోగులు—మరొక రంగు పూలు కావాలి. తాడు ఎలా అల్లాలంటే పదహారు పోగుల పూలు కలిపి మొదట ఒక ముడి వేసి, ఒక రంగు పూలు అటూ, ఇటూ చెరి నాలుగు పోగులు తీసి గట్టిగా ముడి వేయాలి. ఆ తరువాత ఇంకొక రంగు పూలుతో పైన చెప్పినట్లుగానే ఇంకొక ముడి వేయాలి. ఇట్లా ముళ్లు వేసుకుంటూ తాడు చాలా విగ్గా అల్లి ఆఖరిని మళ్లీ మొదట వేసినట్లుగానే అన్ని పోగులూ కలిపి ముడి వేసెయ్యాలి.

ఈ తాడును బాగ్ పట్టుకోటానికి వీలుగా ఉండేటట్లు కుట్టుకోవాలి. జిప్ కుట్టిన (పైన) దగ్గరనుంచి కాక క్రిందనుంచే ఈ తాడు కుట్టుకుంటే బాగుంటుంది. ఈ బాగ్ చాలా అందముగా ఉంటుంది. మరి కుట్టి చూరుస్తారు కదూ ! ★

డాక్టరు—మీకు అజీర్ణవ్యాధి. కనుక పప్పు పదార్థాలు తినరాదు.

రోగి—అవి మానేస్తే మనోవ్యాధి పట్టుకుంటుందండి!

—రాళ్ళబండి రాధాకృష్ణమూర్తి (నరసరావుపేట)



వనితా వాణి

'మనం ఒకరిఇంటికి వెళ్ళినా....'

8—2—61 వ తేదీ పత్రికలో శ్రీమతి లక్ష్మి గారు వ్రాసిన వ్యాసము చదివాను. దానిలో లక్ష్మి గారు ఎవరైనా మనింటికి వచ్చినా, మనం ఒకరింటికి వెళ్ళినా గాని జరిగే ప్రసంగాలు గురించి చక్కగా విపులీకరించారు. మొన్న నేను నా స్నేహితురాలింటికి వెళ్లాను. నేను వెళ్ళగానే నా స్నేహితురాలు "పరికిణి అంత పొడుగ్గా కుట్టించుకున్నావేమిటే ? నువ్వు నడిచిన వీధుల్లో మ్యునిసిపాలిటీ బళ్ళు రానక్కర్లేదు" అంటూ నవ్వుతూ అనేసరికి నా మనస్సు చివుక్కుమంది. ఈవిధంగా ఇంటికి వచ్చిన వారిని బాధ పెట్టడంవల్ల వారికి కలిగేది ఆనంద మయినా, ఇతరుల మనస్సు బాధ పడుతుందన్న విషయం వారికి తెలియదు. తను ఆవిధంగా అనగానే నేను తప్పదన్నట్లుగా ఏదో ముభావంగా మాట్లాడి ఒక పావు గంటలో ఇంటికి వచ్చేశాను. ఇల్లాంటి ప్రసంగాలవల్ల కలిగే బాధలను చక్కగా వివరించిన లక్ష్మి గారికి మన పత్రిక ద్వారా ధన్యవాదము లర్పించుచున్నాను. ఈ వ్యాసం చదివిన తరువాత నైనా వారు తమయొక్క లోటుపాట్లను సవరించుకొంటారని ఆశిస్తున్నాను.

దువ్వూరి రోహిణి (అమలాపురం)

* * *

పొరపాటు, గ్రహపాటు

8—2—61 వ తేదీ ఆంధ్ర సచిత్ర వార పత్రికలో వనితాలోకంలో ప్రచురించబడిన "మనం ఒకరి ఇంటికి వెళ్లినా, ఒకరు మన ఇంటికి వచ్చినా" అన్న వ్యాసం చదివాను. దానిలో ఒ. వి. లక్ష్మిగారు వచ్చే పోయేవారి మనస్తత్వాలను, అలవాట్లను చక్కగా విమర్శించారు. వా రన్నట్లు ఒకరు మనింటికి వచ్చినప్పుడు ఏదో లిమిటుగా మాట్లాడితే బాగుంటుంది. గాని పనికి వచ్చేవి,రానివి కలిపి వసపిట్టలా "వాగితే" మహా పెద్ద చిరాకు వేస్తుంది. అసలు అటువంటి వాళ్లను గుమ్మంలోకి రానివ్వడమే "పొరబాటు." అటువంటి వాళ్ళు మన యింటికి రావడము మన "గ్రహపాటు" అనుకోవాలి.

వల్లూరి సుందరమాణిక్యం (రాజమండ్రి)

* * *

"ఒకరు మన యింటికి వచ్చినా—మనం ఒకరి యింటికి వెళ్లినా" అన్న వ్యాసం ఒ. వి. లక్ష్మిగారు చాలా అనుభవము మీద వ్రాశారు. నేను చాల సంవత్సరాలనుండి వీక్లీ చదువుచున్నాను కానీ ఇట్లాంటి శీర్షిక ఎన్నడూ చదువలేదు.

వాసిరెడ్డి రాజరాజేశ్వరీదేవి (చేబ్రోలు)

* * *

8—2—61 వ తేది వార పత్రికలో ప్రకటించిన "మనం ఒకరి ఇంటికి వెళ్ళినా, ఒకరు మనింటికి వచ్చినా" అన్న వ్యాసం చాలా బాగా వుంది. రచయిత్రిగారు చాలా అనుభవపూర్వకముగా వ్రాసినారు.

పి. కాంతాబాయ్ (హైదరాబాద్—4)

8—2—61 వ తేదీ ఆంధ్ర సచిత్ర వార పత్రికలో వనితాలోకంలో ప్రచురింపబడిన "మనం ఒకరి ఇంటికి వెళ్లినా...." అనే వ్యాసం చాల బాగుంది. రచయిత్రి చెప్పినట్లు గంటల తరబడి ఎదుటివారికి విసుగు పుట్టేలా వాగకూడదు. స్త్రీ ఎల్లవేళల మృదుభాషిణి, మిత భాషిణియై ఉండవలె.

తలారి గోపీదేవి (రాజమండ్రి)

* * *

పిండివంటలు

విమలాభాస్కర్ వ్రాసిన వంట కేకులు: ఫ్రూటు కేకులు మేము చేసినాము. చాలా బాగా కుదిరినవి. చాలా రుచిగా ఉన్నవి. ఇంకా ఇటువంటి పిండివంటలు వనితావాణి ద్వారా తెలిపెదరని ఆశిస్తున్నాను.

ఎం. కళావతి (బలపాల)

* * *

కొద్ది రోజుల క్రితము మా ఇంటికి తలవని తలంపుగా అతిథులు వచ్చారు. మేము వారికి నచ్చే పిండివంట ఏమిటా అని ఆలోచించాము. ఒక్కసారి పత్రికను తిరగవేసి ప్లమ్ కేక్ తయారు చేయు విధమును చూచితిని. విమలగారు చెప్పినట్లు కావలసిన సరకుతో చేసితిమి. మా అతిథులు వాటి రుచిని ఎంతో అభినందించారు. మేము చేసినవన్నియు కొన్ని గంటలకే ఖర్చు అయిపోయినవి. ఈ ప్లమ్ కేకులు తయారు చేయుట చెప్పిన విమలాభాస్కర్ గార్కి నా కృతజ్ఞతాభివందనములు. పిండివంటలు ఏమైనా క్రొత్తవి, సులభమైనవి ఎవరైనా సోదరీమణులకు తెలిస్తే వ్రాయవలెను.

జనార్దన వెంకటరమణమ్మ (పెందూరు)

* * *

వసంతకుసుమాకరము.


మధుమేహము.(DIABETES)
అతిమూత్రము మొదలగు వ్యాధులను
పోగొట్టి బలము నిచ్చును.

వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము.

ఆలమూరు పోస్టు, చింతలూరు, తూర్పుగోదావరిజిల్లా.

ఏజెన్సీ 1-2, రతన్ బజారు, మద్రాసు-3.

రెక్స్ జెల్లీ



కంటికింపైనది..మంచిరుచియైనది..చాలమంచిది!

ఇది రుచికరమైన వన్నెలు రుచిగల ఫలాహారము, దీనిని తయారుచేయుట ఎంతో సులభం. రెక్స్ జెల్లీ క్రిస్టల్స్ నీళ్లలో కరగనిచ్చి కుదురుకోనీయండి. అంతే.

ఇది సులువుగా జీర్ణమగునది, పుష్టికరమైనది, కుటుంబమందరికీ ప్రీతైనది. వ్యాధి నుండి కోలుకొను వారికి దివ్యమైనది కూడాను రెక్స్ జెల్లీ క్రిస్టల్స్ 6 సువాసనైన రుచులలో లభించుచున్నవి: రాస్ బెర్రీ, స్ట్రాబెర్రీ, లెమన్, పైనాపిల్, ఆరెంజ్, చెర్రి.



కార్న్ ప్రాడక్ట్స్ కో., (ఇండియా) ప్రయివేట్ లి.,
భారతదేశంలో ఏజెంట్లు : ప్యారి అండ్ కో లిమిటెడ్

వనితావాణి

ఆడపడుచులు, పుట్టిళ్ళు

1—2—61 తేదీ ఆంధ్ర సచిత్ర వార పత్రికలో శ్రీమతి సరోజినీ రత్నస్వామిగారి "ఆడపడుచులు—పుట్టిళ్లు" వ్యాసము చాల బాగున్నది.

శ్రీమతి ఎన్. జయలక్ష్మి (ఎర్రగుడిపాడు)

*   *   *

కుంకుమ పెట్టుకొనే మైనం

1—2—61 వ తేదీ పత్రికలో సి. ఎం. మాలతిగారు కుంకుమ పెట్టుకొను) మైనము తయారుచేయు పద్ధతి వనితావాణిద్వారా తెల్పవలసినదిగా వ్రాసిరి.

అందుకు కావలసినవి :

1. తేనె మైనము — 1 తులము
2. మంచినూనె — 2 తులములు
   (నవ్వు నూనె గాని)

తయారుచేయు పద్ధతి . కుంపటిలో సన్నని సెగ మీద స్టీలు గిన్నె గాని, కళాయి గిన్నె గాని ఉంచి 1 తులము మైనము వేయవలెను. అది నీళ్లవలె కరిగిన తరువాత 2 తులముల నూనె పోయవలెను దానిని చిన్న స్పూనుతో గాని, గట్టి పుడకతో గాని కలియ బెట్టి దింపవలెను దింపిన వెంటనే మూతి వెడల్పు గల సీసాలో గాని, భరిణలో గాని వేసి ఉంచినచో అరిచేతితో తీసుకొనుటకు వీలుగా ఉండును. అందు వాసన కావలసినవారు మూడు చుక్కల యిష్టమైన సెంటు, నచ్చిన రంగు, భరిణలో వేయు ముందు కలిపి భరిణలో గాని, సీసాలకు గాని వేసిఉంచిన బాగుగా ఉండును.

ఎన్ సావిత్రి (గుంటూరు)

*   *   *

చిన్నపిల్లలకు స్వెట్టరు

1—2—61 వ తేదీ ఆంధ్ర సచిత్ర వార పత్రికలో సి. కమలామూర్తిగారు వ్రాసిన చిన్న పిల్లలకు స్వెట్టరు నేను అల్లాను చాల చక్కగా కుదిరినది నేను ముదురు నీలం, తెలుపు వూలు ఉపయోగించాను. ఈ రంగువూలు ఉపయోగించి అల్లిన స్వెట్టరు తెల్లటి పిల్లల కయితే చాల బాగుంటుంది

ఎన్. ప్రమీల ప్రకాష్ (నరసాపురం)

*   *   *

మగపిల్లల దుస్తులు

సోదరీమణులకు ఎవరికైనా 7, 8 సం. ల మగ పిల్లలకు డ్రస్సుల ఫాషన్లు, వారికి సరిపోవు స్వెట్టరు తెలిసినవారు వనితాలోకం శీర్షిక ద్వారా తెలియజేయ గోరుతున్నాను.

సీత (కావలి)

★

హరి వంశము

సాందీపని పర్వము—3

మధుర అంతయు సర్వాంగసుందరముగా నలంకరించబడినది రచ్చలు. త్రికంతలు, రాజమార్గములు విశదములు చేయబడినవి. కర్పూరముల కలయం పులు చల్లినారు. ముత్యములతో ముగ్గులిడినారు. ఈ ఇల్లు ఆ ఇల్లు అనిలేదు. అన్ని ఇండులును వసుదేవుని గృహములకువలెనే అలంకరించబడినవి. ప్రతి ఇంటిముందును పందిరిగా, మధుర అంతయు ఒకే పందిరియై అవభాసించి నది. వడుగులు ఇంకను నెలరోజులు ఉన్నవి అనగా వసుదేవుని ఇండ్లలో పనులు ప్రారంభమైనవి. ఆ రోజున రోహిణి మానెడు సోలెడు యువధాన్యమును పసుపు కొమ్ములతోమూటగట్టి, వినాయకదేవునకు పూజలు జరిపించి, పనులు ప్రారం భము చేసినది తరువాత పని అంతయు వంటవారిది. దేవకి దగ్గరవుండి అప్పడములు, వడియములు వారిచేత పెట్టించినది. ఉపనయనమునకువలయు పనులన్నియు జరిగిపోవుచున్నవి. రామకృష్ణులముందు మేనమామల పెండ్లి కొడుకులను చేసెదమని వర్తమానము పంపినారు. రోహిణి తన పుత్రుని బాహ్లికుని ఇండ్లకు పంపుటకు ఇష్టపడలేదు. దేవకి సోదరులే నాకు సోదరులు—వారి ఇండ్ల లోనే ముందు తండ్రులను వడకపెండ్లికొడుకులను చేయవలసియున్నది, అన్నది. వసుదేవుడు అడ్డు చెప్పలేదు దేవకి అన్నది : అక్కా! నీవు దేవతవు. నీ ఆలోచన చేయు తీరేవేరు. రోహిణి నవ్వి వూరుకున్నది. మేనమామలు వచ్చి రామకృష్ణు లను, ఉద్ధవ సాత్యకులను తమ ఇండ్లకు తీసికొనిపోయినారు. అచ్చటవారిని పెండ్లి కొడుకులనుచేసి, వారితో గూడా మధురకు తిరిగి వచ్చినారు. మధురలో ఈఒడక పెండ్లికొడుకులను చేయు పని మరియు విచిత్రముగా జరిగి నది ముందు ఎవరి ఇండ్లలో బిడ్డలను పెండ్లి కొడుకులను చేయవలెను. ఉగ్ర సేనుడు తన గృహములలోచేయుదునన్నాడు. ఆయన రాజు. ఎవ్వరును కాదన లేదు ఇంటిలో బిడ్డలను పెండ్లికొడుకులను చేయుటకు ఎవ్వరు వున్నారు? రాజు ఒంటరివాడు. ఆయన స్వయముగా రథమును కట్టుకొని దేవకి గృహ ములకు వచ్చినాడు. "తల్లి! నీవు నాకు బిడ్డవు, నా యింటి ఆడబడుచువు. నీవు నాతో రావలయును బిడ్డలను వడకపెండ్లికొడుకులను నీవు చేయుగా నేను చూడవలెను" దేవకి సంతోషమును పొందినవి. దుఃఖమును అవలంబించినది. తండ్రి మాటను కాదనలేదు. దేవకుడు తన్ను కన్నతండ్రియేగాని, తన్ను పెంచి నది పెద్ద దానిని చేసినది ఉగ్రసేనుడు. తనయందు ఆయనకువున్న ప్రేమయు అడ్డులేనిది. వసుదేవునితో తనకు పెండిలిని గూడా ఆయనయే చేయించినాడు. దేవకి ఉగ్రసేనుని మందిరమునకు బయలుదేరినది. ఆమెతో గూడ రామకృష్ణు లను, ఉద్ధవసాత్యకులను ఉగ్రసేనుడు బయలుదేరతీసినాడు. రోహిణిని, వసుదేవుని, తక్కుంగల రాణులను దేవకిని వెంటబెట్టుకొనిపోయి "తల్లు లు ! ఈ రోజున బిడ్డలను వడకపెండ్లికొడుకులను చేయుచున్నారు. మీరు నా యిండ్లకు రావలెనుసుమా!' అని ఆ అందరిని తీసుకొనివచ్చినాడు. రోహిణి వూరిలో అందరిని పేరంటమునకు పిలిచి వచ్చినది. బిడ్డలకు తలయంటి స్నానము చేయించుటకు పనివారురాగా, దేవకి వారిని వారించినది. బిడ్డలకు తానై తలలు అంటినది. తానై తలలు రుద్దినది. తానై స్నానము చేయించి నది. రోహిణియు, వసుదేవుని ఇతర స్త్రీలును సాయము పడెదమనగా వద్దన్నది. "అక్కా ! ఇది మా తండ్రి ఇల్లు. నేను ఇక్కడ పెద్దదానను. మీరు నా చెప్పినమాట వినవలయు సుమా !" అన్నది. అందరును నవ్వుకున్నారు. రోహిణి అన్నది : ఓసి! దేవకి! నీవు బిడ్డలకు తలంట్లు పోసినావు సరే! బిడ్డలను అలంక రించువని నాది. నీవు అక్కడ చేయి చేసుకోకూడదు. తెలిసినదా !' దేవకి సరే నన్నది. అప్పుడు రోహిణి ఒక విచిత్రమైన పని చేసినది. యశోదను తాను పేరంటమునకు పిలిచినదికాని ఆమె రాలేదు. ఆమె ఆ రాకపోవుట రోహిణికి అర్థము కాలేదు. రోహిణి తిరిగి రథమును ఆయత్తము చేయించుకొని, నందుని ఇంటికి బయలుదేరిపోయినది. యశోద ఇంటిలో ఒక మూల కూర్చుండియున్నది. నందుడు ఇంటిలోలేడు. రోహిణిరాగా, యశోద ఆమెవంక చూచినది. ఒకరిని ఒకరు చూచుకున్నారు. యశోద కన్నుల నీరు తిరుగు చున్నది. ఎందుకో రోహిణికి తెలియులేదు. ఆమె అన్నది : "యశోద! నందయ్య ఏడి! మీరు ఇంకను బయలుదేరలేదేమి! తండ్రులను పెండ్లికొడుకు లను చేయక, నీ కోసము ఆపినాము. నీవు రాక, అక్కడ పనులు ఎట్లు జరుగు ననుకున్నావు! ఛీ అది యేమే! అట్లా కండుల నీరు పెట్టుకొందువు! ఓహో అదియా సంగతి! అర్థమైనది నందయ్యను బృందావనం పంపినావువలె వున్నది. పిచ్చిదాన! నీలను నేనుపోయి ఇక్కడికి తెచ్చెడిదానను. అందుకు నీవు నందయ్యను పంపవలెనా?" యశోద మాట్లాడలేదు. రోహిణి అన్నది : "యశోద ! ఈ అన్నిదినములు నీవు మాయింట్లలో ఉండ వలసిన దానవు. నేను నిన్ను తీసికొని పోవచ్చినాను. బయలుదేరు" యశోద బయలుదేరినది.

రోహిణియు, యశోదయు వచ్చు వేళకు, ఉగ్రసేనుని గృహము పేరం టాండ్రతో కలకలలాడిపోయినది. అందరును రోహిణికోసమై కూర్చున్నట్లు వలె కన్పించినారు. ఆమె యశోదను వెంటపెట్టుకురాగా, అందరు "చూచినావా!" అన్నట్లు ముఖములను విన్యసించి మధుర మందహాసములు చేసినారు. దేవకి యశో దను కౌగలించుకున్నది. "యశోద ! నీవు లేక పని నడచునని అనుకున్నావా! నాకు ఆలోచన లేకపోయినది. అక్కకు అన్నియును తెలియును గనుక, బ్రతికి పోయినాము" అన్నది. యశోదరాగా శ్రీ కృష్ణదేవుడు ఆమెను వదలలేదు. యశోదా! నీవు ఇట్లారా! ఈ తిలకమును చూడు, ఇది సరిగా నున్నదా! ఈజుట్టు ముడి చూడు! బాగుగా కుదిరినదా! ఈ అంగరాగములు చూడు! బాగుగా కుదిరి యున్నవా!" యశోద ప్రపంచమునే విస్మరించినది శ్రీకృష్ణదేవుని అలంకరించడమే ఆమె బ్రతుకైపోయినది. ఇది ఎన్ని రోజులు శ్రీ కృష్ణదేవుని చుబుకమును ఎత్తి పట్టుకొని తిలకమును సరిదిద్దుచూ, "తండ్రీ! నా యీ ఆనందము ఎన్ని రోజులు! నీ ఉపనం చూచి నేను బృందావనమునకు పోయెదను. నిన్ను అప్పుడు ఎవరు అలంకరిస్తారు. తండ్రీ! నా సంగతి ఎవరు చూస్తారు?, ఆమె కన్నులు తిరిగి అశ్రుజలపూరితములైనవి. శ్రీ కృష్ణదేవుడు "యశోద!" అన్నాడు

హారిత శివరావు

మీరు ఉబ్బసం వల్ల బాధపడుతుంటే

ఎఫజోన్ బిళ్లలు మరల భారతదేశంలో దొరుకుచున్నవి. ఉబ్బసం, రొమ్ముపడిశెం, గుండెపంజా, గుండెలలో కఫం, హే జ్వరం, తత్సంబంధమైన వ్యాధుల వల్ల బాధపడు వారికి ఎఫజోన్ గుణకారి. ఎఫజోన్ సేవించుటకు సులభమైనది. సురక్షితమైనది, రూఢిగా గుణమిచ్చునది శీఘ్రనివారణ గలిగించునది.

ఎఫజోన్ సూత్రమందలి వైద్య శాస్త్రీయమైన ఔషధ పదార్థముల గుణములు దిగువ వివరింపబడినవి :

1. ఎఫజోన్ శ్వాసనాళములయొక్క కండరముల ఈడుపును పోగొట్టె శక్తివంతమైన గుణమును గలిగియున్నది.
2. ఎఫజోన్ శ్వాసనాళములు మరియు గొంతులోగల గట్టి శ్లేష్మమును పలుచన పరచును. అందువల్ల అది సులభంగా దగ్గు మూలకంగా తొలగింపబడగలదు.
3. ఎఫజోన్ ఊపిరితిత్తులందలి రక్తనాళములలో అధికకూడికయైన ఒత్తిడిని నివారించును
4. ఎఫజోన్ గుండెలలోని అత్యాయాసకారక ఒత్తిడిని తగ్గించిపనిచేసే శక్తిని హెచ్చించును
5. ఎఫజోన్ నరములను శమనపరచే గుణమును గలిగియున్నది. ఇందు మూలకంగా దుమ్మరమైన ఉబ్బసంయొక్క ముఖ్యగుణమైన దడతో గూడిన ఒగర్పును తొలగించును మరియు రొమ్ము పడిసెపు బాధైన ఎడతెగని దగ్గును తగ్గించును.

ఉబ్బసం వేగముగా తాకి విజృంభించును. కాని అది తాకిన స్వల్పమాత్రపు చిహ్నం కనిపించగానే ఒక ఎఫజోన్ బిళ్లను మ్రింగినయడల మీకు రూఢియైన శీఘ్రనివారణకలుగును.

ఎఫజోన్ యొక్క యోగ్యమైన ప్రశంసనీయ గుణములు, దానిని వాడినట్టి అనేక వ్యాధిపీడితుల వల్లను, దానిని నిర్ణయించిన అనేక మంది డాక్టర్ల వల్లను, ఋజువు పరచబడినవి. ఎఫజోన్‌లో అలవాటు కాగల ఓషధులు లేవు. ఇది 15, 45, 100 మాత్రలుగల ప్యాకెట్లలో కెమిస్టులందరి వద్దను, మందుల షాపులన్నిటిలోను దొరుకుచున్నది.



EPHAZONE

ఎఫజోన్ నిర్మాతలు మరియు పంపిణీ దారులు:

జె.ఎల్. మారిసన్, సన్ అండ్ జోన్స్,

(ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

బొంబాయి కలకత్తా మద్రాస్ ఢిల్లీ

హరివంశము

మరియెవ్వరు మాట్లాడలేదు. యశోద కండ్ల నీళ్ళు తుడుచుకున్నది. శ్రీ కృష్ణదేవుని అలంకరించినది. ముత్తయిదువలు నల్గురు వరుస పెండ్లి కొడుకులను పీటలమీద కూర్చోపెట్టినారు. నదురు బొట్టులు పెట్టినారు. ఉగ్రసేనుడు కుసుమలను చదువుట్టు పెళ్లాల తెప్పించినాడు. వారు ఆ నూత్న వస్త్రములను ధరించి దేవతలయట్లను శోభనముగా వెళ్లిపోయినారు.

తరువాత వరుసగా వారిని రోహిణి ఇండ్లలో త్యాకిన వసుదేవుని దేవేరుల ఇండ్లలో, దేవకి గృహములో, తక్కిన బంధువుల గృహములో పెండ్లికొడుకులను చేసినారు. రామకృష్ణులు, ఉద్ధవ సాత్యకులు వరుస పెండ్లి కొడుకులు. ద్వారకలోని వరుసగులు కాని క్షత్రియబాలకు లందరు తోడ పెండ్లికొడుకులు. నగరమున ఎవరికి వారు తమ యింటియందే ఉత్సవము జరుగుచున్నట్లు భావించినారు. నగర మంతయును వీరితోటుంటన్నిట, తమ బిడ్డలకు ఈ ఉత్సవములు జరుగుచున్నట్లు భావించినది. శిశుపాల దంత వక్త్రులు అటుల భావించలేదు. శ్రీ కృష్ణదేవుడు క్షత్రియుడు కాడని వారి అభిప్రాయము. వారు మధురకు వచ్చినది మొదలు శ్రీ కృష్ణుని 'నల్లని!' "అహిర!" "గొల్ల" అనియు సంబోధించుచున్నారు. వారు తన్ను అట్లు సంబోధింపగా శ్రీ కృష్ణదేవుడు నవ్వి యూరుకొనగా వారికి మరియు అలుసు అయిపోయినది. వారు ఉద్ధతులు. వారి అజ్ఞానము అది, బలరామునకు వారిని చూడగా అసహ్యమయిపోయినది. తక్కిన యాదవ కుమారుల దారి ఒక్కటి, శిశుపాల దంతవక్త్రుల దారి ఒక్కటి అయిపోయినది. రోహిణి తన యింటిలో రామకృష్ణులను, ఉద్ధవ సాత్యకులను, పెండ్లికొడుకులను చేసిన రోజున, శిశుపాల దంతవక్త్రులను గూడా బలవంతము పెట్టి, అభ్యంగించి, మంగళించి, తోడ పెండ్లికొడుకులను చేసినది. "శిశుపాల! దంతవక్త్ర! మీ తల్లిదండ్రులు అంగీకరించుట, మీరు గూడ ఇక్కడనే ఉపనయనములు చేయించెదనని నాకును. మీ క్షత్రియులు అందరు అంగీకరింతురు. అన్నలతో చెప్పి వారలచే ఒప్పించెదను నా! మీ తల్లి ఒప్పుకొనదన్నా! వారు అతఃపురమున నున్నారు పోవుచున్నారు. సరే! మీరు తోడిపెండ్లికొడుకులు కాకుంటే, పెద్దవారము, మారి సంతోషించగలము" అన్నది. ఆమె మాటను వారు కాదనలేక పోయినారు. రామకృష్ణులను, ఉద్ధవ సాత్యకులను వరుసపెండ్లికొడుకులను చేసి, తక్కిన కుమారులను తోడి పెండ్లికొడుకులను చేసి, ఆమె వారిని అందరిని ఒక్క వరుసలో పీటలపై గూర్చుండ నియమించినది. శిశుపాలుని శ్రీ కృష్ణునకు ఒక వైపున కూర్చుండ బెట్టవలెనని ఆమె ప్రయత్నము. మేనత్త, మేనమామ బిడ్డలకు ఈ అకారణ వైరములు ఏమిటని ఆమె ఆలోచన. శిశుపాలుడు నేడు శ్రీ కృష్ణుని ప్రక్క కూర్చొనని నాడు. ఇట్లా అన్నాడు: "అత్త! ఈ కృష్ణుడు క్షత్రియుడా!" గొల్ల, నల్లనివాడు, అహిరుడు మరియు హంతకుడు. మేనమామను, గౌరవముగా తన్ను ధనుర్యజ్ఞమునకు చూచుటకు పిలిచిన వానిని, అభిమానిని, మరో వీరుని సంహరించినాడు. అది సంహరించడమా! అశస్త్రుని, తన్ను ఏమి చేయని వానిని సంహరించడము సంహారము కానే కాదు. అది హత్య! అత్తా! ఈ కృష్ణుడు హంతకుడు. ఆతతాయి. ఇతడు క్షత్రియు డేమిటి? ఆ శరీర వర్ణమును చూడు. అది క్షత్రియోచితముగా వున్నదా! అభిజాత్య మాతో ముగా నున్నదా! బృందావనములోని కర్ర ఆ దూడలక్కు ఇతనికి భేద మేమిటి?"

రోహిణి ఏమియు మాట్లాడలేక పోయినది. శ్రీ కృష్ణదేవుని మందహాసము, కోప సంకలితమో, తిరస్కార సూచకమో, హాస్యసమృద్ధమో, ఆమెకు అర్థము కాలేదు. బలవంతుడు శిశుపాలుని దిక్కయినాడు. "శిశుపాల! నేను క్షత్రియుడ నేమిటి? నేను ఎవ్వడను కాదు! నీవు క్షత్రియుడవు. జరాసంధుని పెంపుడు బిడ్డవు. ఈ యౌద్ధత్యము నీకు సహజము. శిశుపాల! నీవు నాకు మేనయత్త బిడ్డవు. కావున బ్రతికిపోయినావు. అత్త! ఇది నీ యిల్లయి పోయినది. కావున గూడ శిశుపాలుడు బ్రతికిపోయినాడు. ముత్తయిదువులు నివ్వెరపోయినారు. శ్రుతదేవ భయపడిపోయినది. "తండ్రీ! వాసుదేవ! నారాయణ! దేవకీనందన! నన్ను చూడు. నేను మేనయత్తను. నాకు కడుపునకు దుఃఖము ఈ శుభసమయములో కల్గించబోకు. తండ్రీ! నిన్ను వేడుకుంటాను" అన్నది.


శిశుపాలుడు గట్టిగ నవ్వినాడు. వికటంగా అట్టహాసం చేసినాడు. "హోసి! అత్తా! హోసి! వసుదేవుని చెల్లెలా! హోసి! శ్రుతదేవ! వీడు ఎవ్వడే! శిశుపాలుడు. వీడు ఎవ్వడే! సునీథాపరనాముడు. వీడు ఎవ్వడే! జరాసంధుని మోహ పుత్రుడు. అట్టివానిని, నీవిని ఈ నన్ను, ఈ గొల్లడు ఏమియో చేయునని యా నీ భయము! హోసి అత్తా! హోసి పిచ్చిదాన! ఎంతటి అల్పబుద్ధివే నీవు" అని మరియు నగలబడిపోయినాడు.

శ్రీ కృష్ణదేవుడు అన్నాడు: "అత్త! నీకు ఒక్కమాట ఇస్తున్నాను. శిశుపాలుడు నీ పుత్రుడు గనుక నీవు మా యింటి ఆడబడుచువు గనుక, ఒక్క వరం ఇస్తున్నాను. ఏ రోజున నన్ను ఈ శిశుపాలుడు వేయి తిట్లు తిట్టునో, ఆ రోజున మాత్రమే అతనిని సంహరిస్తాను."

శ్రుతదేవ కండ్ల నీరు తుడుచుకున్నది. ముత్తయిదువలు తేర్చు తీసుకున్నారు. శిశుపాలుడు విధురధూననంగా, వికటహాసంగా పీటలమీదనుండి లేచిపోయినాడు.

శ్రీ కృష్ణదేవుడు మందహాసం చేసినాడు.

శ్రీ కృష్ణదేవుని ఈ ప్రతిజ్ఞ ఆ హాయంత్రముగనే ఆ నోట నానోట మధుర అంతటను వ్యాపించినది. ఆ వార్తతో పాటు శిశుపాలుని వికట హాసం గూడ మధురలో అంతటా విస్తరించినది. ★



"ఈ గుడ్లమీద కూర్చోలేక ఛస్తున్నాను! డైరీఫారం తీసుకుపోయి పిల్లలుచేయించి తీసుకురండి!"

చిత్రకారుడు: అచ్చి రఘురామరెడ్డి (మద్రాసు)

గుడ్డి  గుఱ్ఱం

త్రోవి రామమోహన శాస్త్రి

పూర్వం పారిజాతపురంలో నాగన్న అనే చాకలి ఒకడుండేవాడు. వాడు చాలా మంచివాడు. పైగా జమీందారుల ఇండ్లలో పని చేస్తూ వుండేవాడు. అంచేత ఆ వూళ్లో వున్న మిగతా చాకళ్ళంతా అతన్ని ఎంతో గౌరవించేవారు. నాగన్న ఆ గౌరవం ఇంపొందేటట్లు చేసుకున్నాడు.


నాగన్నకు చాకిరేవు నుండి బట్టలు చేరవేసుకునేందుకు ఒక గాడిద వుండేది. ఒకసారి దానికి తీవ్రమైన జబ్బుచేసి కొద్దిరోజుల్లోనే మరణించింది. బట్టలు ఇంటికి చేరవేయడం నాగన్నకు ఓ పెద్ద సమస్యఅయి కూచుంది.

ఒకరోజు రాత్రి నాగన్న భార్య అతనితో, "ఇదుగో! నువ్వు మన కులంవాళ్ళలోకల్లా గౌరవస్థుడివని పేరుపడ్డావుగా! అలాంటప్పుడు నువ్వు కూడా అందరిలాగే గాడిదను కొనుక్కుంటే, ఏం బావుంటుంది? నా మాటవిని ఓ మంచి గుఱ్ఱాన్ని కొను" అని సలహా ఇచ్చింది. నాగన్నకు భార్యమాటల్లో సత్యమే ఉన్నదనిపించింది. ఆ మరునాటి నుంచి అశ్వాన్వేషణ ప్రారంభించాడు. అతని అదృష్టం బావుండటంవల్ల 'అతను బట్టలు ఉతికే జమీందారుగారే తాను కొత్త గుఱ్ఱాన్ని కొనుక్కోవడంవల్ల తన పా[illegible] నాగన్నకు చాలా తక్కువ ధరకు అమ్మేశాడు. జమీందారుకు నాగన్న అంటే ఇష్టం ఉండడమే అందుకు కారణం.

ఆ గుఱ్ఱం చాలా బలమైనది, అందమైనది కూడా. నాగన్నకు అదంటే అమితమైన ప్రేమ. తనే దగ్గరుండి దానికి కావలసిన సదుపాయాలన్నీ సమకూరుస్తూ వుండేవాడు. పాపం! ఆ గుఱ్ఱం కూడా ఎంతో ఓర్పుతో తన పనులను నిర్వర్తిస్తూ వుండేది.

నాగన్న చేసిన ఈ నూతన కార్యం ఎవరినీ ఏ విధంగానూ బాధించలేదుగాని, పక్కింటి చాకలి వీరన్న భార్యనుమాత్రం ఈర్ష్యతో దహించేసింది. ఒకరోజున ఆమె వీరన్నతో "ఇదుగో! ఈ నాగన్నగాడూ మనలాంటివాడేగా? మన మాదిరిగా గాడిదనే కొనుక్కోక గుఱ్ఱాన్ని కొనుక్కొని పెద్దగా వెలుగుతున్నాడే-వెలుగు?" అన్నది కోపం పట్టలేక.

"నోర్ముయ్యవే! అయినా అతని జోలి నీ కెందుకు? ఎవరిష్టం వారిది.




అతను మనకంటే గౌరవస్థుడు. పైగా జమీందారుల అండగలవాడు. అలాంటి వ్యక్తిని అలా అనడం బాగుండదు. ఇప్పుడంటే అన్నావుగాని ఇంకెప్పుడు అనకు" అన్నాడు వీరన్న కోపంగా.

భర్తకు ఎదురుచెప్పే ధైర్యం ఆమెకు లేక "హు! గౌరవస్థుడు! రేపీపాటికి వీడి గుఱ్ఱాన్ని మాయం చేయించకపోతే నేనువీరన్నభార్యనే గాదు" అనుకుంది. అనుకోవటమే తడవుగా తన తమ్ముడికి రహస్యంగా కబురుపెట్టింది. తెల్లవారేసరికి పక్కవూరినుండి వూడిపడ్డాడు. రంగన్న. వీడొకపెద్ద గజదొంగ. ఇనుపకోటల్లో పెట్టిన వస్తువునైనప్పటికీ అవలీలగా కాజేసుకురాగల నేర్పరి. పైగా కాస్తాకూస్తా ప్రయత్నాలకు పట్టుబడేరకం కాదుకూడాను.

తమ్ముణ్ణి చూడగానే అతన్ని పిలిపించిందెందుకో వివరించింది వీరన్న భార్య.

"ఇదుగో తమ్ముడూ! గుట్టు చప్పుడు గాకుండా గుఱ్ఱాన్ని మటుమాయం జేసెయ్యి. తరువాతదాన్ని నీ ఇష్టం వచ్చినట్లు చేసుకో" అని చెప్పింది. అందుకు రంగన్న "నువ్వింతగా చెప్పాలా అప్పా! చూస్తావుగా నా ప్రతాపం" అంటూ మీసం మెలిపెట్టాడు.

మరునాటి సాయంత్రం నాగన్న, అతని భార్య బట్టల మూటలను గుఱ్ఱంమీద వేసుకొని ఇంటికి తిరిగి



వచ్చారు. గుఱ్ఱాన్ని బైట నిలిపి మాటలను ఇంట్లోకితీసుకుపోయారు. ఆ అదనుకోసం ఎదురుచూస్తూ గోడచాటున నక్కివున్న రంగన్న చప్పున గుఱ్ఱాన్ని సమీపించి సిద్ధంగా వుంచుకున్న కళ్ళెం తగిలించి ఎగిరి గుఱ్ఱంమీద కూర్చుని ఒక్కదెబ్బకొట్టాడు. గుఱ్ఱం సకిలిస్తూ దౌడుతీసింది. సకిలింపు విన్న నాగన్న బైటికివచ్చి తన గుఱ్ఱం మీద ఎవరోఎక్కి పారిపోవడం చూసి "దొంగ దొంగ" అని అరిచాడు. ఇంకెక్కడి దొంగ. అప్పటికే కనుమరుగైనాడు.

నాగన్న ఆలసించకుండా జమీందారు గారింటికివెళ్ళి, జమీందారుతో తన గోడంతా చెప్పుకుని ఆయన గుఱ్ఱాన్నిమ్మని కోరాడు. తిరిగొచ్చాక మాలిస్ చేసేషరతుమీద గుఱ్ఱాన్ని ఇచ్చాడు జమీందారు. నాగన్న ఆ గుఱ్ఱాన్నధిరోహించి త్రోవలో కనిపించినవారిని అడిగి తెలుసుకుంటూ రంగన్న వెళ్ళిన వైపు శరవేగంగా దూసుకుపోయాడు.

ప్రక్కవూరు చేరుకునేదాకా రంగన్నను కలుసుకోలేక పోయాడు నాగన్న. గుఱ్ఱాన్ని ఇంటికి నడిపించుకుపోతున్న రంగన్నను నిలేసి, "ఏయ్! ఈ గుఱ్ఱం నాది. మర్యాదగా నాది నాకిచ్చెయ్యి" అని అరిచాడు.

"ఎవడ్రా నువ్వు? ఇది నాగుఱ్ఱం. చిన్నప్పట్నుంచి నేను దీన్ని పెంచుకుంటున్నాను" అంటూ రంగన్న మీసం మీద చెయ్యివేశాడు. అక్కడేవున్న నలుగురైదుగురు రంగన్న అనుచరులు తమ యజమానిని బలపరిచారు.

చాలాసేపటివరకు, నాగన్న–రంగన్నల పోట్లాట ముమ్మరంగా సాగింది. ఎటూ తెగక చివరకు ఇద్దరూ ఆవూరి న్యాయాధికారివద్ద హాజరయ్యారు. రంగన్నతో అతని అనుచరులు కూడా వెళ్లారు.

"అయ్యా! ఈ గుఱ్ఱం నాది. దీన్ని నేను చిన్నప్పట్నుంచి పెంచుకుంటున్నాను. కాని ఇప్పుడితనెవరో వచ్చి ఈ గుఱ్ఱం తనదని పోట్లాడుతున్నాడు. న్యాయం చిత్తగించాలి. మీరు నా మాటమీద నమ్మకం లేకపోతే నా మిత్రుల నడగండి" అన్నాడు రంగన్న న్యాయాధికారితో. రంగన్న అనుచరులు—"రంగన్న చెప్పింది నిజం" అని అరిచారు.

"నీవేం చెప్తావోయ్" అడిగాడు న్యాయాధికారి నాగన్నను.

"నేను పారిజాతపురం చాకలివాణ్ని. నన్ను నాగన్న అంటారు దొరా! ఇప్పుడితనెత్తుకువచ్చిన గుర్రాన్ని నేను మా వూరి జమీందారుగారి వద్ద కొనుక్కున్నాను. బట్టలు మోసేందుకు ఉపయోగించుకుంటున్నాను. ఇంతకుముందే నేనూ, నా భార్యా బట్టల మూటలను తీసుకుని ఇంటికి వచ్చాం. మూటలను లోనికి తీసుకుపోగాచూసి ఇతను గుర్రం ఎక్కి పారిపోయివచ్చాడు. నే నెక్కివచ్చిన గుర్రం జమీందారుగారిది.

గుడ్డి గుర్రం

న్యాయం చెప్పండి" అన్నాడు నాగన్న వినయంగా.

"ఏమయ్యా! దీనిని నీవేపనికి ఉపయోగించుకొంటున్నావు?" అని అడిగాడు న్యాయాధికారి రంగన్నను.

"స్వారికి..." అన్నాడు రంగన్న.

న్యాయాధికారి కొన్ని క్షణాల పాటు గుర్రాన్ని నిశితంగా పరిశీలించి బుజంమీది ఉత్తరీయాన్ని గుర్రం మొహంమీద కప్పివేసి రంగన్నతో "నీ గుర్రానికి ఏ కన్ను గుడ్డిదోయ్" అన్నాడు. రంగన్న కొన్ని సెకండ్లు ఆలోచించి, "ఎడమకన్ను" అన్నాడు.


"పారిజాతపురంనుంచి వచ్చిన నాగన్న తన గుర్రాన్ని తీసుకుపోవచ్చు" అన్నాడు న్యాయాధికారి. నాగన్న న్యాయాధికారికి ధన్యవాదాలుచెప్పి పుచ్చపువ్వవంటి పండువెన్నెలలో రెండు గుర్రాలతోటీ తన వూరికి పయనమైనాడు.

"పిచ్చివాడా! ఈ గుర్రానికి గుడ్డితనం లేదోయ్! చిన్నప్పట్నుంచీ నీవు దీన్ని పెంచుతున్నా నీ గుర్రం కళ్ళు గుడ్డివో కావో నీకు తెలీకపోవడం ఆశ్చర్యంగా లేదూ? నీ నేరానికి శిక్షఅనుభవించక తప్పదు" అన్నాడు న్యాయాధికారి రంగన్నతో. "అందుకుసిద్ధంగావున్నాను. కాని తమరు ప్రత్యేకించి నీ గుర్రానికి ఏ కన్ను గుడ్డిదని నన్నే అడగటంలోని ఆంతర్యం ఏమిటి?" అని అడిగాడు రంగన్న.

"నీవు నీ గుర్రాన్ని స్వారికి వుపయోగించుకుంటున్నానని అన్నావు. అతను బట్టలు మోసేందుకు వాడుకుంటున్నానన్నాడు. స్వారి గుర్రానికీ బట్టలుమోసే గుర్రానికీ తేడా వుంటుందని నీకు తెలిసివుండదు. స్వారి గుర్రం మూపుపై వుండవలసిన చిహ్నాలకు బదులు రెండువైపులా బరువులు కట్టిన లావుపాటి త్రాళ్ళు ఒరుసుకుపోయిన గుర్తులు నేనాగుర్రం మూపుపై చూశాను. ఆ గుర్తులే నువ్వు అబద్ధ మాడుతున్నావని రుజువుచేసినై" అని వివరించిన న్యాయాధికారి పెదవులపై మందహాసం మెరిసింది. ★

కుటుంబ నియంత్రణం
గర్భనిరోధానికి
స్త్రీలు సేవింపదగిన ఔషధము స్పెక్ టేబ్‌లెట్స్ (రిజిష్టర్డ్) గర్భము రాకుండేందుకు తేలికదానోటిలో వేసుకొనిమింగేమందు 12 రోజులు మందు వాడిన యెడల గర్భధారణ కాకుండా చేయును..
పూర్తికోర్సు పాకెట్టు 24 మాత్రలు వెల రు 12/- వి.పి.పి. అదనము
ప్రతిచోట దొరుకును
ఇండియాలోను, విదేశాలలోను ఈమందువాడినవారు అయాచితంగా అనేక యోగ్యతాపత్రములను పంపియున్నారు...


SEENU & CO.
28 K TANDAVARAYA GRAMANI ST - MADRAS-21.
GRAMS. ORCAS. (ESTD 1946), PHONE 55357.
(ADVT. PERMITTED UNDER G.O. MS. NO. 1181 HEALTH)



దక్షిణ ఇండియా ఆఫీసు: 6/149 బ్రాడ్వే మద్రాసు-1.

చాటు కథా మంజరి

శ్రీ కృష్ణదేవరాయలు

శ్రీ కృష్ణదేవరాయలు తెలుగుతల్లి చల్లనికడుపుపంట. తెలుగు పలుకుల కలికి అదృష్టరేఖ. అష్టదిగ్గజములని పేర్వడసిన కవితల్లజుల పూర్వజన్మపుణ్యము.

ఆయన కవిరాజు. రాజకవి. కవి పండిత పోషకుడు. భాషాపోషకుడు. కళోద్ధారకుడు, సాహితీసమరాంగణ చక్రవర్తి. కారణజన్ముడు.

ఇంతటివాడు గనుకనే ముద్దు పలుకుల ముక్కుతిమ్మన 'కృష్ణరాయడను పేర నాదినారాయణుండు' జనన మందినాడని వాక్రొన్నాడు.

కృష్ణరాయల రాజధాని హంపీ విజయనగరము. ఈనాటికీ పురాభవవైభవస్మృతులై హంపీ నగర శిలలు సంచారులకు విషాదగీతికలు వినిపించుచున్నవి.

ఈ హంపీ విజయనగరము రాజధానిగా, తిమ్మరుసు ధీయుక్తిశక్తిగా, అష్టదిగ్గజముల మధురోక్తులు రక్తిగా పదహారవశతాబ్ది పూర్వార్థమున నరసింహ కృష్ణరాయలు దక్షిణ హిందూస్థానము నంతనుపాలించెను. స్వయముగా ఆముక్తమాల్యద అను తెలుగు పద్య ప్రబంధము, మదాలస చరిత్ర అను సంస్కృత గ్రంధము రచించినాడు. ఆముక్తమాల్యదలో ఈ రాజకవి తనను గురించి తెలుగు భాషనుగూర్చి

'తెలుగదేలయన్న దేశంబు తెలు గేను
తెలుగు వల్లభుండ తెలుగొకండ
ఎల్లనృపులు గొలువ నెరుగవే బాసాడి
దేశభాషలందు తెలుగు లెస్స.

అని పేర్కొన్నాడు.

ఈ మహనీయునిగూర్చి తెనాలి రామకృష్ణకవి,



బెజవాడ సదానందం

'నరసింహ కృష్ణరాయని
కరమరుదై కీర్తి వెలయు కరిభిద్గిరిభి
త్కరి కరి భిద్గిరి గిరిభి
త్కరిభిద్గిరిభిత్తురంగ కమనీయంబై అని
వర్ణించినాడు.'

ఇలాగే అనేకులైన కవులు కృష్ణరాయనిగురించి మధురమైన చాటుధారలు వెలయించినారు.

అబ్జముఖీమనోజ ! నరసాధిప నందన !
కృష్ణ ! నీ యశం
బబ్జభవాబ్జజాబ్జనయనాబ్జ విలాసము నీ
వితీర్ణమం
బబ్జజరాబ్జ జాబ్జనయనాబ్జ విలాసము నీ
పరాక్రమం
బబ్జభవాబ్జజానయనాబ్జ విలాసము
చిత్ర మిద్ధరన్.

కృష్ణానదివద్ద ఒకమారు తురుష్కులకు కృష్ణరాయలకు ఘోరమైన పోరు జరిగెను. కృష్ణదాటి ఏనుగులపై తురుష్కులు ఈవలి ఒడ్డుకు వచ్చునరికి సైనికులు ప్రవాహమున కొట్టుకొనిపోయినారు. ఏనుగులు మాత్రము వచ్చి కృష్ణరాయని పక్షమున చేరిపోయినవి. కృష్ణానది కృష్ణరాయల విజయ కారణమైనది. అప్పుడు ఒక కవి,

నరసింహ కృష్ణరాయా
దురమున నీ పేరుపేరు తురకల జంపెన్
కరిరాజవరదుడంచును
కరిఘటలటు మిమ్ము జూచి గ్రక్కున వచ్చెన్.

అని వర్ణించినాడు. కృష్ణరాయల కాలమున పల్లెప్రజలు:

"కొండవీడు మందేరా కొండపల్లి మందేరా
కాదని ఎవ్వడు వాదుకు వచ్చిన
కటకందాకా మందేరా."

అనే ధీమాతో పాటలు పాడుకొనేవారు.

రాయలు చతురంగపుటాటలో మేటి. ఆయనకు సాటిరాదగినవాడు బొడ్డుచర్ల తిమ్మనమంత్రి ఒక్కడే.

శత సంఖ్య లౌక్కుడైనను
సతతము శ్రీకృష్ణరాయ జగతీ పతితో
చతురంగ మాడి గెల్చును
ధృతిమంతుడు బొడ్డుచర్ల తిమ్మన బళిరే.

శ్రీకృష్ణదేవరాయని గురించి విని
పించు అనేక చాటువులలో రెండు.

శరసంధానబలక్షమాది వివిధైశ్వర్యంబు
లుం గల్గి దు
ర్వార షండత్వబిలప్రవేశకలన బ్రహ్మ
ఘ్నతల్ మానినన్
నరసింహక్షితి మండలేశ్వరుల నెన్నంగా
వచ్చునే సాటిగా

చాటుకథామంజరి

నరసింహ క్షితి మండలేశ్వరుల
కృష్ణారాజకంఠీరవా,
కాశియు నీకరాని సరిగాదు నృసింహుని
కృష్ణరాయ! యా
కాశిని జచ్చువారికిని గల్గును జేతికి
బుర్రె నీ మహా
గ్రాసిని గండతుండెములుగా మృతి
బొందిన వైరికోటికిన్
ఖాసురరాంభకుంభకుచభారము
లబ్బెడునేమి చిత్రమో.

శ్రీ కృష్ణదేవరాయలు ద్వార కలో శ్రీకృష్ణునివలె తనువు చాలించినాడని కవు లనేకులు కన్నీటిచాటు ధారలు వెలయించారు. రాయలు మరణించినపిమ్మట గజపతులు రాయలరాజ్యముపై దండెత్తివచ్చినారు. అప్పుడు అల్లసాని పెద్దన గజపతికి

రాయరాహుత మిండరాచ యేనుగు వచ్చి
యారట్లకోట గోరాడునాడు
సంపెట నరపాల సార్వభౌముడు వచ్చి
సింహాద్రి జయశిల జేర్చునాడు
సెలగోలు సింగంబు చేరిధిక్కృతిగంచు
తబ్బిబ్బుల గరుల ఢీ కొల్పునాడు.
ఘనతర నిర్భర గండపెండెర మిచ్చి
తూతురాయల కొనగూర్చునాడు.
ఒడ తెరుంగవొ చచ్చితో యుర్విలేవొ
చేరజాలక తలచెడి జీర్ణమైతో
కన్నడం బెట్లు సొచ్చెదు గజపతీంద్ర
తెలిచి నిలు తక్కసొచ్చిన తెలుగుదోప

అని వ్రాసి పంపగా తలవంపులై గజపతి తిరిగిపోయినాడు.

అల్లసాని పెద్దన మహాకవికి, శ్రీకృష్ణదేవరాయలకును గల అనుబంధము ఇంతింతన రానిది. రాయల నిర్యాణకాలమున పెద్దన ఆలపించిన ఈ విషాదగీతిక మరపురానిది.

ఎదురైనచో తన మదకరీంద్రము నిల్పి
కేలూత మొసగి యెక్కించుకొనియె
మనుచరిత్రం బందుకొనువేళ పురమేగ
పల్లకి తనకేల బట్టి యెత్తె
గోకటగ్రామాద్య నేకాగ్రహారంబు
లడిగిన సీమలయందు నిచ్చె.
బిరుదైన కవి గండపెండేరమునకీవె
తగుదని తానె పాదమునతొడిగె
ఆంధ్ర కవితాపితామహ అల్లసాని
పెద్దన కవీంద్రయని నన్ను బిల్చునట్టి
కృష్ణరాయలతో దివి కేగలేక
బ్రదికియున్నాడ జీవచ్ఛవంబనగుచు.

అంతటి మహనీయుడు కృష్ణదేవ రాయలు! ★

మీ మోటారు బండిని ఎం.జి.ఐ.డి.

వారివద్ద తప్పక భీమా చేయండి. ఇందువలన యెటువంటి బండ్లకైన కలిగే అన్ని రకములైన ప్రమాదములకు పూర్తి రక్షణ లభించును. అనేకవిధములైన పాలిసీలు సరసమైన రేట్లలో యివ్వబడును.

క్లెయిములు వెంటనే పరిష్కరింపబడును.

వివరములకు:
ది మైసూరు గవర్నమెంటు ఇన్సూరెన్సు డిపార్టుమెంటు
వారిని గాని లేక మీ సమీపమందలి యేజెంటునుగాని
సంప్రదించండి.

ఇద్దరన్నదమ్ములు

టి. సత్యనారాయణమూర్తి

ప్రాచీనకాలంలో ఒక ఊరిలో ఇద్దరన్నదమ్ము లుండేవారు. పెద్దవాడు ధనధాన్యాదులతో, సిరి సంపదలతో తులతూగుతూవుంటే, చిన్నవాడు దరిద్రంతో అన్నానికి ఆతృతపడుతూ వుండేవాడు. ఆ వూరి వారంతా ఉగాది పండుగను ఎంతో వేడుకగా చేసుకుంటున్నారు. పాపం చిన్నవాని ఇంట్లో ఆ రోజున పొయ్యిలో పిల్లికూడ లేవలేదు. అన్నవద్దకువెళ్ళి ఒక శేరు బియ్యం బదులు అడిగాడు. అన్నగారు మొండి చేయి చూపించి పంపాడు. పాపం తమ్ముడు నిరాశలో తలవంచుకుని తిరిగి వస్తున్నాడు. దారిలో పుల్లలు మోసుకొచ్చే ఒక ముసలివాడు అతనికి ఎదురై "ఎక్కడికి వెడుతున్నావబ్బాయ్? ఏదో కష్టదశలో వున్నట్టున్నావు?" అని అడిగాడు.

తమ్ముడు, ముసలాడికి తనకథను వినిపించాడు. కథ విని ముసలాడు "చూడు అబ్బాయి! ఈ పుల్లల మోపు నా ఇంటికిచేర్చి సహాయం చేయగలవా" అన్నాడు.

పాపం తమ్ముడు పరోపకారి గాబట్టి ఆ పుల్లలకట్టను తన నెత్తిన పెట్టుకొని ఆ ముసలాడి ఇంటికి చేర్చాడు.

ఇంటికి వెళ్ళిన పిమ్మట ముస



ఇద్దరన్నదమ్ములు

లాగు అతనికి ఒక బొబ్బట్టు ఇచ్చి "ఇదిగో ఈ బొబ్బట్టు తీసుకొని ఆ మందిరం వెనుకభాగంలోఉన్న అడవికి వెళ్లు. అక్కడ ఒక సొరంగము కనిపించును. అందులో ఎంతోమంది మరుగుజ్జవాళ్ళుంటారు. వాళ్లకు బొబ్బట్లంటే ఎంతో ఇష్టం. ఎంత ధరైనా ఇచ్చికొంటారు. కనుక దానిని అడగగానే వాళ్ళకు ఇచ్చివేయి. బేరమాడవద్దు. తరువాత వాళ్ళు నీకేమి కావాలని అడుగుతారు. డబ్బు, దస్కం కావాలని అడుగవద్దు. ఒక రాతి తిరగలి ఇమ్మని అడుగు. దాని మహిమ ముందు ముందు నీకే తెలియగలదు" అన్నాడు.

ఆ ముసలివానివద్ద సెలవు తీసికొని తమ్ముడు మందిరం వెనుకవైపుకు వెళ్లాడు. అక్కడ అడవిలో ఒక సొరంగం ఉన్నది. దాంట్లో నుండి కొందరు మరుగుజ్జు వాళ్లు వస్తూపోతూ ఉన్నారు. వారిలో కొందరు ఒక బొప్పాయి చెట్టును వారి సొరంగంలోకి ఈడ్చుకుపోతున్నారు. అది వాళ్ళకు ఎంతో కష్టంగా ఉంది. అందువల్ల అంచెలంచెలుగా లాక్కుపోతున్నారు. తమ్ముడు వాళ్ళతో కాస్త సహాయపడతానని చెప్పి ఆ చెట్టును చేత్తో పట్టుకువెళ్ళి సొరంగంవద్ద పడేశాడు. అక్కడికి వెళ్ళడంతోనే అతనికి సన్నని కంఠధ్వని వినిపించింది. "రక్షించండి! రక్షించండి!!" అని. తమ్ముడు అటూ ఇటూ కంగారుగా చూచేసరికల్లా అతని కాలి వేళ్ళమధ్యనుండి ఒక మరుగుజ్జు వచ్చాడు. వెంటనే తమ్ముడు ఆ మరుగుజ్జును లేవదీశాడు. అతడు ఆ మరుగుజ్జు వాళ్ళ రాజుగారి కుమారుడు.

తరువాత ఆ మరుగుజ్జు రాజపుత్రుని దృష్టి తమ్ముని చేతిలో ఉన్న బొబ్బట్టుమీద పడింది. "అది నాకిస్తావా దానికి బదులు ఎన్నో నగలు ఇస్తాను" అన్నాడు రాజుకొడుకు. తమ్ముడు ముసలివాని మాట మరువలేదు. బొబ్బట్టుకు బదులుగా రాతి తిరగలి ఇమ్మని అడిగాడు. మరుగుజ్జు వాళ్ల రాజు తన కొడుకును సంతోషపెట్టడానికని బొబ్బట్టు తీసికుని దానికి బదులుగా రాతి తిరగలి ఇచ్చాడు. తమ్ముడు తిరగలి దొరికిందని సంతోషంతో గబగబా వెళ్లిపోతున్నాడు. అతన్ని వెనక్కు పిలిచి రాజు ఇలా అన్నాడు: "ఇదిగో ఈ తిరగలి మా రాజ్యంలోకల్లా ఎక్కువ విలువైన వస్తువు. దీన్ని అతి జాగ్రత్తగా వాడాలి సుమా! దీన్ని కుడిచేతి వైపుకు తిప్పావంటే నీవడిగిన వస్తువులు పదార్థములు అన్నీ వస్తాయి. మరల దానిని ఎడమ చేతివైపుకు తిప్పనంతవరకు అందులోనుండి పదార్థాలు వస్తూనే ఉంటాయి. అగవు. ఈ సంగతి మాత్రం మరువకు సుమా!"

మూడవ తరగతి రైలుపెట్టెలో జనం క్రిక్కిరిసి ఉన్నారు స్థలం లేక. ఇంతలో గభాలున ఒకడిలా అన్నాడు:

"ఏయ్‌నీకుబుద్ధి లేదూ? ముందు జేబులోనుంచి చేయితియ్!"

"నా జేబులో చేయిపెట్టి, పైగా నన్నే దబాయిస్తావా? రాస్కెల్, తంతా" నన్నాడు రెండవవాడు.

వారిద్దరి ముందున్న ఒక పెద్దమనిషి—

"నాయనలారా! మీ కంత తన్నుకోవాలని ఉంటే, ముందు మీ చేతుల్ని నా జేబులోనుంచి తీసేసి మరీ తన్నుకోం"డని చెప్పాడు.

—"కె ఆర్కే" (విశాఖపట్టణం)

తమ్ముడు తిరగలి తీసుకొని ఇంటికి వచ్చాడు. అతనిభార్య ఆకలి దప్పులతో అతని రాకకు ఎదురు చూస్తూ కూర్చున్నది. భర్త ఉత్త చేతులతో రావటం చూచి ఒక నిట్టూర్పు విడిచింది. భర్త వచ్చీ రావడంతోనే భార్యతో "తొందర తొందరగా చాప పరువు" అన్నాడు. భార్య చాప పరిచింది. వెంటనే తిరగలిని దానిమీద పెట్టి కుడిచేతివేపుగా తిప్పి "పంచభక్ష్య పరమాన్నాలూ కావా"లన్నాడు. ఈవిధంగా కోరిన వస్తువల్లా పొందగలుగుతున్నాడు.

తరువాత, తమ్ముడు తిరగలి సహాయంతో మేడలు, గుఱ్ఱాలు, బండ్లు, దాసదాసీలు, సమస్త సౌకర్యాలను పొందకలిగాడు. సంతోషంతో ఇరుగు పొరుగును, ఊరందర్నీ పిలిచి విందు చేశాడు. ఆ విందులో ఇదివరకు ఆ ఊరివారు ఎవరూ తిని ఎరుగని రకరకాల పిండివంటలు, భోజన పదార్థాలు పెట్టించాడు.

ఇదంతా చూచేసరికి అన్నగారికి అసూయకలిగింది. "ఒక్క పూటలోనే ఇంతధనవంతు డెట్లా అయ్యా" డని చింతించసాగాడు. ఏమైనాసరే తెలుసుకోవాలనుకున్నాడు. ఆ రాత్రిపూట గుమ్మం వద్దకు వచ్చి

(60 వ పేజీ చూడండి)

సినిమా

శ్రీ ఎ ఎస్ ప్రొడక్షన్స్‌వారి 'పాపాల భైరవుడు' (అనువాద) చిత్రంలో అంజలి, దేవిక, సంధ్య, బాలాజీ, వీరప్ప నటిస్తున్నారు. ఇది జానపదం మాటలు పాలగుమ్మి పద్మరాజు, పాటలు పద్మాది, వర ప్రసాద్, సంగీతం పామర్తి త్వరలో విడుదల కాగలదని తెలుస్తుంది

* * *

పి ఎస్ వి పిక్చర్స్‌వారి 'విక్రమవీరుడు' మరో (అనువాద) చిత్రం ఫిబ్రవరి చివరి వారంలో విడుదల కానున్నది అంజలీదేవి, ఎం ఎన్ రాజం, కమలాలక్ష్మణ్, జెమిని గణేశన్, తంగవేలు, వీరప్ప, నంబియార్ నటిస్తున్నారు మాటలు, మహారధి, మాటలు ఆనిసెట్టి, సంగీతం కోదండపాణి

* * *

శ్రీ గంగాధర్ ఫిలిమ్స్‌వారి 'నిరపరాధి' త్వరలో విడుదల కానున్నది జి. వరలక్ష్మి, రాజసులోచన, శివాజి, శ్రీరాం నటిస్తున్నారు మాటలు తాండ్ర సుబ్రహ్మణ్యం పాటలు వేణుగోపాల్, సంగీతం ఎమ్ రంగారావు, నిర్మాత గల్లా గంగాధరనాయుడు.

* * *

ఎస్ పి. పి. పిక్చర్స్‌వారి 'జాలీనోట్' లో దేవ్ ఆనంద్, మధుబాల, ఓం ప్రకాశ్, హెలెన్, బి. పి. గుప్తా, మదన్‌పూరి నటించారు ఓ పి నయ్యర్ సంగీతం, శక్తిసామంత దర్శకత్వం వహించారు ఆంధ్రప్రదేశ్‌లో ఈ చిత్రం విడుదల అయింది

* * *

రఘురాం ఫిలిమ్స్ వారి 'గురుదక్షిణ' ఔట్ డోర్ షూటింగు జనవరి 31 వ తేది సామర్లకోట వద్ద జరిగింది కృష్ణకుమారి, చలం అందులో పాల్గొన్నారు ఆ కార్యక్రమం తిలకించడానికి దర్శకుడు తాతినేని ప్రకాశరావు, బి సరోజాదేవి, రాజేంద్రకుమార్ కూడా వచ్చారు జూన్ నెలాఖరుకు ఈ చిత్రం పూర్తి చేస్తామని దర్శకుడు కె హేమాంబరధరరావు తెలిపారు సంగీతం టి చలపతిరావు. ఛాయ వాగేశ్వరరావు, కళ 'మాటలు ప్రత్యగాత్మ పాటలు శ్రీశ్రీ.

* * *



శాంతికళా ఫిలిమ్స్‌వారి "శాంత"లో కృష్ణకుమారి, గుమ్మడి.



శాంతికళా ఫిలిమ్స్‌వారి 'శాంత'లో అంజలి, చలం.

వార్తాభరణం

బి. ఎ. (కళ్యాణి పిక్చర్స్, సెంట్రల్ స్టూడియో) సుబ్బారావు దర్శకత్వంలో 'భీష్మ ప్రతిజ్ఞ' చిత్రం తయారవుతున్నది. భీష్ముడుగా ఎన్. టి. రామారావు నటిస్తున్నారు. నాగేశ్వరరావు కూడా నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం (?) పెండ్యాల నాగేశ్వరరావు నిర్వహిస్తున్నారు.

* * *

తేజావారి 'ఇల్లో పెళ్లి' చిత్రం తుది ఘట్టంతో విడుదల కాగలదు. బాలయ్య, రమణమూర్తి, కృష్ణకుమారి, పార్వతి, రమణారెడ్డి ప్రభృతులు నటిస్తున్నారు. ఆదిపెట్టి రచన, రమేష్‌నాయుడు సంగీతం, కె. ఎస్. ప్రకాశరావు దర్శకత్వం నిర్వహిస్తున్నారు.

* * *

కృష్ణా చిత్ర వారి 'బావ మరదళ్లు'లో రమణమూర్తి, కృష్ణకుమారి ప్రముఖ పాత్రలు. దర్శకుడు పద్మనాభరావు. ఈ నెలలో విడుదల అయిన చిత్రమిది.


'అడవి బ్రతుకులు' ఎస్. ఎస్. ప్రొడక్షన్స్ వారి చిత్రం. దర్శకుడు వి. మధుసూదనరావు. జగ్గయ్య, రమణమూర్తి, జమున నటిస్తున్నారు. సంగీతం టి. గోపాలం.

* * *

పంచదీప్ చిత్రవారి ఆ హిందీ చిత్రాన్ని శ్రీ వసంత్ జోగ్లేకర్ డైరెక్టు చేశారు. ఆయన సతి సుమతీజోగ్లేకర్ కథ రచించారు.

తెంగుసూరులో ఒక మిల్లు సూపర్‌వైజర్ తల్లి, భార్య జానకి, కుమార్తె చాందా ఉన్నారు. విహారానికి జానకి ఇల్లంతా దివ్యంగా ఉంచే రాము 'మరణించినట్టు' వార్త వినవస్తుంది. ఒక సర్తిని అతను హత్య చేసినట్లు వదంతి. రాము కుటుంబం తెంటాయి చేరుతుంది. ఒక పోలీసు ఇన్‌స్పెక్టరు చాందా ప్రేమిస్తుంది. అయితే అన్నయ్య గుడ్డిదయ్యేసరికి చాందా ఒక హోటలులో నాట్యం చేసి సంపాదిస్తూ ఉంటుంది. రాము అసలు మరణించనే లేదు. తెంగుసూరు నుంచి పారిపోయి ఆ దేశ హోటలులో మారు రూపంలో వుంటున్నాడు. హోటలు యజమాని చాందాను నిర్బంధించబోగా రాము వచ్చి రక్షించి జానకి యింట్లో దిగవిడుస్తాడు. దీపావళికి రాము అక్కడే వుండి వెళ్ళిపోతాడు. అంతటితో ఇరుగుపొరుగు జానకి శీలాన్ని శంకిస్తారు. ఇంతలో రాము హత్య చేశాడన్న సర్తి బ్రతికివున్నట్టు తెలుస్తుంది. రాముపై నేరం మాఫీఅవుతుంది. కుటుంబం తిరిగి కలుస్తుంది. శ్రీ జి. డి. మాడ్గూల్కర్ స్క్రిప్టు రచించారు. శ్రీ సి. రామచంద్ర సంగీతదర్శకుడు.

★



శ్రీకాంత్ ప్రొడక్షన్స్ "నటీసులోచన"లో అంజలీదేవి.

సరిగమలు

ఆర్ట్ ప్రసాదరావు....

ప్రసాద్ ఆర్ట్ ప్రొడక్షన్స్ అంటే ఒక సినిమా సంస్థ అంటారు కొందరు — ఒక విజయవంతమైన నిర్మాత అంటారు మరి కొందరు. ఈ రెండూ నిజగానే అనుమానాలు వెంకటసుబ్బారావు అంటారు అందరూ


ఈ ఆర్ట్ ప్రసాదరావుగారు చేసే ప్రతిపనీ ఆయనంత హుందాగా, హార్మ్యంగా, పొందికగా ఉంటుంది. తూచి తూచి అడుగు వేసే చిత్రలోకంలో విజయవంతమైన చిత్రాలు (ఇల్లరికం) తీసిన ఆయన ఇప్పుడు తీస్తున్న చిత్రం నిజంగా చిత్రంగానే ఉంటుందని సినిమానవులు నిగ్గరగానే అనుకుంటున్నారు. అత్యాధునికమూ, శాస్త్రీయమూ అయిన యువకుల కథ దీని కథ. ఒకలకు పత్ని పూజాప్రతుడైన యువకుడు నడచిన, నడిపించిన కథ తను వేగంతో, రాగంతో నడిపించామని నిర్మాత శ్రీ రావు అన్నారు

* * *

శ్రీ శ్రీ పాటల బాణీ

నింగి జెనకునిగుడ్డిన మాపులు మనో మాత్రంగా పితా లోకంలో ఎప్పుడూ నిలోకం. గాత్రమాత్రంగా ప్రాదేశికాధ్యాపక లేదు. 'నేను సైతం ప్రపంచాగ్నికి సమిధ నొక్కటి ఆహుతిచ్చాను' అంటున్నట్లు సుస్థిర యుక్తంగా సిగరెట్ పట్టు పెట్టిన్నటిని కలిపి శ్రీ శ్రీ గా ఊహించుకుంటారు 'చిత్ర' కారులు. కాని శ్రీ శ్రీ ద్విజుడు అయినా రెండు జన్మలలోను మహాకవి గానూ మహాప్రస్థానం నాడూ, నేడు ప్రాదేశికాధ్యాపనాల్లోనూ అతనిస్థానం అతనిదే. 'నిజంగానే మానవత్వం ' అని ఆవేదించిన ఆ శ్రీ శ్రీ—'జయభేరి' వంటి చిత్రాలలో 'మానవులిల మహానుభావుడు' అంటూ కీర్తించిన ఈ శ్రీ శ్రీ ఒకడే. మారింది ఆ స్థానం ప్రస్థానం కాదు

★



ఫిల్మాలయా వారి 'హమ్ హిందుస్తానీ'లో జయ్‌ముఖర్జీ, హెలెన్.

[illegible]

[illegible] [illegible] [illegible] [illegible]! [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] వాతావరణం—దానికి తోడుగా [illegible] [illegible] [illegible], [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]—[illegible] గోడలు.

అది [illegible] కావచ్చు [illegible] [illegible] కావచ్చు అమధ్యనిశీధిలో ఆ చీకటి వీధిలో [illegible] [illegible] [illegible] [illegible]—

పొగాలం దావురించి, మొహమంతా [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ఆ చీకటి కడుపులో కదుల్తున్న [illegible] పిండం—ఎవడోవాడు. ఏమిటో కథ

'హేమా .' అరచాడు ఈ హేమా. [illegible] [illegible] వేడినెత్తుటి [illegible] [illegible] [illegible] సారం గర్జించి నిల్చిణే మృగరాజులా గాండ్రిం చాడు [illegible]

[illegible] [illegible] [illegible] వేళలమధ్య [illegible] [illegible] రాజమధ్యమదిక్కు [illegible] [illegible], సింగం [illegible] మధ్య [illegible] హరిణంలా— [illegible] [illegible] [illegible] [illegible] చూస్తూ చూస్తూఉన్నా ప్రాణాలు [illegible] అంత [illegible] మేసువాల్చి—కొంత వరకే [illegible]. [illegible] [illegible] [illegible] [illegible]

[illegible] వాడి కత్తి నేలరాలింది [illegible] కంటిచూపు మంట [illegible] ఆశ్చర్యం అను మానం కళ్లల్లో చోటు చేసుకున్నాయి

"ఆ! ఎవరే నువ్వు హేమవుకాదూ చెప్పు ఎవరే నువ్వు.. " అని గర్జించాడు [illegible] మరి [illegible] [illegible] ఆమె పెదవి మెదల్లేదు అతని బాధ వదల్లేదు

[illegible] [illegible] [illegible] అలా [illegible] [illegible] వాడి [illegible] ఆమె ముదుటి [illegible] [illegible] [illegible] అతని ఆక్రోశం [illegible] [illegible] [illegible] [illegible]

అదే చీకటి, అదేరాత్రి. అర్థరాత్రి అదృశ్యం అంతటిలో అయిపోయింది.

'[illegible]' [illegible] [illegible], '[illegible]' [illegible] [illegible], '[illegible]' [illegible] [illegible] [illegible], '[illegible]' [illegible] [illegible] [illegible], 'ఏమమ్మా ఇది సినిమా' అని హెచ్చరించాయి

ప్రసాద్ ఆర్ట్ ప్రొడక్షన్స్‌వారి తృతీయ చిత్రం [illegible] పై [illegible]. చిత్రానికి ఇదమిత్థంగా నామ కరణం జరగలేదు దర్శకుడు ప్రత్యగాత్మ, రచన శ్రీశ్రీ, సంగీతం రాజేశ్వరరావు

ఆ [illegible] [illegible] అతగాడుగా [illegible] [illegible], హేమగా [illegible] 'ఆమె'గా కృష్ణ కుమారి కృషి చేశారు

నాగేశ్వరరావు, గిరిజ, రేలంగి, గుమ్మడి, రమణా రెడ్డి [illegible] కూడా నటిస్తున్న ఈ చిత్రం తెలుగు తెరకు సరికొత్త కథ [illegible]. ★

పిలుపులో సొగసు

నితాంతలతాంత సురభి వసంత సీమ—ప్రశాంత సాయం సమయం ఇద్దరు ప్రేయసీ ప్రియుల హృదయ వీణల ఏకరాగ సమన్వయం ఆ రాగం పరస్పర హృదయానుమనరాగం ! దాన్ని 'అనురాగం' అంటే అందరికీ తెలుస్తుంది

'పిలువని పిలుపులు — ఇవి
తెలియని పిలుపులు —
మనసులు కలిపే తీరులలో
సొగసులు తమకే తెలియాలి —
మాటలు నేర్చిన పాటలివే
మనసు తోచిన బాటలివే —'

ఇలా పాట అనురాగంలో అన్యోన్యంగా వినిపిస్తున్నది ఏదో ప్రేమకథ సుఖానికీ దుఃఖానికీ పోటాపోటీని తీయండీయని పాటల బాటల వడి ముందుకుసాగుతున్న ఆ వసంతోపవనంలా పరువంతో పరిమళిస్తూ పరవశింప చేస్తున్నది

ఇటీవల అప్పుడప్పుడు ఈ యువ ప్రేమికులు అక్కడక్కడ సినీ మానవులకు ఎదురవుతూ తమ 'పెండ్లి పిలుపు' కోసం మార్చిలో నవయుగా సి వి యస్ ప్రొడక్షన్స్ ద్వారా పంపిస్తామని వాగ్దానం చేస్తున్నారు ఆ జంటను మధు అనూరాధ అని పిలుస్తారు

అలా కలిపించుకుంటూ, పిలుచుకుంటూ ఎన్ టి రామారావు, దేవిక నటిస్తున్న ఈ చిత్రం రసవత్తరమైన కథతో నవరస పుట్టింగా తయారయింది కన్నాంబ, రేలంగి, సి యస్ ఆర్, గిరిజ, కె వి. యస్ శర్మ, నిర్మల, పేకేటి, తదితరులు కూడా నటిస్తున్నారు నాగయ్య అతిథి నటుడు కథకులు తూలికా భూషణ్, ఆత్రేయ మాటలు, పాటలు శ్రీ శ్రీ, ఆరుద్ర, ఆత్రేయ సంగీతం కె (అమరసందేశం) ప్రసాదరావు, దర్శకుడు ఆమంచర్ల శేషగిరిరావు, కెమెరా బుల్ బులే, నిర్మాత దినవహి భాస్కర నారాయణ జనవరి 29, 30, 31 తేదీలలో పై దృశ్యాలు వండలూరు వద్ద చిత్రీకరించారు అన్నట్టు ఆ యుగళగీతం శ్రీ శ్రీ పాట. ★



లలితకళానికేతన్ వారి 'భక్త జయదేవ'లో నాగేశ్వరరావు, అంజలి.



ఉదయా స్టూడియోస్ వారి 'సీత' (లవ—కుశ)లో దృశ్యం.

ఇద్దరన్నదమ్ములు

(54-వ పేజీ తరువాయి)

తలుపుసందుల్లోంచి చూడసాగాడు. లోపల తమ్ముడు తిరగలి తిప్పుతూ బుట్టలను మిఠాయిలతో నింపుతున్నాడు. తిరగలి సహాయంతోనే తమ్ముడింత ధనవంతుడయ్యాడని తెలుసుకొని దాని నేవిధంగానైనా కాజేయాలని తలంచాడు.

ఆ రాత్రే దొడ్డిదారిన ప్రవేశించి తిరగలిని దొంగిలించాడు. ఆ ఊరిలోనే ఉన్నట్లయితే ఈ సంగతి అందరికీ తెలియునని, దూర దేశం వెళ్లి తిరగలిసహాయంతో లక్షాధికారి కావాలని నావమీద దూర దేశం ప్రయాణమయ్యాడు. కొంతదూరం వెళ్లేసరికి అతనికి ఆకలయింది. తిను బండారాలన్నీ తెచ్చుకున్నాడు. కాని ఒక్క ఉప్పుమాత్రం మరచిపోయాడు. వెంటనే తనవద్ద నున్న తిరగలిమాట జ్ఞాపకం వచ్చి తిరగలిని తిప్పి ఆ తురతతో "ఉప్పు కావాలి, ఉప్పు కావా"లన్నాడు.

అనడమే తడవుగా ఉప్పురాసులు రాసులుగా రాసాగింది. అన్నగారికి తిరగలి త్రిప్పటం మాత్రమే తెలుసుగాని వచ్చేసరకులు ఆపడం రాదు. తిరగలి తిరుగుతూ ఉంది. ఉప్పు రాసులుగా పడిపోతూంది. పడవ ఎంతబరువు మోయగలదు. కాసేపటికి ఉప్పు బరువుకు పడవ మునిగిపోయింది.

నాటినుంచి నేటివరకు ఆ తిరగలి అలా నిర్విరామంగా తిరుగుతూనే ఉందనీ, దానిలో నుంచి ఉప్పు వస్తూనే ఉందనీ అందుచేతనే సముద్రపునీరు ఉప్పుగా ఉంటుందనీ అంతా అనుకుంటూ ఉంటారు. ★

ఉత్తరాలు

(8-వ పేజీ తరువాయి)

కథ కాని కథ

8—2—61 తేదీ ఆంధ్ర సచిత్ర వార పత్రికలో ప్రచురింపబడిన "అంతర్నాటకం" అనే కథానిక(కథకానికథ) నమ్మ వీలులేకుండా ఉంది. కారణం ఏమిటంటే అజీర్తి చేసిన వారికి అరటి పండు పెట్టడం అజీర్తి ఎక్కువ చేస్తుంది. ఎవ్వరూ అరటి పండ్లు పెట్టరు కూడాను. పైగా మాత్రలు ఉమ్మేస్తే ఆ కుర్రాడికి వచ్చిన అజీర్తి ఎక్కువ అవకుండా ఎలా తగ్గిందో చాలా ఆశ్చర్యం. ఇటువంటి కథలు, 'కథ కాని కథ'కు పూహించి వ్రాయడం చాలా శోచనీయం.

పి. జగన్నాధరావు (ఖమ్మంమెట్టు)

* * *

1—2—61 తేదీ ఆంధ్ర సచిత్ర వార పత్రికలో ప్రచురించిన "ప్రగతి పథక" అన్న కథ చాలా బాగుంది. ఎంతసేపూ అబ్బాయి, అమ్మాయిని అమ్మాయి అబ్బాయిని ప్రేమించడం, పెళ్లి చేసుకోవడంతో ముగిసే కథలే తప్ప పల్లెటూరు వాతా[illegible]న్ని సృష్టిస్తున్న యిలాంటి కథలు కనిపించడ[illegible] చాల అరుదు. ఈమధ్య మీరు ప్రచురించిన కథ లన్నిటిలోకీ అత్యుత్తమ మయిన కథగా ఉంది రచయితకు ధన్యవాదాలు.

ఎ. ఆర్. సుబ్బరాయశర్మ (వియవాడ)

* * *

"కుక్కపిల్ల దొరికింది" రచయిత తావి కొండ త్రావుగారి 'ఇదీ వో కథే !' ఉత్సాహంతో చదవ నారంభించి చివరికి వచ్చేసరికి "ఇదీ వో కథే ?" అని నిట్టూర్చాను.

పి. ఎస్. శర్మ (విజయనగరం)

* * *

1—2—61 వ తేదీ పత్రికలోని "ఇదీ ఒక కథే" అనే కథను చదివాను. పేరుకు తగ్గట్లు బొమ్మకు కూడా చేర్చి "ఇదీ ఒక కథేనా అండ్ యిదీ ఒక బొమ్మే" అని పేరు పెట్టినట్లయితే మరీ బాగుండు ననిపించింది. ఎలాగంటే కథలో ఏమో కళ్లజోడునుండి కనుపించు కలువ రేకులు" అని వ్రాసి ఉంది. కాని, ఆ కళ్లజోడు పెట్టిలో ప్రవేశించిన అబ్బాయిని ముందుగనే గమనించి జాగిపోయిందో లేక ఆ అబ్బాయే తన అందాన్ని మెరుగుపరచేందుకు తీసి విసిరి పారేశాడో, ఆ విర్భాంతపోయి ముక్కుమీద వేలు వేసుకున్న సెకండుక్లాను కంపార్టుమెంటువే అడగాలి. అమ్మాయికి కళ్లజోడే లేదుగా !

గోపి (చిత్తూరు)

* * *

గత రెండు వార పత్రికలలోను ప్రచురింపబడిన "పరిపూర్ణ" అను కథ మాకు బొత్తిగా అర్థము కాలేదు. కథ ప్రారంభమునకు ముగింపునకు సంబంధమే లేదు. సరళ అను పాత్ర ఎవరో కథలో ఎక్కడా లేక ఏదో చివరను, మొదటను అమెను ఒక రోగిగా చెప్పినారు.

ఎం. వెంకటరెడ్డి (కడప)

* * *

నటుని కర్తవ్యం

1—2—61 తేదీ సంచికలో 'రంగుటద్దాలు" అక్కినేనిగారి వ్యాసంగూర్చి పలువురు పలు విధాల అభిప్రాయాలు వెలిబుచ్చారు. కాని....అందే గోపాలకృష్ణగారి వ్రాత నా హృదయాన్ని అవ్యక్తంగా గాయపరిచింది. నటునికి తన అభిమానపాత్ర గూర్చి వ్రాయడంతప్ప సంఘ సంస్కర్తలా జీవిత సమస్య అను లోకులదుష్టికి తేవడం కర్తవ్యంకాదు అని తెల్పారు కృష్ణగారు. ఒక నటునికి వారు కట్టిన విలువను పరిశీలిస్తే ఎవరికేనా బాధ కలుగకుండా ఉండదు.

యస్. నారాయణరావు (హైద్రాబాద్)

* * *

ముద్రణాదోషం

1—2—61 సంచిక ఉత్తరాల శీర్షికయందు "బహుమతి కార్టూన్" అని వ్రాసి 'కథకాని కథ" ను పొగిడి చిత్రకారునికి అభివందనములు తెల్పినారు లేఖకులు. 'కథకానికథ' వ్రాయువారు రచయితలే కాని చిత్రకారులు కారని గ్రహించ లేక పోయారా లేఖకులు ?

సావిత్రి (కొండాపురం)

★

దుకాణదారు — పదిరూపాయల సరకుకొంటే 5%, 20 రూపాయల సరకు కొంటే 12% డిస్కౌంట్ ఇస్తాం.

పెద్దమనిషి — అలాగైతే చెప్పండి ఎన్ని రూపాయలసరకు కొంటే 100% డిస్కౌంట్ ఇస్తారో?

—పొనుగంటి రమణరావు(మద్రాసు)

వడికి "షేక్‌హాండ్" ఇస్తున్నట్టుంటామనిలాగుంది, ప్రియంవద అంటుంది లోపల గదిలో....

వెర్రిగా చూస్తూ బయటకు వచ్చేశాడు ఆనంద్.

* * *

'బ్రతుకుజీవుడా!' అంటూ బయటకొచ్చి ఆనంద్‌ని చూసిన ఖాన్. "ఏంరా ఆనందం! అలా ఉస్సూరంటూ నీరసించిపోయి వస్తున్నావేమిరా బాయనా?.... ఇంతకీ అసలు పూకొట్టిందా లేక ఛీ కొట్టిందా? అసలు సంగతేమిటో చెప్పరా బాయనా..." అన్నాడు ఊపిరి పీల్చుకోకుండా.

వాణ్ని చూసేసరికే వళ్ళు మండిపోయిన ఆనంద్‌కి వాడి మాటలు వినేసరికి ఉక్రోషం వచ్చేసింది.

'దా బాయనా....చెప్పు....మరేం పర్వాలేదు.... మేమున్నాంగా వింటాన్కి....దా' వెటకారంగా, హాస్యంగా అన్నాడు ప్రభాకరం.

'..........'

'ఏమిట్రోయ్ మాట్లాడ్డంలేదు....కొంపదీసి చీపు రుకట్టతోగాని ఛీ కొట్టలేదుగదా ....' సింహం అన్నాడు ఇంకొంచెం ఉడికిస్తూ.

ఆనంద్ ప్రారంభించేడు- 'అనండిరా అనండి.... ఇప్పటిదాకా వాళ్ళన్నారు, ఇక మీరు....'

'ఇంతకీ ఏమయ్యిందిరా...' సానుభూతి చూపుతున్నట్లడిగాడు శర్మ.

'అవ్వలసిందంతా అయ్యిందిరా.....అర డజను మందమ్మాయిలూ కలిసి ఇష్టమొచ్చినట్లు వాగేశారు....ఛాఛా....చచ్చినా, ఇంకెప్పుడూ...ఇంకెప్పుడూ అలా అమ్మాయిలింటి కెడితే ఒట్టు...అసలమ్మాయిలవైపు చూస్తే ఒట్టు...' లెంపలేసుకుంటూ విచారంగా అన్నాడు ఆనంద్.

'ఏమయ్యిందిరా....ఊఁ, అరడజను మందమ్మాయిలు ఏంచేశారేవిటి?'

పోలీసుస్టేషన్‌లో సబ్ ఇనస్పెక్టరు హెడ్ కానిస్టేబులుతో-

"ఏమోయ్! హెడ్డూ! ఈ వారం మరీ ఇంత అన్యాయంగా ఉందేమోయ్! ఒక దొంగతనం లేదు. ఒక దొమ్మీ లేదు. ఒక తాగుడు కేసు లేదు. ఒక హత్యా లేదు. ఇట్లా ఉంటే మన మెందుకోయి ఇక్కడ?"

హెడ్ కానిస్టేబులు ఆలోచించి నెమ్మదిగా ఇలా అన్నాడు:

"మరీ అంత అధైర్య పడకండి సార్! నాకింకా మానవత్వంమీద నమ్మకముంది."

బి. హరగోపాలరావ్ (మెస్రా-రాంచీ)

కొత్త పద్ధతి

(31-వ పేజీ తరువాయి)

'ఏంచేశారంటావేమిటి, నిలువునా ఖూనీ చేశారు....' అంటూ జరిగిందంతా మళ్లీ పూస గ్రుచ్చినట్లు చెప్పేడు.

'ఓస్ ఇంతేనా...నువ్వేం భయపడకురా....ఈ ఒక్కరోజు వాళ్ళందరూ నిన్నేడిపించేరు, మనం చూడు ఎంతమందో...ఈ సంవత్సరమంతా వాళ్ళని పీకి పాకం పట్టేదాం....అయితే ఆ ప్రియంవద కూడా మాటలన్నదా....కొంగలాగాను! చెప్తాగా వీళ్ళ పని. ... ఇంక ఇదంతా మరచిపోరా....ఎవరికీ చెప్పంలే అమ్మాయిలు నిన్ను ఛీ కొట్టినట్లు....నీకంతగా ఆ స్వరాజ్యలక్ష్మినే పెళ్ళాడాలనుంటే నేనున్నానుగా.....మీ నాన్నకు రికమండ్ చేయటానికి...వూరుకో ....' అంటూ ఓదార్చేడు ఖాన్.

* * *

'ఏంరా ఆనంద్....చూడు ఆ అమ్మాయెంత బావుందో....' అన్నా డొకరోజు ఖాన్ పార్కు దగ్గర నిలబడి, ఆదారమ్మట పోతున్న ఓ అందమైన అమ్మాయిని చూపెడుతూ.

'చచ్చినా చూడను....అమ్మాయిలవైపు చూడటం మానివేసి రెండు నెలలైందిగా' అన్నాడు ఆనంద్ బుర్ర ప్రక్కకు తిప్పుకుని.

* * *

'ఒరేయ్ ఆనంద్....అలా పెళ్ళి చూపులకొచ్చి, పిల్లని చూడనంటావేమిట్రా... వాళ్లేమనుకొంటారు?' అంటున్నారు రామారావుగారు కొడుకు చెవిలో.

'చూడండి నాన్నగారూ! ఇలా అమ్మాయిలవైపు చూస్తూవుంటే ఈ ఎమ్మెస్సీలో ఫస్ట్‌క్లాసే రాకపోను....' అన్నాడు, రిసెర్చిలో చేరటాన్కిముందు, పెళ్ళి చేసుకుందామని పెళ్ళిచూపులు కొచ్చిన ఆనంద్.

'ఏడిసినట్టేవుంది నీ తెలివి....చూడు నీకు నచ్చిందో లేదో చెప్పు....!

మూడేళ్ళ తర్వాత తండ్రి పట్టుదలమీద అమ్మాయినిచూసే వుద్దేశంతో బుర్ర పైకెత్తాడు. ఆనంద్. ఒక్కసారి గుడ్లప్పగించేశాడు! ఏఅమ్మాయైతే తనకో గుణపాఠంచెప్పి, తన బుర్రచేష్టల్లో మార్పు తెచ్చిందో, ఏ అమ్మాయింటికైతే సుమారు మూడేళ్ళక్రితం రాజమండ్రిలో ఖాన్‌గాడి ప్రోత్సాహంపై మొట్టమొదటిసారిగా వెళ్ళి వాడి భాష ప్రకారం 'ఛీ'కొట్టబడ్డాడో....అదే ..... అదే అమ్మాయి విశాఖపట్నంలో ఈనాడు తనెదురుగా చిరునవ్వుతో ఓ జడ ముందుకేసుకుని కూర్చునేసరికి....ఆనంద్‌కి...ముచ్చెమటలు పోశాయ్...ఓరోజు ఖాన్ అన్నమాటలు—'నీకంతగా ఆ అమ్మాయే కావలిస్తే నేనున్నానుగా, మీ నాన్నకి రికమండ్ చేయటాన్కి' జ్ఞాపకానికొచ్చాయ్ ఆనంద్‌కి.

లోపల గదిలోనుంచి రేడియోలో పాట సన్నగా వినబడుతుంది. కళ్ళు అటూ యిటూ త్రిప్పుతూ చిరునవ్వుతో బుర్రక్రిందికి దింపిన స్వరాజ్యలక్ష్మిని ఆనందంగా చూచాడు....ఆనంద్, మనస్సులో ఖాన్‌ని అభినందించుకుంటూ. ★

అబలసుధ

స్త్రీలసమస్తవ్యాధులకువజ్రాయుధం. ప్రదరం, బుతుశూలనష్టబుతు దోషాలు, అత్యుష్ణంతలనాదు, గుండెదడదడుం నొప్పి పైత్యములు, మొ॥ రోగాల్ని బలమిచ్చును. సీసా రూ 3.

ఇండియన్ మెడిసిన్ హౌస్
విజయవాడ - 2

సినిమానటులు

మీరు సినితారలుగాచేరి, నెలకు మంచి ఆదాయం పొందదలెనన్నచో నేడే మాకు వ్రాయండి. ఉత్తరప్రత్యుత్తరాలు ఇంగ్లీషు లేక హిందీలో వ్రాయవలెను.

BOMBAY FILM SERVICE
(A.M.W.)PHAGWARA(NR).

వివాహయోగం!



రావుబహద్దూరుగారు విసుగెత్తి, పిల్లకి వరుణ్ణి వెదికేభారం 'వెంగళప్ప' పై వేశారు. ఒకనాడు

...వెంగళప్ప: అయ్యా, అమ్మాయిగారి జాతకం ఏమన్నా ఉందా?

బహద్దూరు: ఆయన చూడాలన్నాడా?

వెంగళప్ప: అబ్బే, అందుక్కాదు—అసలు అమ్మాయిగారి జాతకంలో వివాహయోగం ఉందోలేదో తేల్చుకు మరీ ప్రయత్నిద్దామని......

వెండితెరపై
వెలుగునీడలు
చూడండి!

వివాహం చేసితీరాలని చెప్పింది. మొదట రామం తప్పేసి వూరుకున్నాడు మళ్ళీ మళ్ళీ చెప్పడంతో ఇద్దరిమధ్యా వాదం పెరిగిపోయింది. రామానికి తెప్పరాని కోపం వచ్చింది. తారను నోటికి వచ్చి నట్టు దూషించాడు. ఆమె కూడా కోపంతో చేతిలో ఉన్న చిన్న సంచీని అతని మీదకు విసిరింది. రామానికి ఒళ్ళు తెలియని ఆగ్రహం కలిగి బల్లమీదఉన్న ఒక బరువైన సీసాతో ఆమె తలపైన కొట్టాడు. ఆ దెబ్బకు ఆమె ఒక అరుపైనా లేకుండా క్రింద పడిపోయింది. తలపగిలి నెత్తురు వరదలుగా కారు తోంది. రామానికి భయంవేసి పరీక్షించిచూడగా ఆమెకు ప్రాణాలు కూడా పోయినవని తెలిసింది."

అంతసేపూ తీవ్రంగా మాట్లాడుతున్న అతను ఆగిపోయాడు. మొహంలో భయంకరమైన మార్పు వచ్చింది. చేతుల్లతోనే ముఖం తుడుచుకుని మళ్ళీ చెప్పడం ప్రారంభించాడు. నేనేమీ మాట్లాడలేక అలాగే కూర్చుని ఉండిపోయాను.

"మొదట ఏమి చెయ్యాలో పాలుపోలేదు. తర్వాత తనకు సంబంధించిన సామానంతా తీసుకుని అక్కడనుంచి పారిపోయాడు. తన జాడను ఏవిధంగా నైనా తెలిపే వస్తువుల నన్నీ కూడా తనతోబాటే తీసుకువెళ్ళాడు. శవం దొరికిన తర్వాత పోలీసులు దర్యాప్తు చేశారు. చివరకు అతనిని కూడా ప్రశ్నిం చారు. వీలైతే రామం జాడ తెలుపమన్నారు.

స్వయంపాకం...



మిత్రుడు : ఇవాళ కూడా వంట నీదే నన్న మాట!...

అతడు : ఖర్మ...

మిత్రుడు : ఆ వేదాంతం కట్టిపెట్టి, మీ శ్రీమ తిని ఆ వెలుగు నీడలు సినిమా కన్నా తీసుకు వెళ్లు...ఏమన్నా మనసు మారుతుందేమో!...

వెండితెరపై...
వెలుగునీడలు
చూడండి!

శిక్ష

(19 వ పేజీ తరువాయి)

కాని అతను ఎందుకోగాని రామానికీ ఈ హత్యకూ సంబంధం ఉండిఉండదని తన అభిప్రాయంగా చెప్పాడు. రామం అసలు తారతోలేడని, ఆమె ఆస్పత్రికి తనతో వచ్చినప్పుడు చెప్పినట్లుగా సాక్ష్యమిచ్చాడు. రామం తారను చంపేఉంటాడని అతనికి కూడా తెలుసునని నేననుకుంటాను. రామంకోసం చాలా చోట్లు గాలించాడు కాని దొరక లేదు.

"ఇక రామం స్నేహితుడిని సంగతి ఏమిటని అడుగుతారా ? ఆస్పత్రినుంచి బయట బడినా కాలు మాత్రం కుంటిపడిపోయింది. కొంత కాలం అయోమయంగా తిరిగాడు. ఎట్లాగయితే నేమి, ఆప్తుల సహాయంతో మళ్లీ మామూలు మనిషి అయ్యాడు. ఏదో ఉద్యోగంలో చేరాడు. అంతే ! అతని జీవితంలో పెద్ద మార్పు లేమీ రాలేదు....!"

ఇంతలో బయటనుంచి సన్నగా వినిపిస్తూ ఉన్న సందడివల్ల బండివస్తోందని గ్రహించాను. నా ముందున్న కాఫీ, ఫలహారం అల్లాగే మిగిలి పోయాయి. హడావిడిగా బిల్లు చెల్లించడానికి వైటరును పిలుస్తూ ఉండగా నాకు ఇంతసేపూ కథ చెప్పిన వ్యక్తి లేచి వెళ్లిపోయాడు. అప్పుడు గమనించాను. అతను కుంటుతున్నాడని. కాని నా తొందరలో ఆ విషయం అట్టే పట్టించుకోలేదు. పొలాతోకాలేని ఇటువంటి కథలు వింటూ కూర్చు న్నందుకు నన్ను నేనే నిందించుకుంటూ ప్లాట్ ఫారంమీదికి వెళ్లాను. అప్పుడే ఇంజన్ పెద్ద శబ్దం చేస్తూ స్టేషన్‌లోకి వస్తోంది. అనుకో కుండా దానివైపు, ప్లాట్‌ఫారం చివరకు వెళ్లి పోతున్నాను. "రామారావు, రామం" అనే పేర్లు మనస్సులో గంటలు కొట్టినట్లు మెదుల్తున్నాయి. ఇప్పుడు విన్న కథకూ, రామారావుకూ సంబంధ మేమిటి ? రామారావు సంగతి నాకు నిజంగా ఏమి తెలుసు. ఆ వ్యక్తి కూడా రామారావునే కలుసు కొనడానికి వచ్చిన నాకు ప్రత్యేకంగా ఈ కథని ఎందుకు చెప్పాలి ? ఒకవేళ రామారావే రామం....! ఈ వూహకు నా తల తిరిగి నట్లయింది. అసలా వ్యక్తి నాకీ కథ చెప్పడానికి కారణం ఇదే అయి ఉంటుంది ! నాకూ, రామారావుకూ ఉన్న పరిచయం ఎలాగో కనిపెట్టి ఈ విధంగా నిజాన్ని 'సూచించి' ఉంటాడు. తను కూడా రామారావుని—రామాన్ని ! కలుసుకొనడానికి వచ్చాడన్న మాట ! నన్ను అడిగిన ప్రశ్నలోని వ్యంగ్యం ఇప్పుడు అర్థమయింది. విశ్వాసఘాతుకులకు తగిన శిక్ష నిజంగా ఏమిటి ? ఈ ఆలోచనతో ఆగి రైలువంక చూస్తూ నిలబడి పోయాను. ఇంజన్, పెట్టెలూ, నన్ను దాటి వెళ్లి పోతున్నాయి. జరిగి పోతున్న కిటికీలలోని మను ష్యుల ముఖాలు నాకసలు స్పష్టంగా కనుపించడం లేదు. నాకళ్ళు రామారావుకోసం వెతుకుతున్నాయి. ఒక పెట్టె తలుపుదగ్గరనుంచుని చూస్తున్నాడు. మనిషి మారిపోయాడు. మీసం కూడా నెరసి ఉన్నది. మా చూపులు కలవగానే అతని ముఖం విప్పారింది. చెయ్యి ఎత్తి ఊపాడు. నేను కూడా తెచ్చి పెట్టుకున్న నవ్వుతో చేతిని వూపాను. అతనున్న పెట్టె నన్నుదాటిపోవడంచేత వెనుకకు తిరిగి మెల్లిగా అనుసరించాను. ఎందుకో రైలు బండి హటాత్తుగా ఆగిపోయింది. ఏమిటో మొదట గ్రహించలేదుకాని ఇంజనువైపు ఏదో కోలాహలం జరుగుతున్నదన్నట్లనిపించింది. గార్డు, పోలీసులు కొంతమంది దిగుతున్న ప్రయాణీకులను, తక్కిన జనాన్నీ హెచ్చరిస్తూ వచ్చారు. అందరినీ ఆపివేసి రైలుబండిని వెనుకకు పంపించారు. ఎవరో ఇంజనుక్రింద పడ్డారని అనుకుంటూ ఉండగానే విని నేను కూడా ముందుకు నడిచాను. రామారావు ఇంకా దిగలేదన్న సంగతి చూచాయగా మనస్సులో మెదిలినా అతనికోసం ఆగకుండా అక్కడ కూడిన గుంపు లోపలికి చొరబడి చూశాను. నా కళ్ళను నేనే నమ్మలేకపోయాను. ఇంతకుముందే నాకు కథ చెప్పిన వ్యక్తి శవం రక్తసిక్తమై, భయంకరంగా నలిగిపోయి ప్లాట్‌ఫారంమీద ఉంది. ఇంజను వస్తూ ఉండగా దానిముందు దూకడం చూశామని కొందరు చెప్తున్నారు.

"రామం !" అనే అరుపు నా వెనకాల విని ఉలిక్కిపడి తిరిగి చూశాను. రామారావు కూడా నా వెనకే ఉన్నాడు. భయంగా ఆ శవంవైపే చూస్తూ, "రామం ! రామం!" అని మెల్లిగా తనలోతనే అనుకుంటున్నాడు.

"ఈ చనిపోయిన వ్యక్తి ఎవరో మీకు తెలుసా?" అక్కడఉన్న పోలీసు అధికారి రామారావును ఉద్దే శించి అడిగాడు.

"తెలుసు ! ఇతని పేరు రామలింగం. ఒక ప్పుడు నా దగ్గర పనిచేసి నన్ను మోసం చేసిన వాడు...."


★

జ్యోతిష్కుడు— మీరిచ్చిన డబ్బుకు రెండుప్రశ్నలు అడగ వచ్చును. సెలవియ్యండి.

పెద్ద మనిషి—నేను ఇచ్చిన 25 రూపాయలకు రెండుప్రశ్న లేనా?

జ్యోతిష్కుడు—అవును. మరి మీ రెండోప్రశ్న?

చిలంకుర్తి తులసీరావు (మచిలీపట్టణం)



ఆధారాలు


అడ్డము

1. విశ్వపారేది.
2. పంపులోపడితే చేపలు కూడా పట్టవచ్చు!
4. తిలిపించు!
5. మూలుగు తగ్గించినా మారదులెండి.
7. అటునుండి పాకలోకానికి దూరమైన దానిని చదవండి.
9. వాదపాము.
10. మృగములో అడవి.
12. బాగుగా కడుగుట కేవలం వాడ్తారు—పాదాలతో సంబంధం లేకపోలేదు.
15. మూర్ఖరదేకాన్ని ఈ విధంగా వ్రాయవచ్చు.
17. అల్లిన మంచం ఇలా చిందర వందరయిపోయింది మరి!
19. యోధుడేకాని కొంచెం మారాడు.
20. వ్యాకరణంలో మాత్రం అతనికి సంబంధించి నది!
21. సర్ప సంబంధం కలది—అరు నెలలైనా ఉండే విరోధం.
23. రెండు వైపులా ఒక విధంగానే కనుపించే చలనము.
25. ముందు ముకలితనమున్న సౌభాగ్యము.
28. మనమింటికివస్తే ఇది ఒక వూరికి వెడుతుంటారు.
30. కాశవోలే నేటి ఇంకా మిగుల్తుందా ఏమిటి?
31. కవి గాంచనిచోట ఇతను కూడా కాంచలేదని కొందరి అభిప్రాయం.
33. సుఖమేకాని మధ్య సరళం.
34. అడుగానిది?
35. కోట్నమీద పల్లగాఉంటే కొమ్ము తీసేయండి మెరుస్తుంది.
36. జవాబులో చిక్కుకుపోయిన ఇతరుబు!

నిలువు

1. వేడిగాఉండే రత్నం!
2. లాక్షాగృహంలో ఉండేది ఏది ?
4. ఎల్ల.
5. తలక్రిందులయిన కరువు.
6. మళ్లీ తలక్రిందులయిన వణుకు!
8. సరిక్రొత్త వనములో దురద.
9. ఎలుగుగొడ్డులో కూడా కంఠస్వరం ఉంటుంది కదా!
11. గంథాన్ని త్రిప్పి వ్రాయండి.
12. ఒక్కొక్క యోగముతో కలిపితే విరోధం వస్తుంది.
13. తిరగబడిన శిల్పము.
14. ఇటూ అటూ ఒకే అక్షరంలా నుంది.
16. ఇంటను ముఖంలో కొంతభాగం పశువులు తినేది ఉంది.
18. [illegible]
21. [illegible]
22. [illegible]
24. నీటి బిందువు, ఏటునుండి [illegible]
26. [illegible]
27. మేము అరయము, కాని [illegible]
29. వెంకం భూమి!
30. అంజనముతోనే [illegible]?
32. స్వర్ణమయిన పరిమళము—తల క్రిందులు.
34. వెళ్లరు, ఒకటే పోట్లాట.


31-వ గళ్లనుడికట్టుకు జవాబులు



ఉపాధ్యాయుడు- రామూ, దురాలోచనాపరునికి దూరాలోచనాపరునికి భేదం ఏమిటిరా?

రాము-దీర్ఘము సార్.

—సి. డి. రావు (ఆదిలాబాద్)



ధర్మసందేహం

పంచ్‌ల శిక్షణ తరగతిలో పంచాయితీల ఇన్‌స్పెక్టర్ “మీ మీ గ్రామాల పొలిమేర (సరిహద్దు)లకు లోనున్న భూమి అంతా మీ మీ అధీనంలో ఉంటుంది” అని చెప్పారు.

శిక్షణ పొందుతున్న ఒకానొక పంచ్‌కు సందేహం వచ్చింది. అతగాడు ఇలా అన్నాడు.

“అయ్యా, మరి గ్రామం పొలిమేరకు అవల ఉన్న భూమి ఎవరి అధీనంలో ఉంటుందండీ?”

అందరూ నవ్వారు. కాని ఆ పంచ్‌కుమాత్రం సమాధానం దొరకలేదు.

—వి. రామయ్య (కాటేగల్)

*   *   *

అతనికంటె ఘనుడు

దొంగ—ఏమయ్యా ఈ చుట్టుపట్ల ఎక్కడైనా పోలీసులు ఎవరైనా కనుపించారా?

పెద్దమనిషి—లేదు.

దొంగ—అయితే మర్యాదగా, నీ పర్సు, రిస్టువాచీ ఇలా ఇచ్చేయి. నేను గజదొంగను తెలుసా?

పె.మ.—భలే దొరికావురా. పద స్టేషనుకు. నేను సబ్ ఇన్‌స్పెక్టర్‌ను. కదిలావంటే రివాల్వర్‌తో కాల్చేస్తాను జాగ్రత్త.

—పాముర్తి రామారావు (పోలవరం)

*   *   *

పరిష్కారం

ఇద్దరు స్త్రీలు రైలుపెట్టెలో కిటికీ గురించి వాదించుకుంటున్నారు. వాళ్ళకు తీర్పు చెప్పడానికి పోర్టరును పిలిచారు.

ఒకావిడ—‘ఈ కిటికీ తలుపు తెరిచి ఉంచితే నాకు జలుబు, జ్వరము వచ్చి నేను చచ్చిపోగలను’ అన్నది.

రెండో ఆవిడ—‘ఈ కిటికీ తెరిచి ఉంచనట్లయితే ఊపిరాడక నేను చనిపోగలను’ అని బెదిరించింది.

ఇద్దరూ ఒకరొకరు కత్తుల్లాంటి చూపులతో చూసుకుంటున్నారు. పోర్టరు ఏమీ చెప్పలేక గుడ్లప్పగించి చూస్తున్నాడు. చివర కూచున్న ఒక ముసలాయన ఇలా అన్నాడు: ‘మొదట కిటికీ తలుపు తెరువు. ఒకావిడ చనిపోతుంది. వెంటనే కిటికీ తలుపు వేసెయ్యి. రెండో ఆవిడ చనిపోతుంది. దాంతో పీడ విరగడై మనకు కొంత శాంతి అయినా లభిసుంది.’

—ఎమ్. ప్రభాకరరావు (మద్రాసు)

ఆమాత్రం తెలియదా?

ఆఫీసునుంచి సాయంత్రం ఇంటికి వచ్చిన తండ్రితో కొడుకు ఇలా అన్నాడు:

“నాన్నా, మరేం అమ్మ పేరంటానికి వెళ్ళింది. రాత్రి తొమ్మిదింటికి కాని రాదట. నిన్నే అన్నం వండమంది. హోటల్‌కు వెళ్ళి వడలు తెమ్మంది. చాకలి గుడ్డలు ఎందుకు తేలేదో కనుక్కొని రమ్మంది. నాకు, చెల్లాయికి, తమ్ముడికి అన్నం పెట్టి, పక్కలు వేయమంది.”

భార్య ఇంటికి తిరిగి వచ్చిన తరువాత భర్త ఇలా అన్నాడు:

“ఏమే, ఏమేమి చేయాలో పిల్లలతో చెప్పి నన్ను చులకన చేస్తావా? ఆమాత్రం నాకు తెలియదా?”

—ఇ. ఆర్. విఠల్ ప్రసాద్ (కర్నూలు)

Printed and Published for NageswaraRao Estates (Private) Ltd,. by S. Radha Krishna at TheAndhra Patrika Press 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad

దక్షిణ భారతదేశంలో....

మహాబలిపురం ఎంతో సుందరమైన చారిత్రాత్మక పట్టణం





పల్లవచక్రవర్తి నరసింహవర్మచే నిర్మించబడిన ఈపట్టణం వెనుక ఎంతో గాథ ఉంది. ఇలాంటి సుందరమైన పట్టణ నిర్మాణానికి దోహదం చేసిన సంఘటనలు ఎంతో ఆశ్చర్యజనకమైనవి. పులికేశిని సంహరించి, వాతాపి నగరాన్ని ధ్వంసం చేసిన నరసింహవర్మపై పగ తీర్చుకొనుటకై పులికేశి సోదరుడైన నీలకేశి రాజకీయపు ఎత్తుగడలతో కుట్రలు సాగిస్తాడు. చోళరాజు పార్థివుడు స్వాతంత్ర్యం కోసం పోరాటం సాగిస్తాడు. ఈ కల్లోల పరిస్థితులలో దక్షిణాపథంలోని రాజుల ఐక్య సంఘటనకై పాటుపడుతూనే పల్లవచక్రవర్తి ఈ సుందరనగరాన్ని నిర్మించాడు.

చివరకు తనపుత్రికను విరోధియైన చోళ రాజకుమారునకిచ్చి వివాహం గావించాడు. ఆనాటినుండి ఈనాటివరకు యావత్ భారత దేశానికిఒకగొప్ప యాత్రా కేంద్రముగా ప్రసిద్ధిచెంది కళకళలాడుతున్నది మహాబలిపురం. అంతేగాక మన పూర్వుల శిల్పకళా ప్రాభవాన్ని, నైపుణ్యాన్ని చాటుతున్నదృశ్యాలతో నేటికి సజీవంగావిలసిల్లుతున్న సుందరపట్టణం. ఈ యాత్రాస్థలముమద్రాసుకు 37 మైళ్ళదూరములో ఉన్నది. ఆంధ్రుల ఉజ్వల చరిత్రనుండి తీసుకొన్న ఈ ఉత్తమకథకుఆధారం మహాబలిపురం. ఈ చిత్రంలో రంగారావు పల్లవరాజుగాను, వైజయంతిమాల అతని కుమార్తెగాను, జెమినీగణేశన్‌చోళరాజకుమారుడుగానునటించారు. ఇంకామాలతి, బి. సరోజాదేవి, రాగిణి, కమలాలక్ష్మణ్ మొదలగువారు నటించారు.






నరసరాజు అండ్ కంపెనీవారి

వీరసామ్రాజ్యం

దర్శకుడు: యోగానంద్







చూచి ఆనందించండి

నవయుగ రిలీజ్.

REVATHI